# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




ఎందరో 'అమ్మ' లకు కృతజ్ఞతలు చెపుతూ.......

Thanking all those "Mothers".......

TFAS

**Address Correction Requested**

**May 1995**

# తెలుగు జ్యోతి

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

సంపుటి:12 మే 1995 సంచిక: 5

తెలుగు కళా సమితి



**Board of Trustees 1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

ఆది దంపతులు

## మామాట

ఈ సంచిక మే 14, 1995 మదర్స్‌డే సందర్భంగా చాలావరకు 'అమ్మ' మీది రచనలతో వెలువడింది. అక్కడ తల్లులు ఎంత కష్టపడి మనలకు చదువులు చెప్పించి, వివాహాలు చేసి మనల్ని పంపించేశారు. అయితే వారి వృద్ధాప్యంలో మనవల్ల ఒక్క ధనసహాయం తప్ప వేరేది యేమీ ఇవ్వలేకపోతున్నాం. ఇక్కడి వ్యవహారమును బట్టి పిల్లలకు 17 సంవత్సరాలు వచ్చిన తరువాత ఎవరికి వారే యమునా తీరే. తల్లిదండ్రులను గూర్చి ఆలోచించే ఓపికా ఉండదు. తీరికా ఉండదు. ఒక వేళ ఎవరికైనా ఉన్నా, తన సహచరి (రుడి) సహాయం లేకపోతే ఆ ప్రేమను పంచుకోలేరు. చెప్పనూలేరు. ఏమన్నా అంటే ఇండియాలో వాళ్లలాగా మమ్మల్ని చదివించేందుకు అంతగా కష్టపడలేదుగా. అయినా మీకు యిళ్ళూ వాకిళ్లూ ఉన్నతరువాత మా ప్రమేయమెందుకూ...ఫోను చేస్తే వస్తాంగా అంటారు. భావరాజుగారి వ్యాసం (పేజీ 20) లో మూడుతరాల అమ్మలు ఎలాగా ఉంటారో సముచితంగా చెప్పారు. అలాగే రజిత (పేజీ 21) వ్యాసం సమంజసంగా ఉంది. శ్రీనివాస్ (పేజీ 30,31) మనం ఆరోగ్యవిషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఖండితంగా చెప్పారు. ఇంకో పదహేను సంవత్సారాలలో మనలో చాలామంది సీనియర్ సిటిజన్స్ అయిపోతారు. కాలక్షేపంకోసం యిప్పటినుండి ప్రయత్నాలు మొదలుపెడ్తే మంచిది. పదిమంది పదిచోట్ల కలిసేటట్లుగా సాహిత్య సభలను ఏర్పాటుచేస్తే ఎలాగుంటుంది. తానా లాంటి సంస్థలు యిలాంటివాటిల్లో సహాయం చేస్తాయనుకుంటే, వారి కలాపాలు వారివి. రెండు సంవత్సారలకొకసారి సభలను జరిపి ఎంత మంది సినిమాతారలను తీసుకరాగలం, ఎంత డబ్బు ఖర్చుపెట్టగలిగాం అనే తాపత్రయం తప్ప మరేం జరుగుతోంది? ఇక ఈ సారి వస్తున్న సినిమాకళాకారులకు, రాజకీయనాయకులకు పెద్ద పెద్ద దండలేయాలేమో? దానికెంత ఖర్చో! డిసెంబరులో మద్రాసులో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య సందర్భముగా, వేదిక మీద పిలిచి కూర్చోపెట్టిన పెద్దలకు యిచ్చిన మెమెంటోల ఖరీదే రెండులక్షలయిందని వినికిడి. ఇంట్లో మూలపడేసేవాటికయ్యే ఖర్చుతో ఒక విద్యార్థిని చదివించొచ్చుగా! ఒక కళాకారుడికి దినభత్యం యివ్వచ్చుగా!! మీరేమంటారు??

ఇట్లు,.... మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. From the President ........................ 3
3. ఉత్తరాలు ........................................ 3
4. తెలుగింటి ఆడపడుచు..గేయం...రమ్యశ్రీ .............. 3
5. మాతృప్రేమ...కథ..దూపాటి శేషుకుమారాచార్య .......... 4,5
6. 20 qns. of the month....Bharati Kalasapudi .......... 7
7. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ................ 9
8. హృదయఘోష..కథ.................................. 10,11
9. మనలోని బాల్యము..గేయం..తూములూరి విద్యాసాగర్ ....... 11
10. బుద్ధమహిమ..గేయం...జాషువా..అనువాదం..పి.వి.జి. .......... 13
11. భారతయుద్ధం...వ్యాసం...వేమూరి వేంకటేశ్వరరావు..... 14–17
12. ఉద్యోగాలు..గేయం..విన్నకోట రవిశంకర్ .................. 19
13. అజ్ఞాతం...గేయం...డొక్కా రామభద్రరావు.................. 19
14. Mother through....Essay....Murty Bhavaraju.......... 20
15. On Mother-in-law...Rajita Chennapragada.......... 21
16. Mother.... Poem.... T.S. Lakshmi Mohan ............ 21
17. మాతృదేవోభవ...కథ..కె. సరోజ ..................... 22–25
18. My Dear....Poem...Bulusu Lakshman.............. 25
19. Legal Aliens...Essay... Peter S. Kollory ............ 27
20. పుస్తక సమీక్ష...పెమ్మరాజు వేణుగోపాలరావు.................. 28
21. Matrimonials....... ................................ 29
22. నిహారిక...గేయం...వడ్లమాని విశ్వనాథ్ ..................... 29
23. అమ్మ...గేయం...కొదుమగుళ్ళ జగన్మోహనాచార్య ............ 29
24. ఓ అమ్మా....గేయం..టి.ఎస్.లక్ష్మీ మోహన్ .................. 29
25. అమెరికాలో..శ్రీనివాస్ ................................ 30,31
26. మెలుపులు...వ్యాసం...వేమూరి వేంకట రామనాథము ....... 33
27. సమైక్యతా వేదం...గేయం...దూసి ధర్మారావు.............. 35
28. నేను...గేయం..రాధికా శాస్త్రి ............................ 35 5
29. నమ్మశక్యం కాని నిజాలు..వేమూరి వేంకటేశ్వరరావు.......... 36
30. Application Form....... ............................. 38
31. Answers to 20 Questions.............................. 37
32. దివాకర్ల పాండిత్యం...శేషం సుప్రసన్నాచార్యులు............ 37



Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.

# From the President:

Dear Members/Guests:

The Ugadi program on April 8 at Franklin High School was a huge success in terms of attendance, variety of programs and audience participation. On behalf of all the trustees, I would like to thank the following ladies who helped in serving food - Srimatis Prabha Raghunath, Bharati Bhavaraju, Vijaya Chalikonda, Vasundhara Kalasapudi, Durga Srinivasa Rao, Sujata Vemuri, Tulasi Sadasivaiah, Kumari Bharati Kalasapudi and all others. Our thanks to all the volunteer, our trustees - Srisailam Vardha and Lakshmi Rao, acting as emcees with their lovely comments and all other members who helped in the success of the festivities. We look forward to your participation and cooperation in the upcoming functions.

We were happy to see a number of new members and guests at the Ugadi function, however we did not see many of our regular members. For the past few years, the trustees have been working hard to improve the funtions by changing program contents, upgrading the audio system and catering food at a reasonable cost. If there is anything that needs improvement, please call me or any one of the trustees listed in the inside cover page of Telugu Jyothi with your comments and suggestions. If you would like to attend the trustees meeting held each month, please call to find the venue and try to attend.

Our next major event of the year is Deepavali to be celebrated on October 28. Preparations are underway for this and we need help in planning for this event. Pleae call us if you would like to participate in the cultural program. WE would like to finalize the program by August and publish the details in Telugu Jyothi.

On April 29, 1995, I attended the 3rd North American Telugu Cultural Competitions of the Telugu Association of Greater Delaware Valley. I would like to take this opportunity to congratulate the organizers and the Executive Committee for the excellent program and hospitality shown to all those who attended from various parts of the country. I saw very few from New Jersey in the attendance thee; we need to support and encourage our sister organizations with our participation and help in the success of their programs. The organizers worked very hard for almost nine months in planning this event and the least we can do to support them is to attend their programs.

Satya Srikonda
President - TFAS

BURGdoRff
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

## ఉత్తరాలు

డా. భావరాజుగారూ,

నమస్కారం.

ఈ రోజు నేను మద్రాసు వెళ్తున్నాను. Fuel cell article is very interesting. I am involved in AID's research in India and have come up with a herbal combination from ancient Indian Book. These symptoms were identified nearly 178 years back in India and curative herbal combination was given.

I believe 100bringingout int he magazine.

బెన్ గుప్త

*April 9, 1995. Dallas, TX*

కి.ర. గార్కి,

మీ ఉగాది వసంత సంచిక చాలా బావుంది. మామాటలో వ్రాసినట్లు పెమ్మరాజుగారి ఉగాది కవిత్వం శీర్షిక, ఎన్.ఆర్.ఐల తెలుగుతనం, అభిమానాన్ని మరింత బుజువుచేస్తున్నాయి. డా. రామనాథంగారు నేడు తూర్పు యూరప్‌లో మార్కెట్ విధానాభివృద్ధికోసం జరుగుతున్న పరిణామాలను, నైతికంగా గాడితప్పుతున్న అవినీతి ప్రవర్తనలను వివరించి మనందర్కి కనువిప్పు కల్గించి, ఆలోచనలు కల్పించారు. రమ్య కవిత ఈస్టు యూరప్‌లో మన విద్యార్థులు అరణ్యవాసంతో, తిండి కోసం పడుతున్న యిక్కట్లు చదివు కంటినీరు పెట్టుకొన్నాను. ఇన్ని వసంతకావ్యాలు ప్రచురించిన మీకు ఎన్నో ధన్యవాదాలు.

— పి.ఎస్. రావు

*West Nyack, NY*

## తెలుగింటి ఆడపడుచు

అందంలో యుద్ధరంగంలో ఎదురులేదని
రవి అస్తమించని రాజ్యానెదుర్కొన్న రుద్రమ
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

మంచమద్దు పెట్టి పసుపు ముద్దనుంచి, మగని
వెక్కిరించి, వెన్నుతట్టి వీరతిలకం దిద్దిన
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

కోనసీమకులుకు, కృష్ణవేణి లయలు
రంగరించి వెలసిన కూచిపూడి కళాభారతి
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

పసిమి పరువాల పుత్తడి అందాలబొమ్మ పూర్ణమ్మ
చెదిరిన ఆశల అగ్నికి ఆహుతైనా
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

వీరేశుని విశిష్టసంస్కారానికి మారుగా
పసుపుకుంకుమల పల్లవి మల్లిక
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

కలకంఠి కంటి కన్నీరుపారి కిన్నెరసానిగామారి
రాయంటి మగడిని కరిగించాలనుకొనె కథానాయిక
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

నండూరివారి కలమునుండి జారి ఎంకి
మొక్కజొన్నతోటలో నాయుడుబావకై ఎదురుచూసినా
ఆ అతివ తెలుగింటి ఆడపడుచె

—రమ్యశ్రీ

*Kiev, Ukraine*

# మాతృప్రేమ

దూపాటి శేషుకుమారాచార్యులు, Sarapaka, A.P.

'బాబూ మా అబ్బాయి ఇటొచ్చాడు చూసారా వచ్చి చాలా రోజులయింది. ఇంటికి రావడం లేదు బాబూ' అంటున్నది విజయలక్ష్మి. ప్రతివారిని పరిశీలనగా చూస్తున్నది ఎక్కడేనా తన బాబు కన్పిస్తాడేమోనని ఆశ ఆమె కళ్ళలో స్పష్టంగా కన్పిస్తున్నది.

హన్మకోండ బస్టాండు చాలా రద్దీగా వుంది, బస్సులు వస్తున్నాయి. వెడుతున్నాయి. దిగేవాళ్ళు దిగుతున్నారు ఎక్కేవాళ్ళెక్కుతున్నారు. ఎవరూ ఆ మాటల్ని పట్టించుకోవడం లేదు. నాకు మాత్రం హన్మకొండ వెళ్ళినప్పుడల్లా ఆమె కన్పించడం అదే ప్రశ్న వేయడం జరుగుతుండేది.

విజయ వాళ్ళది సామాన్య కుటుంబం. తండ్రి అంత పెద్దగా చదువుకోలేదు. దానితో అతను చిన్న ఉద్యోగంచేసి రిటైరయ్యాడు. విజయవాళ్ళది ములుగు దగ్గర చిన్న పల్లెటూరు. తండ్రి ఉద్యోగంలో ఉన్నప్పుడే విజయ పెళ్ళిచేయాలనుకునేవాడు. కాని ఆఫీసులో రిటైరయిన కొద్దిరోజులలో సడన్‌గా గుండె ఆగి చనిపోయాడు. విజయ తల్లి పార్వతి పరిస్థితి మరీ దారుణంగా తయ్యారయింది.

విజయ చదువుకునే రోజుల్లోనే ఏవో ఊహించుకునేది. కాని అనుకోని పరిస్థితులలో తల్లి చనిపోవటంతో విజయ ఒంటరిదయింది. జీవితమంటే భయపడలేదు, బెంబేలు పడలేదు, ఎవరూలేరని బాధపడలేదు.

అట్లా నడుస్తున్నాయి రోజులు. విజయ మెల్లగా ఏదో ఉద్యోగం సంపాయించుకున్నది. ఆఫీసులో క్లర్కుగా. చదివింది మాత్రం ఇంటర్‌మీడియేట్. ఆఫీసులో విజయ అంటే జాలిగా చూసేవాళ్ళు కొందరు. కొరుక్కుతినాలనే వాళ్ళు మరికొందరు ఉన్నారు. మల్లేశం ఆ ఆఫీసులో క్లర్కుగా పని చేస్తున్నాడు. విజయకంటే సీనియర్. చూడటానికి చాలా అమాయకుడుగా ఉండేవాడు. కాని పెద్ద మాయగాడు. మెల్లగా విజయతో పరిచయమైంది. తియ్యనికబుర్లు చెప్పేవాడు. నవ్వించేవాడు.

ఒంటరిజీవితానికి తోడుదొరికిందని మొదట్లో మురిసిపోయింది. గత స్మృతులను మరిచేటట్లు చేసాడు. ఒకరోజు విజయను తన రూంకు రమ్మన్నాడు. కాఫీకోసం.

'చూడు విజయ! రేపు మాయింటికి కాఫీకి రావాలి' అన్నాడు ప్రేమగా.

'చూడు మల్లేశం! నేను ఆడపిల్లను నీతో నీ రూంకు వస్తేబాగుండదు లేనిపోనివి కల్పిస్తుందీ లోకం.' అన్నది.

'చూడు ఏనుగులు వెళ్తుంటే కుక్కలు మొరుగుతున్నప్పుడు ఏనుగులు పట్టించుకోవు కదా?' అన్నాడు తన తెలివికి మురిసిపోతూ.

'ఎన్నైనా చెప్పు నేను రాలేను, అయాం సారీ' అన్నది.

'ఓకే, ఇన్నాళ్ళు నేనంటే అభిమానం ప్రేమ ఉన్నాయనుకొన్నాను. అవి ఈనాటికి లేవని తెలిసింది' అన్నాడు మల్లేశం విజయభావాలను గ్రహిస్తూ.

మంచి ఇరకాటంలో పడిపోయింది. రానంటే మల్లేశం బాధపడ్తాడు. వెళ్తే లోకం ఏమనుకుంటుందోనని భయపడింది. చివరకి రానని గట్టిగా చెప్పదామనుకుంటూనే అతన్ని చూసింది. మాటలు తడబడుతూ రాను అనబోయేలోపు మల్లేశం చిరునవ్వుతో 'నీవు వస్తున్నావు నాకుతెలుసు' అన్నాడు.

ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన విజయకు నిద్రపట్టలేదు. ఏదో ఆలోచన. తెల్లారుజామయ్యాక చిన్నకునుకు తీసింది. కలలో మల్లేశం ఏదేదో చేయబోయాడు. తాను వద్దు మల్లేశం నన్నేం చేయకు అని ఏడుస్తున్నట్లు. మల్లేశం విలన్‌లాగ నవ్వడంతో మెలుకువ వచ్చింది. భయంతో టైం చూసుకొన్నది. ఆరయ్యింది. సెలవు కదాని ఇంకో గంట పడుకొందామనుకొని మళ్ళీ మంచం పైన వాలింది. అంతే నిద్రాదేవి తన ఒడిలోకి సేద తీర్చుకోమని ఆహ్వానించింది. అట్లా పడుకొన్న విజయకు ఆకలి వేయలేదు. ఎన్ని రోజులుగానో నిద్రపోని వాళ్ళలాగా ఉంది.

మధ్యాహ్నం 12గంటలకు విజయ కడుపులో రైళ్ళు పరిగెడుతుండగా మెలుకువ వచ్చింది. మొహంకడుక్కొని కాఫీకలుపుకొని త్రాగింది. స్టౌ మీద అన్నం పడేసుకొన్నది. ఏది తప్పినా తినటం తప్పదు కదా అనుకుంటూ.

సాయంత్రం నాలుగయింది. మల్లేశం వచ్చాడు రూంకు తీసుకెళ్ళడానికి. స్నానం చేసి షిఫాన్ తెల్లది కట్టుకొని బయలుదేరింది. అరగంట నడిచి మల్లేశం రూంకు చేరారిద్దరూ. 'ఇదే మా రూం' అంటూ రూం తాళం తీసాడు. రూం చాలా చిన్నది అందంగా సర్ది ఉంది. ఒక ప్రక్క పుస్తకాలు మరో ప్రక్క మంచం దాని ప్రక్కనే కుర్చీ గ్యాసు స్టౌ ఉన్నాయి.

'ఎలా వుంది మా రూం బాగుందా?' అన్నాడు స్టౌ అంటించి కాఫీ పెడ్తూ. పది నిముషాలలో కాఫీ అయింది. చెరొక గ్లాసులో తీసుకొచ్చాడు. ఒక గ్లాసు ముందుకు చాపాడు విజయ చేయితగలాలని.

'సారీ' అన్నాడు మర్యాద నటిస్తూ.

'ఇట్సాల్‌రైట్' అన్నది నవ్వుతూ. అది గ్రీన్ సిగ్నల్‌గా భావించాడు.

ఇంకొంచెం ముందుకు వెళ్ళాడు. జరగరానిది జరిగిపోయింది. కాఫీలో మందు కలిపిన విషయం విజయకు తెలియదు. 'చూడు విజయ నువ్వు నన్ను కాదనుకొంటే నీకు జన్మలో పెళ్ళికాకుండా చేస్తా' అన్నాడొక రోజు.

'ఏం బ్లాకు మెయిల్ చేస్తున్నావా' అన్నది ధైర్యంగా.

'నేనేమి చేయను నీవు మా రూంకు వచ్చిన విషయం నలుగురికి చెప్తాను. నేను తప్ప నీకు దిక్కెవరు లేరు' అన్నడు విలన్‌పోజు పెట్టి.

విజయకు ఒక ప్రక్క మల్లేశం తన ఫ్రెండ్సందరికి ఈ విషయంచెప్తే తన జీవితం బుగ్గి అవుతుందని భయం వేసింది. మరో ప్రక్క తనను పెళ్ళి చేసుకొంటాననంటున్నాడు గదా చేసుకొంటే పోలేదానిపించింది. తన నిర్ణయం మల్లేశానికి చెప్దామనుకొన్నది.

ఆఫీసుకు బయలుదేరింది. కొద్దిగా కళ్ళు తిరుగుతున్నట్లయి కుర్చీలో కూలబడిపోయింది. కడుపులో త్రిప్పింది. అంతే వాంతి చేసుకొన్నది. కాసేపు కూర్చున్నాక మెల్లగా లేచి ఆఫీసుకు వెళ్ళింది. శైలజకు జరిగింది చెప్పింది. విజయ మనస్సు తెలిసిన స్నేహితురాలు శైలజొక్కటి.

ఆఫీసు వదిలి పెట్టారు. శైలజ, తను లేడి డాక్టరు దగ్గరకు వెళ్ళారు. విజయ వాంతి చేసుకున్న వీషయం చెప్పింది. డాక్టరు పరీక్షలు చేసి శైలజతో

'విజయకు మీరేమవుతారు?' అంది.

'మేం డీప్ ఫ్రెండ్స్' అంది.

'ఆ ఏం లేదు విజయ నెల తప్పింది' అనే వార్తచెప్పింది.

ప్రళయంలాంటి ఆమాట వినగానే విజయ మొహం పాలిపోయింది. మల్లేశం చేసిన మోసం గుర్తొచ్చింది. కాఫీలో స్లీపింగ్ పిల్సు వేసి తనను ఏదో చేసాడని అప్పటికి కాని గుర్తురాలేదు.

మర్నాడు ఆఫీసులో తన నిర్ణయంచెప్పి మల్లేశాన్ని పెళ్ళి చేసుకోమని బ్రతిమాలాడాలనుకొన్నది. కాని అప్పటికే మల్లేశం ఆఫీసులో రాజీనామా చేసాడని తెలుసుకొని కుప్పకూలిపోయింది. ప్రపంచం గుండ్రంగా తిరిగిపోయింది. విజయ వారం రోజులు సెలవుపెట్టి రూంలో కూర్చొని ఏడ్వడం చేసేది.

విజయ పరిస్థితి చూస్తుంటే శైలజకు అయోమయం కలిగింది. విజయ ఏం అఘాయిత్యం చేసుకుంటుందేమోనని భయపడింది. 'చూడు విజయ ఇలా నువ్వు ఏడ్చి సాధించేదేమి లేదు. ధైర్యంగా వుండు' అంది.

'చూడు శైలజా! మల్లేశం మోసం చేసినంత మాత్రాన నేను చనిపోతానని అనుకోకు. కొడుకుని కని మల్లేశాన్ని ఎక్కడున్నా పట్టుకొని ఈయనేరా మీ నాన్న, నన్ను మోసం చేసిన వ్యక్తని చెప్తాను' అంది గద్గదస్వరంతో.

మర్నాడు ట్రాన్స్‌ఫర్‌కు ట్రై చేసుకొన్నారు విజయ, శైలజలు. శైలజ

విజయకు తోడుండటానికి నిర్ణయించుకొన్నది.

నవ మాసాలు మోసింది విజయ. పండంటి బాబుని కనాలని తియ్యని కలలు కన్నది. ఆ రాత్రి నొప్పులు వచ్చాయి. ఆస్పత్రిలో చేర్పించారు. రాత్రి పన్నెండింటి వరకు మేల్కొన్న శైలజ చిన్న కునుకు తీసింది. నొప్పులబాధ పడలేని విజయ డాక్టరు రూంలో అరుస్తున్నది. కెవ్వుమని కేక విన్పించి ఆగిపోయింది శైలజకు.

గబగబ రూంలోకి పరుగు తీసింది. విజయ ప్రక్కన చంటి పాప పడుంది నిర్జీవంగా. అంటే పాప ఏడ్పు తాను వినలేదన్నమాట అని స్పృహలోకి వచ్చింది శైలజ.

ఈ విషయం విజయకు చెప్పకూడదనుకున్నది. నర్సులు వచ్చారు. పాపను ప్రక్కకు తీసుకెళ్ళారు. కాస్సేపటికి విజయ స్పృహలోకి వచ్చింది. పాప సంగతి అడిగింది. ఎంత చెప్పకూడదనుకున్నా నర్సులు మాత్రం అసలువిషయం విజయకు చెప్పారు. మళ్ళీ స్పృహ కోల్పోయింది విజయ.

నాలుగు గంటలయ్యాక స్పృహలోకి వచ్చింది విజయ. మళ్ళీ ప్రక్కన తడిమి చూసుకొన్నది. ఏమి చేతికి కన్పించక పోయేసరికి పరిస్థితి అర్థం చేసికొన్నది. మళ్ళీ స్పృహ కోల్పోయింది.

అప్పటినుండి ఇదే వరుస. పిచ్చెక్కిందన్నారు కొందరు. తల్లిప్రేమ అన్నారు ఇంకొందరు. రకరకాల బిరుదులు ఇచ్చారు విజయకు చూసినవాళ్ళంతా.

ఆకలుండదు. చిన్నారిపాపలను చూసిన, బాబును చూసిన చాలు నా బాబు అంటూ పరుగెత్తుకెళ్ళి హృదయానికి హత్తుకొనేది. పిల్లలు మాత్రం భయపడేవాళ్ళు. పెద్దలు మాత్రం జాలిగా చూసేవాళ్ళు..

ఒక రోజు బాబు నా బాబును చూసారా బాబు అంటూ కేకలేస్తూ బస్సు బస్సు చూస్తోంది. వెనకనుండి వచ్చిన లారీ అదుపు తిప్పి విజయను గుద్దేసింది. అంతే కెవ్వుమని కేక విన్పించింది.

సార్ హన్మకొండ వచ్చింది అన్న కండక్టరు పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాను. మాతృప్రేమ ఎంత తియ్యనిదో. డబ్బులు పెట్టి ఏ వస్తువైనా కొనవచ్చు కాని మాతృప్రేమను కొనలేము. అని మనస్సులో వాపోయాడు. ఈ సంఘటన జరిగి అప్పటికి ఆరు సంవత్సరాలైనా మరిచిపోలేకపోతున్నాను.


# Rukmini Kalyanam

*Hari Katha*

*By*

*Smt. Kamala Kumari*

(Wife of Late Rao Gopala Rao, Cine Actor)

In CDs, Audio and/or Video Tapes (90 mts)

Will be released at TANA Conference in Chicago
July 1 - 3 , 1995
For Copies and & Collector's Edition
Please call

**Y.S. Murthy**

**Tel: (908) 821-7309, (908) 246-7171**
**Fax: (908) 246-8974**



MARRIAGE BUREAU
FOR ALL TELUGU
COMMUNITY


CALL NOW (908)7555123
WHY ?

1 FOR BETTER AND WIDER CHOICE
2 YOU SAVE TIME, MONEY, &ENERGY
3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN
WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES.
ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123


Details about Dr. Aruna's marriage (daughter of Dr. Peddapullaiah & Suseela Sannuti, our life members, in the next issue.


SAINT BARNABAS SALUTES THE RECIPIENTS OF THE SPIRIT OF EXCELLENCE AWARD.



RAO MALLAMPATI, D.V.M.
MAPLEWOOD ANIMAL HOSPITAL,
MAPLEWOOD

WE'RE RIGHT HERE WHEN YOU NEED US.
**SAINT BARNABAS**
**HEALTH CARE SYSTEM**
Old Short Hills Road Livingston, New Jersey 07039


CONGRATULATIONS FROM TFAS TO OUR LIFE MEMBER


*No other health care system in the state of New Jersey has made a longer standing commitment to excellence–especially when it comes to service–than the Saint Barnabas Health Care System. And we've created our Spirit of Excellence Award to recognize individuals in the community who adhere to the same high standards as our healthcare professionals.*

*The Saint Barnabas Health Care System would like to commend our 30 winners, as well as the individuals who were nominated by the 7,000 trustees, physicians, employees and volunteers, for caring about people just as much as we do.*

**PACIFIC CONTRACTS, INC.**
INTERNATIONAL TRADE & COMMUNICATIONS
434 Ridgedale Ave. #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286


Presents.......

# YOUR FINANCIAL ROAD MAP ONTO THE INFORMATION SUPER-HIGHWAY

**INVESTMENT OPPORTUNITY**

in

**Interactive Television**




For more information on:

***** Low Long Distance Rates,

***** Investment Opportunity,

Call your Business Partner:

Srinivas Polavarapu at:

201-882-9083

***BUSINESS & INVESTMENT OPPORTUNITIES IN COMMUNICATIONS**
*** MEDICAL COLLEGE ADMISISONS * LOW LONG DISTANCE RATES.**

**79¢ ***
**per minute**
TO
INDIA - FROM
9PM - 9AM
7 DAYS A WEEK
STANDARD EASTERN TIME

**PRE PAID CALLING CARD**

* 6 Second Billing * No Surcharge
* 0.20 ¢/ minute within the USA
* FROM ANY PHONE TO ANY WHERE
* CALLING CONVENIENCE

| | | | |
|---|---|---|---|
| AUSTRALIA | 0.39¢ | * GERMANY | 0.39¢ |
| HONGKONG | 0.49¢ | * JAPAN | 0.49¢ |
| KOREA | 0.59¢ | * MALYASIA | 0.59¢ |
| SINGAPORE | 0.45¢ | * SWISS | 0.39¢ |
| TAIWAN | 0.49¢ | * U.K. | 0.29¢ |

ALL ABOVE RATES ARE OFFPEAK, INITIAL PURCHASE OF CARD $22.50
PLUS $260 REQUIRED TO BE ELIGIBLE FOR THESE RATES
FOR MORE INFORMATION, CALL PACIFIC CONTRACTS, INC.
**Tel: 201-882-9083 Fax: 201-882-4286**

* Some Restrictions may apply

**99¢ ***
**per minute**
TO
INDIA - FROM
9AM - 9PM
7 DAYS A WEEK
STANDARD EASTERN TIME

# TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH



*Bharati Kalasapudi, New Hyde Park, NY*

Topic for this Month: **Rain Forest**

(Every month 20 questions on various topics are being presented here. Answers could be found elsewhere in the magazine. Readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated.)

1. Name the Busiest canal in the world?
2. When was this canal built?
3. How many years it took to build ?
4. On what date was the canal officially open?
5. What does the treaty do ?
6. When does the treaty expire?
7. What kind of system the canal use?
8. What is the other name for the canal ?
9. What is name for the small electric locomotives that guide the ships?
10. Who were controlling the area before the canal was built?
11. Who tried before to build ?
12. Why did they fail?
13. who was in charge of building pacific locks?
14. What did he invent?
15. what is the cost for the passage?
16. What is the length of the canal?
17. Which is the longest canal in the world?
18. Which is the largest artificial lake in the world?
19. What disease was most prevalent at the time construction?
20. Who are Zonians?

( Answers: see page 37 )




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
• **CHAINS, COINS etc.**
• **PEARLS • CORAL**
• **JADE • GARNET**
• **CRYSTALS etc.**

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

ఆమని కోయిల కూసినవేళ అవనికి దిగింది 'యువ' నామసంవత్సరం. కవిసమ్మేళనాలు, వేపపచ్చడి, పంచాంగశ్రవణాలతో తెలుగునేల పులకరించింది. ఒరిస్సాలో జనతాదళ్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గుజరాత్‌లో బి.జె.పి. మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసింది. మహారాష్ట్రలో శివసేన, బి.జె.పి. సంకీర్ణమంత్రిమండలి ఏర్పడింది. ఇది కాంగ్రెసుపార్టీకీ పెద్దదెబ్బ. అరుణాచలప్రదేశ్‌లో కాంగ్రెసు గెలిచింది. విజయవాడ కాంగ్రెసు శాసనసభ్యురాలు వంగవీటి రత్నాకుమారిని క్రమశిక్షణచర్య క్రింది పార్టీనుండి బహిష్కరించారు. యూనియన్ బడ్జెట్‌లో కొత్తపన్నులు మధ్యతరగతివారిపై పడలేదు. పార్టీలోని అసంతృప్తివర్గాల వత్తిడికి లొంగి కేరళ ముఖ్యమంత్రి కరుణాకరన్ రాజీనామా చేశారు. బీహారు ఎన్నికలలో జనతాదళ్ విజయం సాధించి కేంద్రప్రభుత్వపు పునాదులు కదిలించివేసింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వానికి కోట్ల రాజీనామా చేశారు. జిల్లాపరిషత్ అధ్యక్షస్థానాలను తెలుగుదేశం కైవసం చేసుకున్నది. మునిసిపాలిటీలలో మాత్రం విజయం సాధించి తెలుగుదేశాన్ని కలవరపెట్టింది కాంగ్రెసు. బిల్ క్లింటన్ భార్య హిల్లరీ భారతయాత్ర విజయవంతమయింది. ఆమె సబర్మతీ ఆశ్రమం, తాజ్‌మహల్ చూసి ఎంతో ఆనందించారు. వెంట కుమార్తెకూడా వచ్చింది.

హైదరాబాదులో వంశీ ఇంటర్నేషనల్, తెలుగు కళాసమితి ప్రతినెలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రముఖ నర్తకి, తె.క.స. యావజ్జీవసభ్యురాలు శ్రీమతి వింజమూరి సుజాతకు సత్కారం జరిపింది. సుప్రసిద్ధ క్లారినెట్ వాద్యకళాకారుడు కురుగంటి పిచ్చయ్యశాస్త్రిగారికి హైదరాబాదు త్యాగరాయగానసభలో ఘనంగా సన్మానం జరిగింది. రక్తకన్నీరు, బాలనాగమ్మ, వినోదావారి దేవదాసు వంటి చిత్రాలకు వాద్యసహకారం అందించిన ప్రముఖుడీయన. సభకు నేను అధ్యక్షతవహించగా సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులు శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి ముఖ్యఅతిథిగా వచ్చి సంగీతంద్వారా జీవన్ముక్తి సాధింపవచ్చునని చెప్పారు. విశ్వసాహితి, యూనిలట్ వంటి పత్రికలు నిర్వహించే శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు 43 సంవత్సరాల సాహితీసేవ పూర్తిచేసిన సందర్భంగా ఘనంగా వివిధసంస్థలవారు సత్కరించారు. పోతుకూచి ఒక వ్యక్తికాదు. ఒక సంస్థ అని చెప్పవచ్చు. వందలాది యువరచయితలను ప్రోత్సహించారు. అఖిలభారత తెలుగు రచయితల, రచయిత్రుల సమావేశాలు నిర్వహించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఆటా సభల కార్యక్రమాలు హైదరాబాదు టి.వి.లో రెండు ప్రాయోజిత కార్యక్రమాలుగా చూపించారు. సభలస్థాయి తగ్గిపోయిందని పలువురి అభిప్రాయం. అమెరికా తెలుగువారు, విద్వాంసులు, సంస్కారవంతులు, అట్టివారికి ఇట్టి చౌకబారు సినీ అభిరుచులు తగునా అనే విమర్శ వచ్చింది. 1995 లో చికాగోలో జరుగుతున్న సభలకు శ్రీ ఎన్.టి. ఆర్ వెళ్తున్నారనే వార్తవచ్చింది. ఇక్కడకూడా ఎంతో మంది సినీకళాకారులు ప్రాశస్త్యం యిస్తున్నారనే వార్త పలువురికి బాధ కలిగించింది.

ప్రముఖ హిందీహాస్యనటుడు జలీల్ ఆగా, నర్తకి తారాదేవి (గోపీకృష్ణ తల్లి) కన్నుమూశారు. పద్మశ్రీ మోటూరి సత్యనారాయణ మద్రాసులో కాలధర్మంచెందారు. హిందీభాషాభివృద్ధికి తెలుగు భాషా సమితికి వీరు విశేషంగా కృషిచేశారు. ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రత నలభై సెంటిగ్రేడ్ దాటింది. అందుకే వృద్ధులు పండుటాకుల్లా రాలిపోతున్నారు.

గుంటూరులో విశ్వయోగి విశ్వంజీ జయంతి విశ్వమందిరంలో ఘనంగా జరిగింది. న్యాయమూర్తి శ్రీ రంగనాథ్‌మిశ్రా ముఖ్యఅతిథిగా విచ్చేసి విశ్వమానవ సందేశం వినిపించారు. హైదరాబాదులోని కిన్నెర ఆర్ట్స్‌సంస్థకు చెందిన శ్రీమతి ఉషాగాయత్రి శిష్యురాలు శ్రీమతి శైలజాదేశాయ్ ఇటీవల రవీంద్రభారతిలో ప్రదర్శించారు. శ్రీ మద్దాలి రఘురామ్ కిన్నెర సంస్థను నిర్వహిస్తున్నారు. శ్రీమతి శోభారాజుగారు జరిపిన అన్నమాచార్య వర్ధంతి సందర్భంలో, సినారె గారు 'కొండలలో నెలకొన్న కోనేటిరాయుడువాడు' శ్రీ ఎన్.టి.ఆర్. అనీ, ఆ కొండలు బంజారాహిల్స్ అని ప్రకటించి శ్రోతలనూ, పత్రికలవారినీ ఆశ్చర్యచకితులను చేశారు. అదే సభలో శోభారాజుగారు శ్రీ అన్నమయ్య గీతాన్ని ఆలపిస్తుండగా, శ్రీమతి లక్ష్మీపార్వతిగారు ప్రవర్తించినతీరు అసంబద్ధంగా ఉందని పలువురు ఆక్రోశించారు.


ప్రముఖ చలనచిత్రనటుడు, నాటకీయుడు శ్రీ సి. నాగభూషణం (రక్తకన్నీరు ఫేమ్) గారు మే 6వతేదీ హైదరాబాదులో హృద్రోగంతో మరణించారు.


--వచ్చేనెల కలుద్దాం. అందాకా శలవు, స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

**– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, ఏప్రిల్ 25, 1995.**

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

(పై లేఖలో కొన్ని వార్తలు సవరించబడ్డవి.....కి.ర.)



# హృదయ ఘోష

''తీసుకొచ్చాను. మీ కార్డు తీసుకోండి. మళ్ళీ ఈ బుక్ రిటర్న్ చేసేటప్పుడు అవసరం గదా!'' కిల కిల నవ్వింది.

మతి చెడినట్లుగా కళ్ళు కదిలించడమే మరిచాను. అలాగే కదలకుండా నిలబడ్డాను.

''అన్నట్టు... ఈ రోజు బాటనీ లెక్చరర్ రాలేదు. ఒన్ వీక్ లీవ్ పెట్టారట. కాసేపు మనం గార్డెన్‌లోకి వెళ్దామా? అదీ మీకు అభ్యంతరం లేకపోతే''

ఎంత అడ్వాన్స్‌డ్ మైండు! నా కిటువంటి సహచరిణే కావాలనుకుంటున్నాను. నా అదృష్టం పండింది. నా అదృష్ట దేవత తానే స్వయంగా నన్ను ఆహ్వానించింది. ఎన్ని జన్మల ఫలమో! ఏ దేవుని వరమో!! ఇంతకూ ఈ అందాల మూట నాకు ...

''ఏమండీ! ఏదో ఆలోచనలలో మునిగినట్టున్నారు?'' నా ఆలోచనలను చీల్చుకుంటూ వచ్చిన మాటకు-

''ఆ! వస్తున్నాను... ఏం లేదు... పద వెళ్దాం...!'' జవాబిచ్చాను.

ఇద్దరం కలిసి మా కాలేజీ గార్డెనులోకి వెళ్ళాము.

నేనేమి మాట్లాడకుండా కూర్చున్నాను.

''మీరు తక్కువగా మాట్లాడుతారనుకుంటాను...!''

''నో!నో!! అదేమీ లేదు... ఏముంటుంది మాట్లాడటానికి...?''

కట్టలు తెగి బయటికొచ్చిన జల ప్రవాహంలా నవ్వులు చిందించింది.

అదే ... ఆ నవ్వే కావాలి. ఆ నవ్వే నా గుండెలో తెలియని గుబులు పుట్టించింది.

''శరత్!''

''చెప్పండి...''


''నౌ వి ఆర్ ఫ్రెండ్స్. నో, అండి...గిండి...''

చిన్నగా నవ్వాను.

''మరీ ఇంత తక్కువగా మాట్లా

ప్రేమను మాటలలో వర్ణించలేం. ప్రేమించిన వారికే దాని విలువ తెలుస్తుంది. అదొక తీయని రాగం...

కాని ఉజ్వల.



కొందరు ఆ ప్రేమ వలలోపడి మోసపోతున్నారు. కొందరు త్యాగం చేస్తున్నారు''

''నీవెవరినైనా ప్రేమించావా''? నెమ్మదిగా అడిగింది.

''అ...దే...ం లేదండి''

''అదిగో... మళ్ళీ... గౌరవ పదాలేవో మాట్లాడుతున్నావు?''

''సారీ... అన్నట్టు నీ పేరు చంద్రిక గదూ!''

''ఊహు! ఉజ్వల''

''అద్భుతమైన పేరు. అబ్బురంగా వుంది''

''అదేమో కానీ ... ప్రేమపై నీ అభిప్రాయం చెప్పు''

''తల్లిగా పోషిస్తుంది- చెల్లిగా లాలిస్తుంది- భార్యగా ప్రేమిస్తుంది''

''మరి ప్రేమపై...''

ప్రే...మ... నా ఎదలో ఏదో తెలియని అలజడి! ఇది ప్రేమేనా!!

ఇది పరిచయం స్నేహంగా, స్నేహం ప్రేమగా, ప్రేమ పెళ్ళిగా మారుతుందా...?

''శరత్...!'' నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ పిలుపొచ్చింది.

''ఆ... అదే... అదే ఉజ్వల.

నా గుండె వేగం పెరిగింది. నాలోని ఆరాటాన్ని తెలపడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుందునా...? ఎన్నెన్నో సందేహాలు ...

''బెరుకెందుకు శరత్!'' ఎవ్వరినైనా ప్రేమిస్తే చెప్పు!!''

''కాదు ఉజ్వల. నేనింకా ... ఆ ... నిర్ణయం...''

''సరేలే! నిదానంగానే తర్వాతే చెప్పుదువు కానీ ... ఇప్పుడేమంత తొందర. క్లాసు టైమవుతుంది. పద వెళదాం''

నాకు కాస్త పనుందని క్లాసుకెళ్ళకుండా నేరుగా ఇంటికెళ్ళాను. బెడ్‌పై పడుకొని ఏదేదో ఆలోచించాను. తానే స్వయంగా ఎవ్వరినైనా ప్రేమించావా అన్నప్పుడు ఎందుకు చెప్పలేదు నిన్నే ప్రేమిస్తున్నానని! ఒక వేళ ఇదే మాట అని వుంటే దాని పర్యావసానం నెగెటివ్‌గా వుంటే నేను తట్టుకుంటానా...?

వారం రోజుల తరువాత లైబ్రరీ నుంచి వస్తుండగా ఎదురుపడి

''హలో శరత్! ఏమిటి? మూడ్ బాగాలేదా? డీలాపడ్డావేంటి?'' నవ్వుతూ అంది.

''ఏం లేదు. ఉజ్వల. ఒంట్లో బాగో లేదు'' నీరసంగా అన్నాను.

''నిజమా? హాస్పిటల్ కెళ్ళావా? ఇప్పుడైతే పర్వాలేదుగా!!'' గబుక్కున దగ్గరగా జరిగి ప్రేమగా అంది.

''బాగానే వున్నందుకేగా కాలేజి కొచ్చింది'' చిరునవ్వుతో అన్నాను.

''థాంక్ గాడ్ శరత్! నీ కార్డు మీద తీసుకున్న బుక్కును దయచేసి తిరిగి ఇచ్చేయవూ'' అంటూ నీళ్ళు సుడులు తిరుగుతున్న కళ్ళతో ఆ బుక్కుతో పాటు ఒక చీటిని చేతిలో పెట్టి వేగంగా అక్కడి నుండి వెళ్ళి పోయింది"

ప్రియ శరత్!

ఆడదాని మనస్సు విచిత్రమైం దంటారు. కానీ మన విషయంలో ... నీ మనస్సే చాలా విచిత్రమైంది. ఇన్నాళ్ళు నీ సమాధానం కోసం ఎదురు చూశాను. కానీ ఫలితం లేక పోయింది. ఆ రోజు స్త్రీపై, ప్రేమపై వెలిబుచ్చిన అభిప్రాయాలను విని నేనెంతో పొంగిపోయాను. ఎంతగానో సంబరపడ్డాను. కానీ ... తల క్రిందు లైందంతా. నా కళ్ళలోని భావాన్ని, నా మనసులోని ప్రేమను అర్థం చేసుకోలేని వాడివి నీవేం ప్రేమి స్తావులే...! పరస్పర ప్రేమను తెలుప డానికి మగవాడికే ధైర్యం లేనప్పుడు నాకెంత! అయినా నేను నీకంటే కాస్త స్పీడుగానే వ్యవహరించాను. నన్ను అభిమానిస్తున్నావని, ఆరాధిస్తు న్నావని ఆశపడ్డాను. కానీ నీ నుంచి ఇంత వరకు ఎటువంటి రెస్పాన్సు రాలేదు. దీనికి నేనెంతో వ్యధ చెందాను. నీ ఆలస్యానికి పర్యవసాన మేంటో తెలుసా...! నా పె...ళ్ళి ...!! మన యాన్యువల్ ఎగ్జాం తర్వాత ... దయచేసి నా పెళ్ళికి మాత్రం రాకు. వచ్చినా నా మన స్సులో కలవరం లేపకు! అయినా నా మనస్సెందుకో నిన్నే కోరుతుంది. కాని విధి బలీయమైంది. ఇదంత నా తలరాత...! నా ఖర్మ...!!

ప్రేమతో
నీ ఉజ్వల

వారం, పది రోజులు దాక ఇంటి నుండి కదలలేకపోయాను. నా బాధను ఎవ్వరికి చెప్పుకోలేక నాలో నేనే తీవ్రంగా తల్లడిల్లాను. ఉజ్వల నన్ను ప్రేమిస్తుందో లేదోనని అను మానపడ్డాను. లవ్ లెటరు ఇస్తే ఉజ్వ లతో నాకున్న పవిత్ర స్నేహం కూడా నశించవచ్చనే భయపడ్డాను. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏమి లాభం!

ప్రేమ ఒక కళ. ప్రేమించే కంటే ప్రేమింపబడడం గొప్ప ●

## మనలోనిబాల్యము

ప్రసాద్ వి. తూములూరి,
కొలంబస్,ఒహాయో

మధురమోహనమృదులవిజిలమౌమంజులము,
మనలోనిబాల్యము మరితిరిగిరాదుకదా!


పరిధెంతచిన్నదో, ప్రతిదెంతపెద్దదో!
చింతకాయలవేటయే చిన్మయానందమా
మనలోనిబాల్యము మరితిరిగిరాదుకదా!

ఎండవానవనకుండా ఎదకుతోచినరీతి,
లేచిందేపరుగు లేడికన్నట్లుగా,
ఆ చేలలోని పూతపట్టిన సెనగ
కందిపెసరమడుల కలయదిరిగేసి,
ఆ వాగుడొంకల అలరారు ఆపళ్ళ
సీమచింత రేగు సీతాఫలాల;
ఆ తోటల కనులవిందుగానగుపడు
చెఱకుమామిడరటిపనసఫలాల;
చుట్టూతిరుగాడుచూ, పట్టుబడకుండా,
గుట్టుచప్పుడుగా గునగునదిరిగిన,
ఆ నాటి, చిననాటి తీపితిరుగుళ్ళు;
మనసుమునకలులేవు, తనువుఅలసటలేదు,
ముందుగూర్చిచింత రవ్వంతలేదు;
మకరందమునుగ్రోలు మధుపానికేపోటీ,
ఆనాటిధాటి, ఆవయసుపరిపాటి;
మనలోనిబాల్యము మరితిరిగిరాదుకదా!

గోలీలు, బెచ్చాలు, గోడుంబిళ్ళాటలు,
చెడుగుడు, కుస్తీలు, చేలలో పాటలు;
బొమ్మలపెళ్ళిళ్ళు, బొమ్మబోరుపాటలు,
అమ్మనోములటుకులట్లతద్దియలు;
దీపావళీతదియనవమిఅష్టములు,
నవరాత్రిసంక్రాంతిచవితిఉగాదులు;
పులకలెత్తించేటిపండగలఉరవళ్ళు,
ఫుల్లకుసుమితయెదల వెళ్ళిళ్ళ పరవళ్ళు;
ఆమేళతాళాల తిరునాళ్ళకూటములు
ఆ తేఱులాగేటి ఆబంధసంబ్రములు;
ఆ వానవఱదల్లో బురదపొర్లాటలు,
ఆ చెఱువుచేపల్తో చివచివలు, చంగులు;
సిగ్గూ, శరమూ లేదు, తగ్గుమొగమూ లేదు,
పోయిందే పోకగా, ఆ ఏఱువాక;
మనలోనిబాల్యము మరితిరిగిరాదుకదా!

చీకుచింతలులేవు, రోతగింపులులేవు,
రాచిరట్టడిచేయు ఈతిబాధలులేవు;
కావేషములులేవు, కార్పణ్యమూలేదు
కలిమిపైకాంక్షలు కించిత్తులేవు;
ఏడ్పులూఈడ్పులూ ఏకోశమునలేవు
జీవనవడగాడ్పుచింతలవిలేవు;
మనలోనిబాల్యము మరితిరిగిరాదుకదా!

డెంటిస్ట్: ఏయ్ కాంపౌండర్! ఆ దసరా వేషగాణ్ణి లోనికి ఎందుకు పంపావయ్యా?
కాంపౌండర్: దసరా వేషగాడా! ఎవరూ లేరు సార్ ఇక్కడా!
డెంటిస్ట్: అదేమిటయ్యా! ఆ ఆంజనేయస్వామి?
కాంపౌండర్: ఆయన దసరా వేష గాడు కాదు సార్. నిన్న తమరు పళ్ళు పీకిన పేషంటు సార్! అలా తయారయ్యాడు తమ దయవల్ల!




తెలుగు కళాసమితి న్యూజెర్సీ, ఆంధ్రజ్యోతి సంయుక్త నిర్వహణలో జరిగిన పోటీలో రూ. 100ల బహుమతి కి ఎంపికైన కార్టూను

...th *Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ Business ✦ Executive
✦ Professional ✦ Personal

**Compensation
Benefit
Investment
College Funding
Pre-Retirement
Estate
Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

...ur *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering ...l clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND ...SURANCE SERVICES.

...e are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance ...arriers and Investment Firms.

### ...NSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### ...NVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# బుద్ధమహిమ(Buddha Mahima) జి.జాషువ(G.Jashuva) Translation: పి.వి.జి.(P.V.G.)

సరవి న్నీ కడకంట వెల్గిన యహింసాజ్యోతికిన్ గొండలున్
గఱఁగింపబడె వెన్న పూసలవలెన్; క్ష్మామండలంబెల్ల నీ
చరణాబ్జంబుల ముద్దుగొన్నది; మహీశ గ్రామణీ! జ్ఞానభా
స్కర! బుద్ధప్రభు! నీసుధో క్తులను సం స్తంభించె ముల్లోకముల్;

Mountians melt like butter in the fire of non-violence
Radiating from your eyes; Entire humanity worships with love
your lotus feet; O great king, Sun of knowledge, Lord Buddha
Listening to your sweet messages, all the three worlds stand still .

నీ వల రావిచెట్టునకు నేర్పిన భూతదయారసోక్తిలో
భూవలయంబు బాష్పజలపూరిత లోచనమయ్యె: బింబిసా
రావనిభృత్సభా భువన మార్ద్ర మనస్కతఁ గ్రుంగిపోయె! నీ
పావన బాహుపీఠమునఁ బ్రాణము దక్కిన గొఱ్ఱె పిల్లతో

With that hymn of compassion you taught at the pipal tree
Eyes of the whole world filled with tears; entire assembly of
King Bimbisara humbled with drenched heart when
In the sacred shelter of your shoulders a little lamb secured its life

పాములు గాలిఁ మేత లలవా టొనరించుట కీవు కారణం
బేమొ త్రిదండిరాజపరమేశ్వర! నీదు పదాంకముద్రలోఁ
జీమయు హాయిగా నిదురజెందిన; దెక్కడిది యకారణ
ప్రేమ? జోహారు నీ నయనవీథులఁ దాండవమాడు శాంతికిన్

May be you are the cause, Oh king of ascetics, for the habit
Of the snakes to survive on air as food; even an ant can sleep
With comfort under your feet; where does this inexplicable love
Flow from? Homage to Peace that dances in the path of your sight.

కఱకు కసాయివాని చిరుకత్తియు నెత్తురు సూడలేదు నీ
చరణరజంబు సోకిన రసాతలసీమలలోన; నిప్పుడు
ర్వరం బెకలించి చూచు ప్రతివానికి నీమహనీయ విగ్రహో
త్కరములు దర్శనం బిడు నఖండదయారస దిగ్ధముద్రలన్

Even the butcher's little knife could not touch blood
Wherever the dust from your feet fell. For all those
Who gaze at you now, the hands of your great image
Appear in postures of uninterrupted flow of compassion.

దీనములైన చూపుల వధించెడువానికి మ్రొక్కి "అన్న! నా
కూనలకండలేదు కనుగొమ్మని"ని గద్గద నిస్వనంబుతో
లోఁదపించి నాల్గుదెసలుం బరికించుచు, "బుద్ధదేవ! రా
వే! నను బ్రోవవే!" యని జపింపని జంతువులేదు మేదినిన్

Is there an animal in this world that does not pray
" Lord Buddha, please come and protect me" sad-looking
And with shaking voice, when it faces the butcher pleading
"O brother, pity on me, no body will be there to care for my kin?

పైకొని రెండు వేలయిదువందలయేండ్లు వయస్సు వచ్చియు
నీకమనీయబోధలకు నిగ్గు రవంతయుఁ దగ్గలేదు; హిం
సాకరణంబు పాపమను శబ్దమశోకుని ఱాతిగుండెలన్
దాఁకి, యగల్చి, యాదినమునన్ గదలించెడి నష్టదిక్కులన్

Twenty five hundred years old, yet your sweet teachings
Did not loose their essence - violence is sin - ah, these words
That touched and shook Asoka's stone-like heart,
Rock even today the eight corners of the universe.

# భారత యుద్ధం ఎప్పుడు జరిగింది?

వేమూరి వేంకటేశ్వరరావు

## ప్రవేశిక

రామాయణ మహాభారతాల వంటి గ్రంథాలు ప్రపంచంలో మరే ఇతర నాగరికతలోనూ లేవంటే అతిశయోక్తి కాదు. సహస్రాబ్దాలుగా ప్రజలని ఇంతలా ఆకట్టుకుని, ఇంతలా ప్రభావితం చేసిన ఈ గ్రంథాలలో ఉటంకించబడ్డ విషయాలు చారిత్రక సత్యాలా లేక కర్ణాకర్ణిగా మనకి అందిన పుక్కిటి పురాణగాథలు మాత్రమేనా అన్న అనుమానం రావడం సహజం.

రామాయణ భారత గాథలు చారిత్రాత్మకమయిన సత్యాలే తప్ప కవి కపోల కల్పితాలు కావనిన్నీ, రామాయణం 24 వ మహాయుగంలోని త్రేతాయుగంలో (అంటే 170 లక్షల సంవత్సరాల క్రితం) జరిగిందనిన్నీ, భారతం 28 వ మహాయుగంలోని ద్వాపర యుగంలో (అంటే 5 000 ఏళ్ల క్రితం లేదా క్రీ. పూ. 3 000 ప్రాంతాలలో) జరిగిందనిన్నీ మనవాళ్లు చెబుతారు. కాని ఎన్ని పరిశోధన గ్రంథాలు వెతకినా ఎక్కడా ఏకీభావం కనిపించదు. మచ్చుకి, రామాయణం క్రీ. పూ. 6 500 ప్రాంతాలలో జరిగిందని కొందరనగా విన్నాను. "నక్కెక్కడ, నాగలోకం ఎక్కడి అంటారే అలా క్రీ. పూ. 6 500 ఎక్కడ 24 వ మహాయుగం లోని త్రేతాయుగం ఎక్కడ? ఎవరికి తోచినది వారు చెప్పడమే కాని ఎవ్వరూ సాక్ష్యాధారాలు చూపించరు. అడిగితే 'పిదప కాలపు పిల్లలు, పిదప కాలపు బుద్ధులు' అని చిరాకు పడతారు. లేదా 'పురాణాలలో ఉన్నాయి చూసుకోండి' అంటారు. పురాణాలలో ఈ ప్రస్తావన ఉన్న మాట నిజమే కాని ఒక పురాణానికి మరొక పురాణానికి మధ్య పొంత కుదరదు. పురాణకర్తలు వేదాంత, ఆధ్యాత్మిక విషయాలపై చూపిన శ్రద్ధ చారిత్రక విషయాలమీద చూపించలేదు.

పోనీ ఈ రామాయణ భారత గాథలలో అంతర్గతంగా ఏమయినా సాక్ష్యాధారాలు ఉన్నాయేమో చూద్దామా అంటే అది అంత ఉపయోగకరంగా కనిపించదు. ఉదాహరణకి రామ రావణ యుద్ధం సమయంలో ఒక గూఢచారి రాములవారి సైన్యం ఎంతుందో రావణునికి ఇలా లెక్క చెబుతాడు. వెయ్యి కోట్లు, నూరు శంఖాలు, వెయ్యి మహా శంఖాలు, నూరు వృందాలు, వెయ్యి మహా వృందాలు, నూరు పద్మాలు, వెయ్యి మహా పద్మాలు, నూరు ఖర్వాలు, నూరు సముద్రాలు, నూరు మహవుఘాలు అని. మహవుఘం అంటే ఒకటి వేసి పక్కన 55 సున్నలు చుట్టగా వచ్చే సంఖ్య. ప్రపంచంలో అప్పుడు కాదు, ఇప్పుడు కాదు, ఎప్పుడూ ఇంతమంది ప్రజానీకం లేరు, నరులనీ వానరులనీ కలిపి లెక్క పెట్టినా సరే. ఒకటి పక్కన55 సున్నలు చుట్టగా వచ్చే సంఖ్య ఎంత పెద్దదంటే, ఈ భూలోకంలోని అణువులన్నీ లెక్క పెట్టినా అంతకంటె తక్కువే. అలంకారం కోసం కవి అలా రాసేడని సరిపెట్టుకోవాలి తప్ప రామాయణంలో ఉంది కదా అని ఎలా నమ్మగలం?

ఇలాగే 24 వ మహాయుగంలోని త్రేతాయుగంలో, అంటే 170 లక్షల సంవత్సరాల క్రితం, రామాయణం జరిగిందన్న కాలమానం కూడా అతిశయోక్తి అయి ఉండాలి. ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రకారం, వానరుడు పరిణతి చెంది నరుడుగా మారడం ఉరమరగా ముప్పయి లక్షల సంవత్సరాల కిందట జరిగింది. పురాతన రాతియుగం ప్రారంభం అయి సుమారుగా 5 00 000 ఏళ్లు అయింది. ఇటో అటోగా క్రీ. పూ. 5 000 నాటికి కొత్త రాతియుగం అంతం అయి మానవుడు ఆధునిక శకంలో ప్రవేశించేడు. పురాతన రాతియుగానికీ, కొత్త రాతియుగానికీ మధ్యనున్న కాలంలోనే మానవుడు చక్రాలు చెయ్యడం, వ్యవసాయం చెయ్యడం, ఇళ్లు కట్టి గ్రామాలలో నివశించడం, ఆకాశాన్ని చూసి పంచాగాలు నిర్మించడం నేర్చుకున్నాడు. ఎంత పాత కథ అయినప్పటికీ రామాయణం నిజంగా జరిగి ఉంటే క్రీ. పూ. 5 000 ప్రాంతాలలో కంటె బహు పురాతనమయిన అనాది కాలంలో ఎప్పుడో జరిగిందనడానికి ఆధారాలు కనిపించడం లేదు. కనుక 24 వ మహాయుగంలోని త్రేతాయుగంలో రామాయణం జరిగిందనడం కూడ అలంకారం కొరకు కవి పడ్డ తాపత్రయమనే అనుకుందాం.

రామాయణం విషయంలో ఇలా సరి పెట్టుకున్నా అంత పరవా లేదు కాని ఇదే సమస్య మహాభారతం విషయంలో ఎందుకో ఆవేశపూరితంగా తయారవుతుంది. ఈ వ్యాసం యొక్క ముఖ్యాంశం భారతయుద్ధం యొక్క కాల నిర్ణయం చెయ్యడంలో ఉన్న సాధక బాధకాలని విచారించడం మాత్రమే. ఈ విచారణకి ఏ సంఘటన ఏయే రోజులలో జరిగిందో తెల్చాలి. ఈ సందర్భంలో నేను ఉదహరించే కాలమానపు లెక్కలు, జనాభా లెక్కలు ఉజ్జాయింపులు మాత్రమే; అలాగని భాధ్యతారహితంగా వేసిన లెక్కలు మాత్రం కాదు. నేను ఉదహరించిన తారీఖులు, జనాభా లెక్కలు పేరుపడ్డ పుస్తకాలలోంచి ఏరి కోరి సంగ్రహించిన విషయాలే. కాని పాఠకులు ఏకీభవించ లేకపోతే, ఎవరికి నమ్మకమయిన లెక్కలు వారు వేసుకొని సరి చూసుకోవచ్చు. చదువరుల సౌకర్యార్థం, ప్రపంచ చరిత్రలోని కొన్ని ముఖ్య సంఘటనలనీ, అవి జరిగిన తేదీలని ఒక పట్టికలో పొందు పరచేను. అవసరమయినప్పుడల్లా ఆ సారణిని సంప్రదించండి. భారతం యొక్క కాల నిర్ణయం మీద మన దేశంలోనూ, విదేశాలలోనూ చాలమంది పరిశోధనలు చేసేరు కాని అందరూ ఏకీభావం పొందలేక పోతున్నారు. యుద్ధం క్రీ. పూ. 3 138 లో జరిగిందనిన్నీ, యుద్ధం తర్వాత యుధిష్ఠురుడు సుమారుగా 36 సంవత్సరాలు పరిపాలన చేసేడనిన్నీ, ఆ తర్వాత శ్రీకృష్ణ నిర్యాణం జరిగిందనిన్నీ, అదే కలియుగారంభం అనిన్నీ, మొదటి వర్గం అభిప్రాయం. బాల గంగాధర తిలక్ నుండి అనేక మంది ఈ సిద్ధాంతమే సరి అయినదని వాదిస్తున్నారు. వాదించడమేమిటి? క్రీ. పూ. 3 105 ఫిబ్రవరిలో ద్వాపరయుగం అంతం అయి, రాత్రి 2 గంటల 27 నిమిషముల 30 సెకండ్లకి కలి ప్రవేశించిందని లెక్క కట్టి చూపిస్తున్నారు డా. ఎక్కిరాల వేదవ్యాస. కాని ఈ సిద్ధాంతాలని ఆమోదించిన పాశ్చాత్యులు తక్కువ. ఇక్కడ గమనార్హమయిన విషయం ఏమిటంటే, మన సంప్రదాయం ప్రకారం పై మూడు సంఘటనలు దరిదాపు ఒకే

కాల పరిధిలో జరిగేయి. ఒక సంఘటన ఎప్పుడు జరిగిందో నిర్ధారణ చెయ్యగలిగితే మిగిలినవి వాటంతట అవే పరిష్కారం పొందుతాయి.

మనదేశపు చరిత్రని పాశ్చాత్య సంప్రదాయానుసారం అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు ('ఇండాలజిస్టు'లు) ఈ సిద్ధాంతాలని అంగీకరించరు. ఈ కోవకి చెందిన వారిలో భారతీయులు కూడ ఉన్నారు. భారతం కేవలం కల్పిత కథ మాత్రమేనని కొందరూ, కొంత నిజమూ, కొంత కల్పన అని కొందరూ, ఒక వేళ కొన్ని సంఘటనలకి చారిత్రాత్మకమయిన పునాదులు ఉన్నప్పటికీ, అవి క్రీ. పూ. 1 200 కి పూర్వం జరగడానికి సావకాశాలు తక్కువ అని వీరి వాదం. (క్రీ. పూ. 1 200 ల ప్రాంతాలలోనే పాలన్ అఫ్ ట్రాయ్ ఉదంతం జరగిందన్న చారిత్రక సత్యాన్నీ, ఆ కథని గ్రీకు కవి హోమర్ క్రీ. పూ. 800 లలో ఇలియడ్ అనే గ్రంథంలో రాసేడన్న విషయాన్ని, ఈ ఇలియడ్‌ని భారతంతో పోల్చడం పాశ్చాత్యులకి అలవాటనీ జ్ఞాపకం పెట్టుకోవాలి.)

ఆర్యులు మధ్య ఆసియా నుండి క్రీ. పూ. 1 800 ప్రాంతాలలో మన దేశానికి వచ్చేరన్న ప్రాతిపదికతో మొదలు పెట్టి, సంస్కృతానికి, కొన్ని అయిరోపా భాషలకి మధ్యనున్న సన్నిహిత సంబంధాన్ని ఆ ప్రాతిపదికకి జోడించి, హరప్పా, మొహంజోధారోలలో జరిగిన పురావస్తు తవ్వకాలలో దొరకిన ఆధారాలతో నిర్మించబడ్డ సిద్ధాంత హర్మ్యం ఇది. ఏది ఏమయినా, పై రెండు వాదాలలోని తేదీలకి మధ్య రెండు సహస్రాబ్దాల కాల వ్యవధి ఉంది అన్న విషయం గమనార్హం.

ఈ రెండు వాదాలనీ పరిపూర్ణంగా సమీక్షించడానికి ఒక ఉద్గ్రంథం రాయాలి. కనుక ఈ విషయాన్ని అలా ఉంచుదాం. ఈ రెండవ వాదం ప్రకారం ఆర్యులనే శ్వేతవర్ణులు మధ్య ఆసియా నుండి మన దేశం వచ్చేరు. వేదాలు ఈ ఆర్యులవే. మన మహర్షులు ఆర్యులే. శ్రీరాముడు ఆర్య పుత్రుడు. ఈ ఆర్య పుత్రులే కురు పాండవులు. ఆర్యులు మన దేశంలో స్థిరపడ్డ తర్వాతనే భారత యుద్ధం జరిగింది. ఈ వాదమే నిజమయితే, కలియుగం ఆరంభమయిన తేదీని బాగా ముందుకి జరపాలి. లేదా, భారత యుద్ధం జరిగిన కాలానికీ, కలియుగం మొదలయిన వేళకీ మధ్య ఏమీ సంబంధం లేదని ఒప్పుకోవాలి. లేదా, మనం తరతరాలుగా వింటూన్న పురాణ గాథలు నిజంగా జరిగినవి కావనేనా అనుకోవాలి. లేదా, ఈ ఆర్యులు మధ్య ఆసియాలో ఉన్న రోజులలోనే భారతంలోని సంఘటనలు జరిగి ఉండవచ్చు. గురు శిష్య పరంపర ద్వారా ఈ కథలు కాలగర్భంలో కలసి పోకుండా మని ఉండొచ్చు. ఆర్యులు మనదేశం వచ్చిన తర్వాత అవి వాల్మీకి, వ్యాసుడు లిఖించి ఉండవచ్చు. ఇలాంటి అయితే, గియితే సిద్ధాంతాలన్నింటి లోనూ చిన్నా పెద్దా లొసుగులు లేకపోలేదు.

వైదిక సంప్రదాయంమీద ఎక్కువ మక్కువ ఉన్న వాళ్లకి ఈ రెండవ వాదం రుచించదు. ఆర్యులు మన దేశం వారేననిన్నీ, వారెక్కడనుండో ఇక్కడకి రాలేదనిన్నీ, మొహంజోధారో, హరప్పాలలోని నాగరికత విధ్వంసం అవడానికి మధ్య ఆసియానుండి దండెత్తుకుని వచ్చిన వారు ఎవ్వరూ కారణం కాదనిన్నీ, క్రీ. పూ. 10 000 ప్రాంతలలో మంచు యుగం సమాప్తం అయిన తర్వాత క్రమేపీ దీర్ఘవాతావరణంలో, అంటే క్లయిమేటులో, మార్పులు వచ్చేయనిన్నీ, నిజానికి క్రీ. పూ. 2 500 నాటికి ఆఫ్రికాలో సహారా ప్రాంతం ఎడారిగా మారడం మొదలయిందనిన్నీ, అదే కాల పరిధిలో మన దేశంలో కూడ వేదాలలో విశేషంగా వర్ణించబడ్డ సరస్వతి నది ఇంకి పోయి, ఎండ పోవడం వల్ల నీటి ఎద్దడ పెరిగిందనిన్నీ, అందుకనే మొహంజోధారో, హరప్పాల నాగరికత నశించిందనిన్నీ వీరి వాదం. అప్పుడు ఆర్యులు మన దేశం నుండే మధ్య ఆసియాకి తరలి వెళ్లేరన్నది ఈ రెండవ సిద్ధాంతం యొక్క సారాంశం. చెప్పొచ్చేది ఏమిటంటే, ఆవేశానికి తప్ప ఆలోచనకి అవకాశం ఇయ్యని ఈ విభిన్న దృక్పథాలకి మధ్య సంపూర్ణమయిన సమన్వయం కుదరడం లేదు.

నాకు తెలిసిన పద్ధతిలో ఈ విషయాన్ని టూకీగా విశ్లేషించి తద్వారా చదువరుల కుతూహలాన్ని రేకెత్తించాలనే అభిలాష తప్ప ఈ రెండింటిలోనూ ఒక సిద్ధాంతాన్ని బలపరచాలని కానీ, ఒక దానిని తూలనాడాలని కాని నా ఉద్దేశం కాదు. ఈ సమస్యని అనేక కోణాల ద్వారా పరిశీలించవచ్చు. స్థలాభావం వల్ల ప్రస్తుతానికి మొదటి కోణం అయిన జనాభాశాస్త్ర దృక్పథంతో పరిశీలిద్దాం.

## జనాభాశాస్త్ర దృక్పథం

ప్రజలెంతమంది పుడుతున్నారు, ఎంతమంది చచ్చిపోతున్నారు, ఎవరెవరు ఎక్కడెక్కడ నివశిస్తున్నారు, ఏయే పనులు చేస్తున్నారు, వగయిరా విషయాలని లెక్కించి విశ్లేషించే శాస్త్రాన్ని జనాభాశాస్త్రం అంటారు.

యుద్ధంలో పద్దెనిమిది అక్షౌణీలు పాల్గొన్నారని అనుమానానికి ఆస్కారం లేకుండా లెక్క చెప్పేరు వ్యాసులవారు. ఒకొక్క అక్షౌణీలో 21 870 రథాలు, 21 870 ఏనుగులు, 65 610 గుర్రాలు, 1 09 350 మంది కాలినడకని యుద్ధం చేసే సైనికులు అని లెక్క చెప్పేరు. రథానికి ఇద్దరేసి చొప్పున, ఏనుగుకి ఇద్దరేసి చొప్పున వేసుకొంటే, మొత్తం అక్షౌణీ ఒక్కంటికి 1 83 680 మంది మనుష్యులు కావాలి. ఇలాంటి అక్షౌణీలు పద్దెనిమిది కనుక మొత్తం యుద్ధం చేసిన వారి సంఖ్య 1 83, 680 x 18 = 33 06 240. ఈ ముప్ఫయి మూడు లక్షలకి పైగా ఉన్న వీళ్లందరికీ పరిచర్యలు చెయ్యడానికి వంటవాళ్లూ, చాకళ్లూ, మంగళ్లూ, గుర్రాలకీ, ఏనుగులకీ సంరక్షణ చెయ్యడానికి ఇంకా మనుష్యులు కావాలి కదా. యుద్ధంలో చచ్చి పోయిన వాళ్లని బయటకి తీసికెళ్లి దహన సంస్కారాలు చెయ్యాలి కదా. ఏదో మాయా శక్తి వచ్చి ఈ పని చేసిందనేవాళ్లు ఉన్నారు. ఈ విషయాలన్నిటితోటి ఏకభావం ఉన్నా లేకపోయినా, మన లెక్క సులభంగా జరగడానికి, భారత యుద్ధంలో మొత్తం నలభయి లక్షలు పాల్గొన్నారని ఉరమరగా అంచనా వేద్దాం. భారత యుద్ధం పూర్తయే సరికి, ఎవ్వరూ మిగల లేదన్నిన్నీ, దరిదాపుగా ఈ 18 అక్షౌణీల సైన్యం హతమార్చ బడ్డారనిన్నీ అంటారు. మన

మొదటి ప్రశ్న. దేశంలో ఎంత జనాభా ఉంటే నలభయి లక్షల సైన్యం యొక్క మరణాన్ని భరించ గలదు?

ఈ ప్రశ్నకి సమాధానం ఎలా చెప్పగలం? మన దగ్గర ఎంత డబ్బు ఉంటే పది రూపాయలు దానం చెయ్యగలం అని ప్రశ్నిస్తే ఎవ్వరు మాత్రం ఏమని చెప్పగలరు? ఈ రకం చిక్కు ప్రశ్నలు వచ్చి నప్పుడు ఒక చిటకా వాడవచ్చు. ఆదాయంలో పదో వంతు దానం చేసినా పెద్ద ఇబ్బంది అనిపించకూడదని క్రైస్తవ దేశాలలో ఎలా అనుకుంటారో అలాగే యుద్ధంలో జనాభాలో పది శాతం మరణించినా ఒక దేశం తట్టుకో కలదు అని ప్రతిపాదించి సమస్యని సుమారుగా పరిష్కరించ వచ్చు. (క్రీ. శ. 1 348 లో ప్లేగు వచ్చినప్పుడు యూరప్‌లోని కొన్ని ప్రాంతాలలో 75 శాతం ప్రజలు చచ్చిపోయారు, అయినా నెమ్మదిమీద ఆ దేశాలు తేరుకున్నాయి కదా. కాని యుద్ధంలో ఆడవాళ్ళు, పిల్లలు పాల్గొనరు కనుక ఎంత జన నష్టం వచ్చినా జనాభాలో 30 శాతం దాటి ప్రాణ నష్టం వాటిల్లిందంటే సంసయాత్మకంగానే ఉంటుంది.)

భారత యుద్ధాన్ని పోలిన యుద్ధం, మన అనుభవంలో చూసినది, రెండవ ప్రపంచ యుద్ధం. ఈ యుద్ధం జరిగే నాటికి ప్రపంచం జనాభా 250 కోట్లు అనిన్నీ, ఈ యుద్ధం వల్ల దరిదాపుగా 5 కోట్లకి పైగా ప్రాణ నష్టం కలిగిందనీ అంచనా వేసేరు. అంటే ప్రతి ఏభయి మందిలోనూ ఒకళ్ళు చచ్చి పోయారు. మరొక విధంగా చెప్పాలంటే ప్రపంచం జనాభాలో 2 శాతం యుద్ధానికి బలి అయ్యారు. దీనికే జన నష్టం విపరీతంగా జరిగి పోయిందని ఇప్పటికీ ఎంతగానో చింతించే వాళ్ళున్నారు.

భారత యుద్ధంలో కూడ 2 శాతం చచ్చి పోయారని అనుకుందాం. దేశం జనాభా 20 కోట్లు అయి ఉంటే, అందులో 2 శాతం 40 లక్షలు అవుతుంది. అంటే, దేశంలో 20 కోట్ల జనాభా ఉండ ఉంటే, వాళ్ళు 18 అక్షౌణీల సైన్యాన్ని యుద్ధంలోకి పంపి ఉంటే, భారత యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం అంత భారీగా జరిగి ఉండేదని ఊహించుకోవచ్చు. ఇది సాధ్యమేనా?

ఈ ప్రపంచం జనాభా ఇప్పుడు 500 కోట్ల చిల్లర మీద ఉంది. అప్పుడప్పుడు కొద్ది ఎగుడు దిగుళ్ళకి లోనయినా, అనాది నుండీ ఈ జనాభా, మొదట్లో నెమ్మదిగాను తర్వాత జోరుగాను, పెరుగుతూనే ఉంది. ఈ లెక్కని వెనక్కి జరుపుకుంటూ వెళితే, క్రీ. పూ. 12 వ శతాబ్దం నాటికి ఈ ప్రపంచం జనాభా 12 కోట్లు మించడానికి వీలు లేదని అంచనా వెయ్యవచ్చు. ఇప్పటిలాగే అప్పుడూ ప్రపంచంలో ప్రతి ఏడవ మనిషి భారతీయుడే అని అనుకుంటే, ఈ 12 కోట్ల లోనూ ఏడవ వంతు మన దేశంలో ఉన్నారనుకోవచ్చు. అంటే క్రీ. పూ. 12 వ శతాబ్దంలో భారతదేశం జనాభా సుమారుగా రెండు కోట్లు. ఇందులో నలభయి లక్షల మంది. అంటే నూరింట ఇరవై మంది, యుద్ధంలో చచ్చి పోయారంటే, నమ్మగలమా? రెండవ ప్రపంచ యుద్ధంలో నూరింట ఇద్దరు చచ్చి పోయారని చెప్పాను జ్ఞాపకం ఉందా?

నూరింట ఇరవై మంది అంటే దారుణంగా కనిపించినా పూర్తిగా ఊహకి అందని విషయం మాత్రం కాదు. రెండవ ప్రపంచ యుద్ధంలో మిగిలిన దేశాలతో పోల్చి చూస్తే జర్మనీ రష్యాలలో విపరీతమయిన ప్రాణ నష్టం జరిగింది. దరిదాపు నూరింట పది మంది చచ్చిపోయారని అంచనా వేసేరు. కనుక క్రీ. పూ. 12 వ శతాబ్దంలో భారత యుద్ధం జరిగి ఉంటే దాని వల్ల మన దేశానికి వచ్చిన ప్రాణ నష్టం వర్ణనాతీతం. కాని అలా జరగడానికి సావకాశమే లేదని తీర్మానించ లేము. అంత పెద్ద యుద్ధం మన దేశంలో జరుగుతూ ఉంటే మిగిలిన ప్రపంచం అంతా కిమ్మనకుండా ఊరుకుందా? మన గ్రంథాలలో తప్ప మరే దేశపు గ్రంథాలలోనూ, ఈ యుద్ధం ప్రస్తావన కనిపించదు. అదీ ఆశ్చర్యకరం అయిన విషయం.

ఇప్పుడు భారత యుద్ధం క్రీ. పూ. 3 138 లో జరిగిందని అనుకుందాం. అప్పుడు ప్రపంచంలో ఎంతమంది ప్రజలు నివశించేవారో అంచనా వెయ్యడం కొంచెం కష్టతరం. కాదనను. వ్రతం చెడ్డా ఫలం దక్కాలి కనుక ఏదో మనకి చేతనయిన విధంగా అరచేతిలో లెక్క వేద్దాం. క్రీ. పూ.10 000 క 8 000 కి మధ్య మంచు యుగం అంతం అయిందనిన్నీ, క్రీ. పూ. 7 000 నాటికి మానవుడు పురాతన రాతియుగం నుండ బయట పడ్డాడనీ, అప్పటికి ప్రపంచ వ్యాప్తంగా దరిదాపు ఒక కోటి మంది మనుష్యులు ఉండొచ్చనీ అభిజ్ఞలలో ఒక అంచనా ఉంది. ఈ జనాభా క్రీ. పూ. 3 000 నాటికి రెండు కోట్లకి, క్రీ. పూ. 2 000 నాటికి పది కోట్లకి మించదని అంటారు. కనుక క్రీ. పూ. 3 138 లో ప్రపంచంలో రెండు కోట్లు ఉన్నారనుకుందాం.

ఇందాకటి లాగే ప్రతీ ఏడవ మనిషి మన దేశంలో నివశిస్తూ ఉండ ఉంటే, క్రీ. పూ. 3 138 లో మన దేశపు జనాభా 30 లక్షలు. పద్ధెనిమిది అక్షౌణీలు అంటే 40 లక్షలు. దేశంలోని ప్రజల కంటె సైన్యం ఎక్కువా? అసంభవం.

మనకి అంతకీ ప్రాణం ఒప్పకపోతే పైన వేసిన అంచనాలని కొద్దికొద్దిగా, బద్ధింపు పద్ధతిలో సవరిస్తూ పోవచ్చు. కనుక క్రీ. పూ. 3 138 లో మన దేశపు జనాభా 40 లక్షలు అనుకుందాం. అప్పుడు దేశంలో ఉన్న ప్రజలందరూ ఇలా యుద్ధంలో పాల్గొనడం, తద్వారా చచ్చి పోవడం కూడా అసంభవమే, ఎంత పెద్ద యుద్ధం అయినా. పోనీ జనాభా 60 లక్షలు అయితే, అందులో 30 లక్షలే మగవారయితే, 40 లక్షలు చచ్చిపోయారని ఎలా అనుకోగలం? ఈ బాణిలో ఆలోచించి చూస్తే క్రీ. పూ. 3 138 లో 18 అక్షౌణీల సైన్యంతో యుద్ధం జరగడానికి సావకాశాలు అంతగా కనిపించడం లేదు.

ఇదే విషయాన్ని మరొక విధంగా వ్యాఖ్యానించి చూద్దాం. మన దేశం మరొక దేశంతో యుద్ధం చేస్తూన్నప్పుడు మనం అంతా కత్తి పట్టుకున్నా పట్టుకోక పోయినా యుద్ధంలో పాల్గొన్న వాళ్లమే కదా. వ్యాసులవారు ఆ దృష్టితో దేశంలోని జనాభాని పద్ధెనిమిది అక్షౌణీలు అని అన్నారేమో. అప్పుడు ఈ నలభయి లక్షలలో పది శాతం నిజంగా యుద్ధరంగంలోకి దూకి వీర స్వర్గం అలంకరించేరని అనుకుంటే 4 00,000 మంది మరణించేరన్న మాట. అప్పుడు అది నిజంగా నమ్మతగ్గ మహాయుద్ధం. లేదా, రెండవ ప్రపంచ యుద్ధంలోలా రెండు శాతం మాత్రమే చచ్చిపోయి ఉంటే, 80, 000 మంది మరణించి

ఉండే వారన్న మాట. ఇది ఇంకా నమ్మడానికి వీలుగా ఉన్న సంఖ్య. కనుక ఎవరో, ఎక్కడో అక్షౌణి అంటే తప్పు లెక్క ఇచ్చి ఉంటారని నా అనుమానం. లేదా, వ్యాసులవారు దేశవ్యాప్తంగా అందరూ పాల్గొన్నారని చెప్పడానికి దేశంలో జనాభా అంతటినీ నలభయి లక్షలని ఊహించి ఇలా లెక్క చెప్పి ఉంటారు.

సాధక బాధకాలని చర్చిస్తానన్నాను కాని తీర్మానిస్తానని అనలేదు కదా. కాని వ్యాసాన్ని ముగించే లోగా, ఒక అభిప్రాయాన్ని వెల్లడ చేస్తాను. భారత యుద్ధం క్రీ. పూ. 3 138 లో జరగిందని వాదించ దలుచుకుంటే, అక్షౌణి యొక్క పరిమాణాన్ని తగ్గించడానికి ఒప్పుకోవాలి. లేదా, ప్రపంచంలో ఉన్న ప్రజలంతా భారత యుద్ధంలో పాల్గొన్నారని ప్రతిపాదించాలి. ఈ రెండవ ప్రతిపాదన కంటె, అక్షౌణిలో ఉన్న మనుష్యులని తగ్గించడమే ఉచితమని నా భావన. లేదా, భారత యుద్ధం క్రీ. పూ. 3 138 లో జరగ లేదు, ఆతర్వాత ఏ క్రీ. పూ. 1 200 ల ప్రాంతాలలోనో జరిగిందని ఒప్పేసుకోవాలి. కవికి అతిశయోక్తిని వాడే హక్కు జన్మహక్కు అని మనందరికి తెలుసు. వాల్మీకి, వ్యాసుడు అకారణంగా అతిశయోక్తులు రాయరు అనే వారిని నేనడగే ప్రశ్న ఒక్కటే. మరయితే వాల్మీకి చెప్పిన మహపుష్పం సంగతేమిటి? అవ్వా కావాలి బువ్వా కావాలి అని మంకు పట్టుతో కూర్చుంటే ఈ ప్రశ్నలకి సమాధానాలు దొరకవు. ఎక్కడో ఒకచోట మన పట్టు సడలించడానికి ఒప్పుకోవాలి. అప్పటికీ భారత గాథ క్రీ. పూ. 3 138 కి ముందు జరిగిందని ఢంకా భజాయించి చెప్పలేము కాని, ఆ సిద్ధాంతం యొక్క పునాదిని కొంచెం దిట్ట పరచిన వాళ్లం అవుతాం.

ఈ కాల నిర్ణయ చర్చకీ, వ్యాసమునీంద్రుని దైవత్వానికీ ఏమీ సంబంధం లేదు. "మునీనామప్యహం వ్యాస" అంటే "మునీంద్రులలో నేను వ్యాసుడిని" అని కృష్ణుడే అన్నాడు. వ్యాసోచ్ఛిష్టం జగత్ స్సర్వం.

## పురాతన మానవ చరిత్రలో కొన్ని మైలు రాళ్లు

క్రీ. పూ. సుమారు 2 500 000. ఆదిమ మానవుడి అవతరణ.

క్రీ. పూ. సు. 5 00 000. పురాతన రాతియుగం ప్రారంభం. మానవుడు రాతితో పనిముట్లు చెయ్యడం, నిప్పు చేయడం నేర్చుకున్నాడు. జావా మనిషి బతికిన కాలం.

క్రీ. పూ. సు. 1 00 000. నియాండ్రథాల్ మనిషి బతికిన కాలం. ఈ రకం మానవుడు మన దేశం అంతా ఆక్రమించేడు. దేశంలో కొన్ని వేల మంది మాత్రం ఉండి ఉంటారు.

క్రీ. పూ. సు. 10 000. పురాతన రాతియుగం ముగిసింది. మంచు యుగం కూడ పూర్తి అయింది. కొత్త రాతియుగం మొదలు. ఈ పాటికి అధునాతన మానవుడు అవతరించేసేడు.

క్రీ. పూ. 7000- 5 000. కొత్త రాతియుగం పూర్తి అయింది. ఇప్పటికి మానవుడు చక్రాలు చెయ్యడం, వ్యవసాయం చెయ్యడం, పల్లెటూళ్లలో నివశించడం నేర్చేసుకున్నాడు. ప్రపంచం జనాభా ఒక కోటి కూడా ఉండదని అంచనా.

క్రీ. పూ. సు. 3 500. ఈ రోజుల్లో మానవుడు రాసిన రాతల అవశేషాలు దొరుకుతున్నాయి. ఇప్పటి నుండి మానవ చరిత్రని నిర్మించడానికి ఆధారాలు లభ్యమవుతున్నాయి.

క్రీ. పూ. సు. 3 200. ఈజిప్టులో మొదటి ఫేరో రాజ్యం ఏలిక.

క్రీ. పూ. సు. 3100. వ్యాసుడు వేదాలని నాలిగింటిగా విభజించి రాసేడని మనవాళ్లు అంటారు.

క్రీ. పూ. 3 138. భారత యుద్ధం జరిగిందని మనవాళ్లు అంటారు. ప్రపంచం జనాభా సుమారుగా రెండు కోట్లు అనుకుందాం. మన దేశం జనాభా 30 లక్షలు అని అంచనా.

క్రీ. పూ. 3 105. కలియుగారంభం అని మనవాళ్లు అంటారు.

క్రీ. పూ. సు. 3 100. వ్యాసుడు భారతాన్ని రాసేడని అంటారు.

క్రీ. పూ. సు. 3 000. కృష్ణ యజుర్వేదం రచన క్రీ. పూ. 4200 నుండి క్రీ. పూ. 2050 లకి మధ్య ఎప్పుడో జరిగిందనడానికి ఖగోళ శాస్త్రపరమయిన ఆధారం ఒకటి ఉంది.

క్రీ. పూ. సు. 2 700. పిరమిడ్ల కట్టడం. చైనాలో పట్టు తయారు చెయ్యడం నేర్చుకున్నారు.

క్రీ. పూ. సు. 2 500. మొహంజోదారో, హరప్పాలలో నగరాలు వెలిసేయి. సహారా ఎడారిగా మారడం మొదలయింది. ఇదే సమయంలో సరస్వతీ నది కూడ ఇంకి పోయి, రాజస్థాన్‌లో కూడ ఎడారి మొదలయి ఉండాలి.

క్రీ. పూ. సు. 2 000. ఆర్యులు మధ్య ఆసియా నుండి ఇండియాకి వచ్చేరని పాశ్చాత్యులు అంటారు. మన దేశం నుండే మధ్య ఆసియా వెళ్లుంటారని మనవాళ్లు అంటారు. ప్రపంచం జనాభా పది కోట్లు అని అంచనా ఉంది.

క్రీ. పూ. సు. 1 500. అన్నిటికంటె పాతదయిన ఋగ్వేదం రాయబడిందని పాశ్చాత్యులు అంటారు.

క్రీ. పూ. సు. 1 200. హెలెన్ అఫ్ ట్రాయ్ ఉదంతం జరిగింది. ప్రపంచం జనాభా 12 కోట్లు. ఇందులో మన దేశం వాటా 2 కోట్లు అని అంచనా. ఈ రోజులలోనే భారత యుద్ధం జరిగిందని పాశ్చాత్యులు అంటారు.

క్రీ. పూ. సు. 800. హెలెన్ అఫ్ ట్రాయ్ ఉదంతాన్ని హోమర్ ఇలియడ్‌లో రాయడం జరిగింది.

క్రీ. పూ. సు. 583. గౌతమ బుద్ధుడు. మహావీరుడు. చైనాలో కన్‌ఫూసియస్. గ్రీసులో పైథాగరోస్.


క్రీ. పూ. సు. 400. జీసస్ క్రైస్తు ఈ కాలం వాడనడానికి ఆధారాలు ఉన్నాయి.

క్రీ. పూ. సు. 320- 270. అలెగ్జాండర్, మౌర్య చంద్రగుప్తుడు, అశోకుడు

క్రీ. పూ. సు. 200 పాశ్చాత్యుల సిద్ధాంతం ప్రకారం వాగ్రూపంలో గురుశిష్య పరంపరగా వచ్చిన భారత గాథ గ్రంథస్తం అవడం మొదలయింది. చిలవలు పలవలతో పూర్తయి మహాభారతంగా మారే సరికి మరొక 400 సంవత్సరాలు పట్టింది.

క్రీ. శ. 1. ప్రపంచం జనాభా 14 కోట్లు అని అంచనా ఉంది.

క్రీ. శ. 1000. ప్రపంచం జనాభా 28 కోట్లు అని అంచనా ఉంది.


వంటింటి కుందేలు
రాగతి పండరి
ఎవరు నువ్వు?
మా ఆయన నన్ను వదిలేసి వెళ్ళిపోయాడు.... ఇద్దరు చిన్న పిల్లలు - నాకు పని లేక పస్తులుంటున్నాం!
అయితే
మీ ఇంట్లో వంటమనిషి కావాలని తెలిసి ఆశతో వచ్చానమ్మా!
చక్కగా వండి వార్చగలను కాయగూరలు కంటికింపుగా...
మాంసం కూరలు మనసుకు నచ్చేలా....
చేపల కూర దగ్గర్నుంచి చెట్నీల వరకూ...
ఆవకాయ దగ్గర్నుంచి అరిసెల వరకూ.....
మినపట్లు దగ్గర్నుంచి మిఠాయిల బారు వరకూ
ఇంక చాలు ఆపు!!
వండగలనమ్మా!
ఈనాడు స్త్రీ అన్ని రంగాలలోనూ ముందంజ వేస్తుంటే - నీకింకా వంటింటి కుందేలుగానే ఉండాలని వుందా ఛీ ఛీ సిగ్గులేదూ........
నేను మాత్రం అందుకు చస్తే ఒప్పుకోను - మా ఇంట్లో వంటపని ఆడాళ్ళకు ఇవ్వను - నువ్వెళ్ళి వేరే ఏదన్నా పని చూసుకో ఫో!!

## ఉద్వేగాలు

విన్నకోట రవిశంకర్
హైదరాబాద్

సెంటులో ముంచినా
కన్నీటిలో ముంచినా
కాలం జేబురుమాలుని మనం
కడదాకా పిండాలనే చూస్తాం
మన ఆనందాన్ని ఫొటోలో ఫ్రీజ్ చెయ్యాలని
ఒక కన్నీటిబొట్టు మొనమీద నిలబడి
జీవితాంతం తపస్సు చెయ్యాలని ఆలోచిస్తాం.

కలయికలెప్పటికీ ముగిసి పోకూడదని,
అలకలు తుది శ్వాసదాకా మరచిపోకూడదని
మనస్సాక్షిగా ఒట్లు పెట్టుకుందాం.

కాని, జీవితం వీటన్నింటిని అతి తేలిగ్గా మాయంచేస్తుంది
ఒక మరపు తాటికి కట్టి,
గత అనుభవాల్నించి దూరంగా మనల్ని లాక్కొని
పోతుంది.

ఒలికిన మన ఆనందవిషాదాల్ని
తలనిండా మోసిన పువ్వుల్లాగా
అప్పటి ఉద్వేగాల్నికూడా త్వరలోనే వాడిపోనిస్తుంది.

కళ్ళలో వెలిగిన కాంతి దీపం
ఎంతకాదనుకున్నా మసక బారుతుంది.
తలపై ధరించిన ముళ్ళకిరీటం
ఒకగులాబీ కొమ్మగా మారిపోతుంది.

తప్పని సరిగా ఎదురయ్యే
ఈ తాత్కాలిక విడిది ప్రదేశాల్ని
విడవకుంటే – ముందుకు సాగేదెలా?

## అజ్ఞాతం

డొక్కా రామభద్రరావు
అట్లాంటా, జార్జియా

అసహాయత చెలిమిలో అజ్ఞాతవాసం
ఆప్తులనెడబాసిన ఆంధ్రుల అమెరికావాసం
అంతరంగం చుట్టూ అసంతృప్తివలయం
అహర్నిశలూ తరగని అశాంతికి నిలయం

ఆత్మవంచన పంచన అగ్నికిరీటం
ఆత్మీయతకంచున రగిలే ఆర్తి, అనలం
ఆరడిగాలకి కదిలే అలసటు మేఘం
ఆకలి సెగలో కదిలే ఆశాస్వేదం

అన్యోన్యత తరందాటిన ఆఖరికెరటం
అన్యులచెరలో వాడిన మమతా కుసుమం
అనాసక్తత ఒడిలో అశ్రుకంకణం
ఆవృత గత చింతనలో ఆత్మసన్యాసం

నడమంత్రపు సిరియిది –
మూన్నాళ్ళ యశస్సు
దినదినగండం –
నూరేళ్ళాయుష్షు
మాతృభూమి(మూర్తి) తలుపు చాలు –
మహోజ్జ్వల ఉషస్సు
మరో జన్మకొరకు చేయి –
మళ్ళీ మళ్ళీ తపస్సు!

(మాతృ భూమి (మూర్తి)ని వదలి,
మరోదేశంలో "మసలు"తున్న
ఆంధ్రుల అంతరంగాలలోకి తొంగిచూస్తూ,
ఆయా పరాధీన జీవితాలలోకి
పరకాయప్రవేశం చేసే ప్రయత్నంలో
నాకు తట్టిన ఆలోచనలివి.)

## MOTHER THROUGH THE GENERATIONS

**- Murty P. Bhavaraju**
**Parsippany, NJ**

"Mother is no more", the telephone call from India said it all. Whenever I think of this incident, I remember vividly my quick visit to India to perform the ceremonies and the grief I went through with my family, friends, and relatives. Almost ten "Mother's Days" passed since then. Today, I am not sad anymore. In fact my thoughts of my mother are very positive and reassuring.

We grew up without a special day to remember mother. Like at any other times and at any other places as children, we depended a great deal on our mother for support. It was she who helped to boost our egos through encouraging words and often exaggerated responses to our achievements whether they were minor or major.

I am writing this to bring out a changing perspective of 'mother'. First, I had to bring to your attention my "older generation" mother. She was no more educated than up to an elementary grade level, and could not speak English. But as the mother of eight children and wife of a distinguished professor, she managed the family for 50 years taking charge of the 'home department'. Things ran smoothly ... schools, weddings, delivery of grandchildren, and needs and care for all, including relatives and friends. All these happened without fuss, while my father devoted most of his time to his professional activities. There were some critical decisions he had to help making as they were not in my mother's job description. Perhaps he now thinks that he could have participated a little more in the daily matters of life.

We had to live for three years with my grandparents when my father was away in UK. My grandmother essentially took care of her and our families, and other grandchildren, with a total of thirteen. With such a large number, there was never a problem to handle a few more ad hoc guests, so they were always present. My grandfather, a busy medical practitioner with many literary interests and an active social life, knew no more than where the kitchen and bathroom were, when it came to home affairs.

In the family circle, we also had some unfortunate women who lost their husbands at young ages and devoted their entire life to single handedly care for children and grandchildren. This they did with a society around them that looked down upon them instead of helping them.

These older generation mothers simply accepted the responsibility of home management as their's and did not feel any conflicts. Nobody challenged them as to why they did not include a career and leisure time in their life goals.

Coming to today's mother's role, there are similarities and significant differences. The modern mother has a degree, and can usually communicate on business and political matters with men on an equal basis (even though some might still enjoy discussing sarees and jewelry with other women). Some mothers did not start work until their children were well into school, so their husbands got more time to devote to their professions and the children definitely received more attention. Psychologists are still trying to figure out the relationship between the mental health of children and mothers' careers. I don't know about the mental health of children, but things run very smoothly if one parent need not work until the children are 10+ years old. Several mothers of my generation have chosen this option, and eventually joined the work force later to gain the prestige and satisfaction of a career woman, whether there is a need for the additional income or not to run the family. Of course, some women chose work to utilize their hard earned qualifications to contribute to society even with young children.

Younger couples and our next generation seem to head towards a more complex life environment. My daughters would probably work all their lives. Their children will grow up with babysitters, maids, or if they are lucky, with some help from the grandmother (sorry for not mentioning the grandfather). A positive aspect is that the husbands of this generation certainly help their wives more in raising the children than those of our generation. The mothers of the next generation would probably be as concerned about their careers as their husbands are. They would have to bring work home, and go on business trips. Conflicts may arise sometimes, when the children lose in the priorities, even if mom did not intend it to be that way.

I sympathize with the future mothers for the conflicts they would have to resolve, and admire them for the challenges they would have to face. Would the situation be disastrous? Some might say so. But somehow I am confident that they will manage and most children will turn out fine. I predict that advanced communications including videophone, and flexible work hours, including working from home often (tele-commuting) would ease the physical impacts on the mother-child relationship.

But then there are concerns about the psychological impacts on children. I believe that the formula to take care of these concerns is always the same in all generations. It is simply teaching the children the good values of life. Not only teaching, but it is also 'modeling' the right behaviors. These are the values which are common to all races and religions. They provide the foundation for children to grow and stand on their own to lead a fruitful life. Then the society need not blame the mother with young children for working.

***** HAPPY MOTHER'S DAY! *****

## ON MOTHER (IN-LAW)

**- Rajita Bhavaraju Chennapragada**
**Parsippany, NJ**

In conjunction with this Mother's Day, I am writing this piece in honor of my second mother. Don't get me wrong, I appreciate my own mother dearly, but I felt this time my mother-in-law deserved some credit. Yes, this may sound like a non-traditional dedication, but hear me out.

For those of you who don't know my marital background, here it is briefly. I was born and raised in the United States, and by my mid-teens, avowed to marrying whomever I chose, even if that meant not marrying an Indian. So without getting into sordid details, I met and married a man from of all places, Visakhapatnam, India. As most newlyweds in India, my husband and I spent our first few months of marriage living with his parents.

I am not sure what you, the reader, is thinking now, but perhaps I can fathom a guess; how can a female brought up in American society, live with her in-laws? After all, we have all heard about the tortuous anxiety inflicted upon new daughter in-laws by the mother-in-laws of India. I figured out this revelation based upon the warnings I got from friends and family prior to marriage and the questions I received after the wedding. The inquiries ranged from, "How is your mother-in-law?" and "Does your mother-in-law make you cook and clean all day long?" to "Was your mother-in-law satisfied with the gifts that you brought?". All this based on so-called common experiences.

I would not be honest if I did not admit that I was somewhat scared upon stepping into my in-laws home after the wedding. My father-in-law and I have always had an easy rapport; but what about me and mother-in-law? We had nothing in common! I was hesitant to speak in Telugu and she in English. She was a culinary expert who could keep a domicile in tip-top shape, while I just came out of student life and could not even operate a pressure cooker properly. If she had won a small fortune, she would pamper herself with fine gold jewelry while I would buy myself a motorcycle. All considering, this sounds like room for disaster, right?

It is odd how two people from completely different worlds could complement each other so well. I suppose it is because my mother-in-law and I both had one common bond - her son and my husband. That's enough to drive a wedge between two people or bring them closer together. We preferred the latter.

My mother-in-law taught me a lot. Oh, it wasn't just cooking and speaking in Telugu. She taught me culture. My mother-in-law never allowed me to go by without an explanation when a puzzled look crossed my face due to some custom I observed beyond my knowledge. She also showed me how to care for a family. As an 'outsider,' I appreciated her daily sacrifices and toil, which perhaps her own family took for granted. Moreover, she did something for me which no Indian mother-in-law is expected to do - she treated me like her own daughter.

Now I am in America, back to my old lifestyle. But perhaps I am a bit wiser. My mother-in-law told me about a life that I never really understood; that is, the traditional life of an Indian mother and wife. Mind you, she told me about it, but she did not impose it upon me. I am still the same Indo-American, but with a touch more heritage in me than before.


I miss my mother-in-law's anecdotes, eager questions regarding my own life and thought-provoking discussions. Perhaps, as I move on to the next phase of my life, I will even further understand all this stereotypical, misunderstood role model has taught me.

HAPPY MOTHER'S DAY, ATHAYYA!

## MOTHER

How can I ever forget You
It looks so fresh Your memories
Your love and affections
Your kind thoughts and soft words
How can I ever forget You?
It just is here- with me so fresh
Your quick witted personality to refresh
Your beautiful looks and humility
Your serviceable nature and divinity
How can I ever forget You?
It lives in me eternal-
Tears are in my eyes with Your soft touch
Heart is full of joy with tender love so rich,
Honored and grateful- born to You- a pure soul
To day, each day past-present-times please allow
As long as I live I wish to live in Your love
How can I ever forget You?
Mothers are sweet, soft, saintly who give
Their touch and words are so lovely as they forgive
Selfless and effortless they serve children all equally
Oh ! Mother, let me reach such high goals gladly.

-- Mrs. T.S. Lakshmi Mohan
Bombay, India



# మాతృదేవోభవ

కె. సరోజ, Toronto, Canada

ఉదయం ఏడుగంటల సమయం. వేసవి ప్రారంభచిన్నాంగా చెట్లూ, గడ్డీ హరిత వర్ణం దాల్చుతున్నాయి. గాయిత్రి ఇంట్లోని డైనింగ్‌హాల్లో ఒక పక్కగా వున్న కుండీలలోని చెట్లు ఐదు అడుగుల ఎనిమిది అంగుళాల గాయిత్రికంటే ఎత్తుగా పెరిగివున్నాయి. మరొకప్రక్కగా పంజరంలోని జంట చిలకలు కిలకిలమంటూ మేడమీద నిద్ర పోతున్న గాయిత్రికి మేలుకొలుపు పాడి...ఆమె లేచి క్రిందికి రాగానే...' గాయిత్రి అక్కా, శుభోదయం' అని ముద్దు ముద్దుగా పలికాయి. వాటిని దగ్గరకు తీసుకుని ముద్దాడింది. గాయిత్రి కాలకృత్యాలు తీర్చుకునివచ్చేసరికి, ఆమె తల్లి సుమతీదేవి టేబిల్ మీద బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగావుంచింది. మల్లెకంటే తెల్లగావున్న వేడివేడి ఇడ్లీలు—కారప్పొడీ—నెయ్యి—కొబ్బరి చట్నీ ఎంతో నోరూరుస్తున్నాయి.

'సుధాకర్, రండి త్వరగా. ఇడ్లీ చల్లారిపోతోంది' భర్తని కేకేసింది గాయిత్రి. కూతురికీ, అల్లుడికీ కొసరికొసరి వడ్డించింది సుమతి. ఆమె ప్రతిరోజూ అట్లాగే వడ్డిస్తుంటుంది. అల్పాహారం ముగించాక తల్లికి పాదాభి వందనం చేసి...భర్తతోకలిసి ఆఫీసుకు బయల్దేరింది గాయిత్రి.

ఎనిమిది గంటలకు గాయిత్రి తొమ్మిదేళ్ళ కొడుకు వినయ్ వదన్, ఏడేళ్ల కూతురు నవోదయా నిద్రలేచి...అమ్మమ్మ అందిచ్చిన బ్రష్‌తో పళ్ళు తోముకున్నారు. చకచకా స్నానాలుచేయించి, వాళ్ళకు ప్రత్యేకంగా బ్రెడ్ టోస్ట్‌చేసి...తినిపించి, పాలు త్రాగించింది సుమతి. ఇంతలో స్కూల్ బస్ వచ్చి ఇంటిముందాగింది. వాళ్ళిద్దర్నీ బస్ ఎక్కించి...బైచెప్పి తిరిగి లోపలికి వచ్చింది. రెండు సింకులనిండా నిండిపోయిన అంట్లగిన్నెలు మాకు విముక్తి కల్గించవమ్మా సతీసుమతీ! అని ఆహ్వానిస్తున్నాయి. ఒక్కసారి నన్నుపయోగించమ్మా అంటూ వ్యాక్యూమ్‌క్లీనర్ అర్థిస్తోంది. 'మహాసాధ్వీ', ఇనుపగుగ్గిళ్ళు వండనక్కర్లేదు కానీ మమ్మల్ని కాస్త కనిపెట్టుండు అన్నట్లు జంటగా కిలకిలమంటూ రెక్కలు ఝాడిస్తున్నాయి చిలకలు. ఆ మాతృహృదయం పక్షుల వైపే మొగ్గింది.

'రండర్రా రామూ, కామూ' అంటూ పంజరం తలుపు కొద్దిగాతెరిచి...ప్రేమగా వాటి తల నిమిరి వాటికి ఆహారం అందించింది. ఆ స్పర్శకు ఏదో దివ్యానుభూతిని పొందుతూ, మాతృత్వంలోని మమకారాన్ని చవిచూస్తూ...మౌనంగా వుండిపోయాయి రామూ,కామూ. కన్నతల్లిలాగే వాటికి ప్రేమానుభూతిని అందించి, ముద్దాడి, తప్పదమ్మా మీకీ ' పంజరం' ఈ జన్మలో మీరూ నా పిల్లలే అంది.

ఇట్లా చిలకల్ని బంధిస్తే, మరుజన్మలో కారాగారంలో బంధింపబడతారని పెద్దలంటుండేవారు. ఏమో! వచ్చేజన్మ సంగతికదా! తనలాంటి సర్వసామాన్య వ్యక్తికి మానవజన్మ వచ్చేనా! వచ్చేనేమో...పూర్వజన్మవాసన వుంటుందా! ఏమిటో అర్థంలేని ఆలోచనలు. తనలో తనే నవ్వుకుంది సుమతి.

తిరిగి తన గృహంకాని గృహం అయిన కూతురి గృహనిర్వహణ విధిలో పడిపోయింది.

చిలకలు రెండూ 'అమ్మ..అమ్మ' అంటూ మరొక సారి రెక్కలు టపటప కొట్టుకుని తమకేదో అర్థంఅయినట్లు మౌనందాల్చాయి.

* * * * * * * * * * * *

సుమతి గుంటూరుజిల్లాలోని ఓ పల్లెటూర్లో సామాన్యకుటుంబీకులైన నరసయ్యా— సీతమ్మల ద్వితీయసంతానం. పెద్దకూతురు సావిత్రికి పదేళ్ళకే వివాహం చేయటం, పదమూడేళ్ళకే ఆమె భర్తకు గుండె ఆగిపోవటం, సావిత్రికి వైధవ్యం ప్రాప్తించటం జరిగిపోయాయి.

'ఇదెక్కడి ప్రారబ్దమే సావిత్రీ! యమధర్మరాజుతో పోరాడి తన భర్తని బ్రతికించుకున్న మహాసాధ్విపేరు పెట్టుకుంటే...నీరాతిలా రగులుకు పోయిందేమే' అంటూ కన్నీరుమున్నీరుగా ఏడ్చేవారు సీతమ్మ నరసయ్యలు. ఆ సంఘటనతో కాస్త తెలివితెచ్చుకుని, సుమతిని ఎస్.ఎస్.ఎల్.సి వరకూ చదివించి, అన్ని విధాల అనుకూలుడనుకున్న గణపతిరావ్‌తో ఆమెపెళ్ళి జరిపించారు.

నరసయ్య తెలుగు పండితుడూ, పౌరోహితుడూ కూడాను. సీతమ్మకు దైవ చింతన, ఆచార వ్యవహారాలూ, సంస్కృతీ సంప్రదాయాల పట్ల వల్లమాలిన అభిమానంవుంది కానీ— చాదస్తం మటుకు లేదు.

వారి లక్షణాలేవి సావిత్రికి పట్టుబడలేదు కానీ సుమతికి మాత్రం తల్లిదండ్రుల రూపురేఖలూ, గుణగణాలే కాక వారి పద్ధతులు కూడా బాగా అలవడ్డాయి. ఒక్కమాటలో చెప్పాలంటే వారి ప్రతిరూపమే ఆమె.

కాలం రెండువసంతాలను వెనక్కు నెట్టింది.

సుమతికి గాయిత్రి పుట్టింది. గణపతిరావ్ చేస్తున్న బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి...పోగాలము దాపురించినవారు హితుల మాట వినరు అన్న మిత్రలాభ సూక్తిని నిజం చేస్తూ...మద్రాసువెళ్ళి సినీపరిశ్రమ ప్రారంభించాడు. అతను తీసిన సినిమా 'మంచు మందారం' మంచులా కరిగిపోయి, మందారంలో వాడిపోయింది. ఆంధ్రదేశంలో ఏ ఒక్క థియేటర్‌లోనూ ఒక్కరోజుకి మించి ఆడలేదు. తీరని ధననష్టం కల్గి, అల్లరిపాలై...అప్పుల పాలయ్యాడు.

సుమతి అతిసహనంతో, టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి, ఉద్యోగం చేస్తూ...ఎలాగో కుటుంబపోషణ చేయసాగింది. కానీ, లక్షల అప్పుల్లో మునిగిన గణపతి, బాకీదారుల వత్తిడికి తట్టుకోలేకపోయాడు. అతని ఆరోగ్యం రోజు రోజుకీ దిగజారి పోసాగింది.

విధి మరోసారి వారిని వెక్కిరించటమే కాదు, వారి పట్ల వక్రించింది. క్రూరంగా చెలగాటమాడింది. ఓరోజు మధ్యాహ్నం కాఫీ త్రాగుతుండగా హఠాత్తుగా గుండెపోటు వచ్చి ఆఖరిశ్వాస వదిలాడు గణపతి.

భర్త గతించిన దుఃఖంకంటే అప్పులవాళ్ళ బాధ అధికమైంది సుమతికి. ఆమె తల్లితండ్రులకు ఇది మరీ భరించరాని వేదనగా తయారైంది. ఏం చేయాలో పాలు పోలేదు. చివరికి అందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

సుమతిదగ్గరా, సీతమ్మదగ్గరావున్న బంగారం మంగళసూత్రాలతో సహా అమ్మటం జరిగింది. సీతమ్మ మెడలో పసుపుకొమ్ము ధరించింది. నరసయ్య ఇంటిని కూడా అమ్మాడు. సావిత్రికి అత్తవారింటి నుండి సంక్రమించిన కొద్ది బంగారం, నాలుగెకరాల భూమి కూడా అమ్మి కొంతవరకూ ఋణవిముక్తులయ్యారు. కొందరు ఋణదాతలు 'పాపం ఆడకూతురువి' అంటూ జాలిపడి కొంతకాలం ఆగుతాం అని భరోసా యివ్వటంతో కొండంత భారం దిగినట్లు ఊపిరిపీల్చుకుంది సుమతి. అందరూ కలసి ఒక చిన్న ఇంట్లో కాపురముంటున్నారు. సీతమ్మ పెళ్ళి వంటలకి కుదిరింది. నరసయ్య యధాప్రకారం పౌరోహిత్యం, సుమతి ఉద్యోగం చేస్తున్న స్కూల్లోనే ఆయాగా చేరి రాత్రి పూట అక్కడ ఒకరికి వంటచేసి పెట్టి, ఇంటికి వచ్చాక మెట్రిక్ పరీక్షకి చదువుకుండేది సావిత్రి.

కాలం పదిహేడు గ్రీష్మాలను వెనక్కుత్రోసి పద్దెనిమిదవ గ్రీష్మంలో అడుగు పెట్టింది. నరసయ్య కాలంచేశాడు. సీతమ్మ దానికి ఎంతో సమీపంలో వుంది. సావిత్రి కూడా మెట్రిక్ పాసయ్యాక సెకండరీగ్రేడ్ ట్రైనింగ్ అయి ఎలిమెంటరీ స్కూల్లో ఉద్యోగం సంపాదించింది. ఒక్కొక్క పువ్వు గుచ్చితే కానీ మాలకాదు కదా! వారందరూ కలసిగుచ్చిన పూలమాలే ఈనాటి వారి విశాలమైన డాబా కూడాను. ఇప్పుడు అసమానతలు లేవు. ఆర్థిక బాధలూ లేవు. భర్త గణపతిరావ్ మరణానికి సంబంధించిన గాయం కూడా చాలా వరకూ మానిపోయింది. సుమతిలో హుందాతనం, వయస్సుకు తగినట్లు పట్టిన కొద్దిమార్పులూ ఆమెను చూడగానే గౌరవనీయురాలనే భావం ఇట్టే కలుగుతుందెవరికైనా. నిండా నలభైయ్యేళ్ళులేని సుమతిని పెళ్ళాడుతామనీ, గాయిత్రిని తమ కుమార్తెగా స్వీకరిస్తామనీ వీరేశలింగంగారి బోధలవల్ల...ఆటు తరువాత కన్యాశుల్క ప్రభావంవల్ల సంస్కరింప

బడిన వంశోద్ధారకులు కొందరు ముందడుగు వేసి రావటం చూసిన సుమతి మనదేశంలో 'మార్పు' వస్తోందని అమితంగా సంతోషించింది.

తాను మాత్రం వివాహానికి సుముఖంగా లేనని తెల్పి, వారిలో ఎవరికైనా అభ్యంతరం లేకపోతే తనకంటే మూడేళ్ళు పెద్దదైన సావిత్రిని పెళ్ళాడ వచ్చునని చెప్పింది. అందులో సుబ్బారావ్ అనే వ్యక్తి ముందుకువచ్చాడు. అతను తాలూకాఫీసులో గుమాస్తా. సావిత్రి మొదట అభ్యంతరపెట్టినా తరువాత అంగీకరించింది. ఆ విధంగా వాళ్ళవివాహం జరిపించింది సుమతి.

చెల్లికి నచ్చచెప్పటానికి ప్రయత్నించింది సావిత్రి. సుమతి ఒప్పుకోలేదు సరికదా, గాయిత్రి తన జీవితానికి వెన్నెల అనీ తన కంటివెలుగనీ, నీడ అనీ, కొండంత అండ అనీ, తనకు మరే అండా అవసరం లేదనీ ఖచ్చితంగా చెప్పింది. తన ప్రయత్నం విరమించుకుంది సావిత్రి.

గాయిత్రి బి.ఏ. పాసైంది. ఆంధ్రపత్రిక దినపత్రికలో 'వధువు కావలెను' ప్రకటన చూసి కూతురికోసం అప్లైచేసింది సుమతి. వరుడు సుధాకర్ కెనడాలో డాక్టరేట్ చేస్తున్నాడు. వాళ్ళు రావటం, గాయిత్రి నచ్చటం, ఆమె వీణానాదం వాళ్ళను ముగ్ధుల్ని చేయడం, అన్నీ చకచకా జరిగిపోయాయి.

గాయిత్రి చాలా చురుకైనపిల్ల. పెద్దలపట్ల వినయం, పిన్నల పట్ల అభిమానం కల మంచి మనస్సున్న అందమైన అమ్మాయి. చంద్రుడికో మచ్చలాగ...ఆమెకు సహనం పాలు తక్కువ. కానీ సాధ్యమైనంతవరకూ కంట్రోల్ చేసుకుంటుంది. సుమతి కూతురికి ఎప్పుడూ చెబుతుంటుంది. 'కోపం మానవ సహజం, కానీ చిన్నప్పుడు కంట్రోల్ చేసుకోవాలి. పెద్దయ్యాక కోపాన్ని అణచుకోవటం కాదు, అసలు కోపంరాకుండా చూసుకోవాలి' అని.

సుధాకర్ సౌమ్యుడు. గాయిత్రిని తప్ప మరెవర్నీ పెళ్ళాడనని ఘంటా పథంగా చెప్పాడు కాబట్టే మధ్య తరగతి వారి సమస్య అయిన నిలువు దోపిడి లేకుండా ఆ వేసవిలోనే వారి పెళ్ళివైభవంగా జరిగింది.

కొన్ని శరదృతువులు గడిచిపోయాయి. స్టూడెంట్‌గా వచ్చిన సుధాకర్ గట్టి ప్రయత్నం చేసి ఇమిగ్రేషన్‌కూడా తెచ్చుకున్నాడు. ఇప్పుడతను టొరంటోలోని యార్క్ యునివర్శిటీలో ఫిజిక్స్ టీచ్ చేస్తున్నాడు. గాయిత్రి టొరంటో వచ్చిన వెంటనే కంప్యూటర్ కోర్సు తీసుకుని, ప్రస్తుతం ఒక సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తోంది.

ఆమె మొదటిసారి గర్భిణిగా వుండగానే తల్లిని స్పాన్సర్ చేసి పిలిపించింది. అప్పటినుంచీ కూతురుకీ ఆమె సంసారానికీ సేవ చేయటమే తన జీవిత పరమార్ధంగా భావిస్తోంది సుమతి. గాయిత్రి ఒక్క పనీ ముట్టుకోదు. అందంగా అలంకరించుకుని ఆఫీసుకు వెళ్ళి రావటంలో మటుకు ఎప్పుడూ ముందే వుంటుంది. ప్రతి రోజూ ఆఫీసుకు వెళ్తూ తల్లికాళ్ళకు వినయంగా నమస్కరిస్తూ 'మాతృదేవోభవ' అంటుంది. ఈ అలవాటు ఆమెకు బాగా చిన్నతనంనుండీ వచ్చిందే. అప్పుడు మాత్రమే ఆమె ఒంగుతుంది.

ప్రతి శుక్రవారం సాయంత్రం సాయిబాబా భక్తులను భజన కమ్ భోజనానికి ఆహ్వానిస్తుంది. శనివారంనాడు సోషల్ గెట్‌టుగెదర్ అంటూ మరో పదిమందిని ఆహ్వానిస్తుంది. ఆదివారంమటుకు తాము బయటకువెళ్ళారు. వెళ్ళేది భారతీయుల ఇళ్ళకయితే తల్లిని కూడా తీసుకు వెళ్తుంది. కెనేడియన్ల ఇళ్ళకైతే పిల్లలిద్దరినీ కూడా తల్లి దగ్గరే వుంచుతుంది. ఆఫీసులో గాయిత్రి స్నేహితులంతా ఆమె అందాన్ని అమితంగా పొగుడుతుంటారు. అసూయాపరులు మాత్రం ఆమెకేమి మహారాణి అన్నీ అమర్చడానికి తల్లి, కొంగు పట్టుకు తిరిగే మొగుడు. పనా పాటా! అందం తరిగి పోయే అవకాశమే లేదు. సరిగదా రోజురోజుకీ పదింతలు భాసిస్తోంది అనుకుంటారు. మరికొందరితో ఆమే చెబుతుంటుంది, 'మా అమ్మ లేకపోతే నేనేమి చెయ్యలేను. షీ ఈజ్ ఎ గ్రేట్ హెల్ప్. ఆమె కూతురుగా జన్మించడమే నా అదృష్టం' అని.

అలాంటి కూతురూ, గౌరవించే అల్లుడూ, అమ్మమ్మా...అమ్మమ్మా అంటూ క్షణం ఊపిరి తీసుకో నివ్వని మనవడూ—మనవరాలూ...ఓహ్! ఇంతకంటే తను ఏం కోరుకుంటుంది గనకా! తన జీవితం ధన్యం అని మురిసిపోతూ, ఎవరికి ఏ వేళకు ఏం కావాలోగమనిస్తూ పిల్లలకు కాకి కడవల దగ్గర్నుంచి గాంధీ వరకూ తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ చక్కటి కథలు చెప్తూ వారి చిక్కు ప్రశ్నలను విడదీస్తూ ఆనందిస్తుంటుంది ఒకనాటి సుమతీ టీచర్, నేటి అమ్మమ్మ.

* * * * * * * * * * * *

కాలం ఎప్పుడూ ఒక్కలాగే వుండదు. మార్పు సహజం. అయితే ఆ మార్పు ఎటువంటిది? ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుంది? అనే అంశం మీదే మానవ జీవితమంతా ఆధారపడి వుంది. గత నెల నుండీ సుమతికి ఎందుకో నిద్ర మత్తుగా వుంటోంది. అన్నం సహించటం లేదు. మునపటిలా చురుగ్గా అనిపించటం లేదు. సహజంగా ఓర్పు అధికం కనుక ఆమె ఎవరికీ ఏమీ చెప్పటం లేదు. ఇదిలా వుండగా ఆమె మనస్సెలాగో అయిపోతోంది. చెప్పుకోదగిన కారణం లేకుండానే ఏడుపు వస్తోంది. వాష్ రూమ్‌కి వెళ్ళినప్పుడూ, షవర్ క్రిందున్నప్పుడూ, ఆనీళ్ళ శబ్దంలో కలిసిపోయేలా గట్టిగా ఏడుస్తోందామె.

ఆ రోజు సెప్టెంబరు పదకొండవ తేదీ. సుమతికి (ఇప్పుడు సుమతమ్మ) యాభై సంవత్సరాలు నిండాయి. కూతురూ, అల్లుడూ, మనవలూ వారి మిత్రులూ కలిసి భారీ ఎత్తున సుమతికి సర్‌ప్రైజ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఆమె చేత పెద్ద కేక్‌ని కట్ చేయించి, కుటుంబ సభ్యులంతా ఆప్యాయంగా తినిపించారు. పార్టీ హడావుడంతా ముగిశాక పన్నెండు గంటలకు అతిథులంతా వెళ్ళి పోయాక, తన గదిలోకి వెళ్ళి వెంటనే నిద్రపోయింది సుమతి.

అర్ధరాత్రి రెండున్నర గంటలకు ఆమె కానీ, మరెవరూ కానీ ఊహించని విధంగా ' సర్‌ప్రైజ్' ముంచుకొచ్చేసింది. ఆమె కుడికాలూ, కుడి చెయ్యీ చలనం లేకుండా అయిపోయాయి. లేవడానికి ప్రయత్నించింది. విఫలురాలైంది. దాహం వేసి మెళుకువ వచ్చింది. అయ్యో! ఇప్పుడెట్లా? అనుకుంటూనే అతి ప్రయాసతో ఎడమచేత్తో సైడ్ టేబిల్ మీదున్న మంచి నీళ్ళందుకుని త్రాగింది. తిరిగి లేవడానికి ప్రయత్నించింది. అప్పుడు తనే స్థితిలో వుందో, వచ్చిన జబ్బేమిటో అర్ధం అయింది. పక్షవాతం వచ్చేసిందా! వచ్చేసిందా! కుమిలి కుమిలి ఏడ్చింది. దీనికోసమే కాబోలు గత నెల రోజులుగా ఆ నలత.

ఆమె పెదవుల మీద విరక్తిగా ఓ నవ్వు. ఆ సమయంలో కూతుర్ని అల్లుడ్నీ లేపి ఇబ్బంది పెట్టటం ఇష్టం లేక తెల్లవారే వరకూ రామనామంతో గడిపేసింది. యధాప్రకారం తెల్లగా తెల్లవారింది. కెనడా ప్రత్యేకత అది. ఇంగ్లండు లాగ మబ్బుదేశం కాదు అని ఎన్నో సార్లు అనుకునేది సుమతి. కానీ ఈ తెల్లవారడానికీ గతానికీ ఎంత వ్యత్యాసం! మరొకసారి విరక్తిగా నవ్వుకుందామె.

ఆరోజు ప్రతిరోజులాగా చిలకలు కిలకిలమనలేదు. పదిగంటలకు గాయిత్రి నిద్ర లేచింది. ఇల్లంతా కళావిహీనంగా వుంది. డైనింగ్ టేబిల్ ఖాళీగా వుంది. రామూ, కామూ ఆమెకు శుభోదయం పలకలేదు. గాయిత్రికి ఎక్కడలేని విసుగూ వచ్చింది. తల్లికోసం చూసి తిరిగి మేడమీదకు వెళ్ళిన గాయిత్రి అవాక్కయిపోయింది. సుమతి నోట్లోంచి నురుగు వస్తోంది. గాయిత్రి హడావుడిగా భర్తను లేపింది. సుధాకర్ లేచి అంబులెన్స్‌కి ఫోన్ చేశాడు.

అది సెంటినరీ హాస్పిటల్. సుమతిని స్ట్రెచెర్ మీద లోపలికి తీసుకు వెళ్ళారు. డెస్క్ దగ్గర నిలబడి ఓహిప్ నెంబరూ, పేషెంట్ వివరాలు రిసెప్షనిస్టుకి చెప్పింది గాయిత్రి. సుమతికి ప్రాణాపాయం ఏమిలేదనీ, బ్లడ్ ప్రెషర్ అధికం అయి హఠాత్తుగా ఇలా పక్షవాతం వచ్చిందని డాక్టరు తేల్చారు.

నాలుగు రోజుల అనంతరం సుమతిని ఇంటికి తీసుకు వచ్చారు. పరిస్థితి కొంత నయమే అయినా ఆమె కాలూ, చెయ్యీ పూర్తిగా ఆమె స్వాధీనంలోకి రాలేదు. ఎలాగో కష్టపడి తన పన్లు తాను చేసుకోగలుగుతోంది కూతురికి భారం కాకూడదని. ముందు లాగ వంటలూవార్పులూ చేయలేకపోవటంతో గాయిత్రి విసుగూ కోపం పరాకాష్టనందుకుంటున్నాయి. రోజూ ఆఫీసుకు ఆలస్యమైతోందని ఒకటే సణుగుడు. ఆ కోపంలో పిల్లల్ని బాదేస్తోంది.

'ఆమె ఇంతకాలం నీ కోసమే జీవించి, నీకూ నీ కుటుంబానికీ తన

రక్తం ధార పోసింది. ఇప్పుడు ఆమెకు సేవ చెయ్యవల్సిన బాధ్యత నీకుంది. ఉద్యోగం మానేసినంత మాత్రాన కొంపలేం మునగవ్' చెప్పాడు సుధాకర్.

ఆమె స్నేహితులు కూడా అదే విషయం చెప్పారు. అందువల్ల ఫలితం లేకపోగా వాళ్ళందర్నీ శత్రువులుగా పరిగణించింది. గాయిత్రికి ఇంకా పెద్ద ఇల్లు కొనాలనీ అందుకుగాను తను మరొక ఉద్యోగం కూడా చెయ్యాలనీ కోరిక. ఆమె ఊహలెప్పుడూ బిలియన్ డాలర్ల భవనం చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. సుధాకర్ కూడా మరొక ఉద్యోగం చెయ్యమని పోరుపెడ్తుంది. కానీ 'ఈ చిన్న ఇల్లు చాలు మనకు. ఒక్క ఉద్యోగం చాలు' అని ఆమె మాటలు పట్టించుకోడు సుధాకర్. మరో రెండేళ్ళు గడిచాయి. సుమతిలో వయస్సుకు మించిన వృద్ధాప్యం చోటు చేసుకుంది. 'అమ్మా గాయీ, నన్ను వృద్ధసేవాశ్రమంలో చేర్పించమ్మా!' దీనంగా అడిగింది సుమతి.

'ఏం మేమందరం చచ్చామా?' కటువుగా అంది. ఒకప్పుడు ప్రతి ఉదయం 'మాతృదేవోభవ' అంటూ ఆమెకు పాదాభివందనం చేసిన తనయ.

'అదికాదమ్మా' విసురుగా అవతలి కెళ్ళింది గాయిత్రి.

'ఒకప్పుడు మా అమ్మ దేవత, ఆమె లేకపోతే నేను లేను, అనే నువ్వేనా గాయీ ఇలా మారిపోయావు? విసుక్కుంటున్నావ్ మా అమ్మ బాధిస్తోంది అని నలుగురుకీ చెబుతున్నావ్. ఆమె నిన్నేం బాధ పెట్టలేదే! నీదృష్టిలో నీకు సేవ చెయ్యకపోతే బాధ పెట్టినట్లు లెఖ్ఖా! అదిచాలక విగ్రహ పుష్టి, నైవేద్య మష్టి అని ఆమెను నానా మాటలంటున్నావ్'

'నా తల్లి నా ఇష్టం, మీకంత ప్రేమ పొర్లిపోతుంటే ఆమెకు సేవచేస్తూకూర్చోండి' అరిచింది గాయత్రి.

'నీ తల్లి కాబట్టే నీ ఇష్టమని సహిస్తున్నాను, రేపు నాగతైనా ఇంతేగా' చికాగ్గా అన్నాడు.

తిరిగి అతనే అన్నాడు. 'లేకపోతే ఇండియా పంపించు. అక్కడెవరైనా...'

'మీకనవసరం' ఖస్సుమంది గాయిత్రి.

* * * * * * * * * *

ఆదివారం రాత్రి పదిగంటల వేళ తీవ్రంగా ఆలోచిస్తోంది సుమతి. ఈ స్థలం తనకు నివాస యోగ్యం కాదు. అనురాగం, ఆత్మీయతా లభించని ఈ చోట తనొక్క నిమిషం కూడా ఉండలేదింక. ఈ రోజు మధ్యాహ్నం పక్కింటామె సహాయంతో చూసిన వృద్ధ సేవాశ్రమం బాగానే వుంది. తిండికీ బట్టకూ కొరత లేదుకానీ కొరవడేది ప్రేమా ఆప్యాయతే. ఆదే విషయం అక్కడి వారు చెప్పింది కూడాను.

ఇక్కడ మాత్రం తిండికీ బట్టకూ లోపం లేదు కదా! నిప్పుల్లోంచి మంటల్లోకి దూకినట్లు అదొకటెందుకు! ఇప్పుడు ఇండియా వెళ్ళినా... తానూ వంటరిదే నా అనేవాళ్ళు లేరు.

తల్లి బిడ్డను ఎన్నో కష్ట నిష్ఠూరాల కోర్చి ప్రేమించి లాలించి సేవ చేస్తుంది. ఆ బిడ్డ పెరిగి పెద్దదై తన బిడ్డలను చూసుకో గలదు కానీ...మంచాన పడిన తల్లికి చేతనైన సేవలు చేసే శక్తి ఎంతమంది బిడ్డలకు వుంటుంది?

ఎవరి విషయం ఎట్లా వున్నా, తన రక్తం పంచుకుని పుట్టిన గాయిత్రికి మాత్రం ముమ్మాటికీ లేదు. అది స్పష్టంగానే తెలుస్తోంది. గాయిత్రిలో భారతీయ లక్షణాలు నానాటికీ మరుగునపడిపోతున్నాయి. ప్రేమ స్థానంలో కాఠిన్యం చోటు చేసుకుంటోంది. అది ఆమె తప్పు కాదేమో! లేకపోతే తన తప్పా? ఏమో! ఏమో! డాలర్ల వ్యామోహంలో పడి, కన్నతల్లితో గంటసేపు గడిపితే కనీసం ఐదు డాలర్ల నష్టం అని అనుకుంటున్న వ్యక్తి తన కూతురు. ఇదా తను కోరుకున్న శేష జీవితం!

'హు!' నిట్టూర్చింది సుమతి. లాభం లేదు, తను ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. తన గాయిత్రికి తనిప్పుడు హౌస్‌కీపర్‌గా పనికి రాదు. కావలి కుక్కలా కూడా కాదు. కనీసం పంజరంలో పక్షిలా కూడా కాదు. ఎంత భారమై పోయింది తన బ్రతుకు! ధారాపాతంగా వర్షించాయామె కళ్ళు. ఆ కన్నీటిని అరికట్టే ప్రయత్నం చేయలేదామె.

'సుమతి...'సుమతీ దేవి' తన పేరు తనే స్మరించుకుంది రెండు మూడు సార్లు.

అర్ధరాత్రి ఆమెకి మళ్ళీ పక్షవాతం వచ్చింది. కానీ అప్పటికే ఆమె తీసుకున్న నిర్ణయం తాలూకు ఛాయలు ముఖంమీద చిరునవ్వులు తెప్పించాయి. 'శ్రీరామ! జయరామ' అనుకుంటూ భగవంతుడికి నమస్కరించింది. ఎంతో కష్టం మీద ఎడమ చేత్తో మంచినీళ్ళ గ్లాసందుకుంది.

సోమవారం ఉదయం ఆఫీసుకు వెళ్ళబోతూ తల్లి గదిలోకి వచ్చిన గాయిత్రికి నోటమాట రాలేదు. సుమతీ దేవి ప్రాణాలు ఏ తెల్లవారు ఝామునో ప్రకృతిలో లీనమై పోయాయి. ఇంతలో సుధాకర్ వచ్చాడు. అతనెక్కువ ఆశ్చర్యపోలేదు. ఇటువంటిదేదో జరుగుతుందని ఊహిస్తూనే వున్నాడు. గాయిత్రి ప్రవర్తన సున్నిత హృదయులెవరైనా తట్టుకో లేరని అతనికి బాగా తెల్సు. అందులోనూ గాయిత్రి ఆ తల్లికి విధించిన శిక్ష...మానసికక్షోభ ఏ మాతృహృదయం తట్టుకోగలదు? సుధాకర్ కళ్ళు చెమర్చాయి. పిల్లలిద్దరూ 'అమ్మమ్మ, అమ్మమ్మ' అంటూ మీద పడబోతుంటే ఇవతలికి లాక్కొచ్చాడు. అప్పుడతని కంటబడింది అరవై నిద్ర మాత్రల సీసా. ఈవిడకు ఇన్ని మాత్ర లెక్కడివి? 'ఓ గాడ్, డాక్టర్లు నిద్రకోసం ఇచ్చిన వన్నీ కలిపి దాచుకున్నట్లుంది' మెల్లిగా నిట్టూర్చాడు. తరువాత సుమతీ దేవి అంతిమ యాత్రకి సన్నాహాలు జరిగాయి.

* * * * * * * * * *

అది స్కార్‌బరోలోని ఒక ఫ్యూనరల్ హోమ్. అన్ని ప్రక్కలా ఒక క్రమంలో కుర్చీలూ— సోఫాలూ అమర్చి వున్నాయి. గుమ్మానికి ఎదురుగా గోడ ప్రక్కగా ఒక పెద్ద టేబిలమ మీద రంగు రంగుల కార్నేషన్ పూలగుత్తులూ, వివిధ రకాల చేమంతీ, గులాబీ పూలగుత్తులూ అందంగా అమర్చివున్నాయి. సుమతీదేవి భౌతికకాయం అందంగా అలంకరించబడి, సుగంధ పరిమళాలు వెదజల్లుతూ కెనేడియన్ల పద్ధతి ననుసరించి, ఆ పూల గుత్తులు ప్రక్కగా కాఫెన్‌లో వుంచబడింది. మరొకసారి చూడాలనిపించేంత కళగావుందా మృతదేహం. ఆ కళేబరాన్ని చూసే నిమిత్తం వెళ్ళిన వారందరూ ఒకటికి నాలుగుసార్లు చూసి వెళ్తున్నారు.

'మన ఇండియాలో అయితే ఇలా వుండదు. ఎంతో భయంకరం. ఎవరినోట విన్నా ఇదే మాట. ఆ తరువాత ఆ కాఫెన్‌ని మరొక హోంకి (స్మశానం) తరలించారు కారులో. మిగిలిన కార్లన్నీ అనుసరించాయి. అక్కడ ఆ కాఫెన్ చుట్టూ మూడుసార్లు 'మాతృదేవోభవ' అంటూ ప్రదక్షిణం చేసిన గాయిత్రికి దుఃఖం ఆగలేదు. ఆ హోమ్‌లో పని చేసే వ్యక్తి ఒక బటన్ నొక్కాడు ఆ కాఫెన్ క్రిందకెళ్ళిపోయింది. ఇంతలోపల కుటుంబ సభ్యులు బేస్‌మెంట్‌కి వచ్చి చూడవచ్చు అనే ఎనౌన్స్‌మెంట్ వినిపించి, గాయిత్రీ, సుధాకర్ క్రిందికి వెళ్ళారు. వాళ్ళు చూస్తుండగానే సుమతీ దేవి దేహం మంటల్లో మల్లెపువ్వులా మాడి మసై పోయింది. గాయిత్రికి మరోసారి దుఃఖం పొరలి వచ్చింది.

తనే రాక్షసిలా ప్రవర్తించింది. ఇప్పుడనుకుని ఏం లాభం? దోసిట్లో ముఖం దాచుకుని వెక్కివెక్కి ఏడ్చింది గాయిత్రి. ఒక్క నిమిషం మౌనం వహించిన సుధాకర్ అనినయంగా ఆమె బుజం తట్టాడు. గంటతరువాత ఇంటికి చేరుకున్న గాయిత్రిని ఏదో వంటరి తనం, భీతి ఆవహించాయి. భర్తా, పిల్లలూ ప్రక్కనే వున్నా తనేదో ఎడారిలో వున్నట్లుంది.

అమ్మ వచ్చి పదమూడేళ్ళయింది ఈ ఇంట్లో...ఇక్కడే, అయ్యో! పిచ్చిగా జుట్టు పీక్కుంది గాయిత్రి. పంజరంలోని చిలకలు రెండూ గిలగిలా తన్నుకుంటున్నాయి. గాయిత్రి పంజరం తలుపు కొద్దిగా తెరవగానే ఒక చిలక రైంన పారిపోయింది. ఇంకో చిలక 'అమ్మ, అమ్మ' అంటూ కన్నీళ్ళు కార్చింది. వీటికున్న మాత్రం విశ్వాసం తనకు లేకపోయె! రేపు తన పిల్లలూ తనలాగే ప్రవర్తిస్తే! తిరిగి ఆమె దుఃఖం అధికం అయింది. పశ్చాత్తాపం ఆమెను నిలువునా దహించి వేస్తోంది.

* * * * * * * * * *

మరో మూడునెలలెంది. ఫాల్ సీజన్ ముగిసి, వింటర్ రాబోతోంది. గాయిత్రి చక్కటి ఉద్యోగనికి రాజీనామా ఇచ్చి స్కార్‌బరోలోని 'హోమ్ ఫర్ ది ఏజ్‌డ్' లో వాలంటరీ వర్క్ చేస్తోంది. అక్కడి వృద్ధులలో తన తల్లిని చూసుకుంటూ, తను డాలర్ల మైకంలో పడి కన్న తల్లికి చేయలేక

# CHITRA KALA SAMSAD

(Estd. 1968, Regd. No. 6/1969), RECOGNISED BY LALIT KALA AKADEMI, NEW DELHI

DESODHARAKA, VISWADATA, KALAPRAPOORNA

"SHRI KASINADHUNI NAGESWARA RAYA CHITRA KALA SAMSAD BHAVAN"

**MACHILIPATNAM - 521 001** (A.P.) INDIA


చిత్రలేఖనము, శిల్పము తదనుబంధ లలితకళలను ప్రజల ఎదలలో నిలిపి, మేల్కొలిపి కీర్త్యానచేయుటమనే ఆశయంతో, కళలకు కాణాచిగా చరిత్ర ప్రసిద్ధమైన మచిలీపట్టణములో 1968లో చిత్రకళా సంసద్ ఆవిర్భవించింది. వార్షిక చిత్రకళా ప్రదర్శనలు, సామూహిక ప్రదర్శనలు, సోలో ఎగ్జిబిషన్‌లు, కళాత్మక చలనచిత్ర స్లయిడుల ప్రదర్శనలు, కళా విషయిక ఉపన్యాసములు, చర్చాగోష్ఠులు సమావేశములే గాక బాలబాలికలకు ప్రత్యేకించి వేసవి సెలవులలో చిత్రలేఖన తరగతులు ఏర్పాటు చేయుచున్నది. 1976 నుండి ఒక "ఆర్టుస్కూలును" కూడ నిర్వహించుతోంది. "లితోగ్రాపు" "సిరిగ్రాపులతో" ఒక "గ్రాఫిక్‌వర్కుషాపును నెలకొల్పింది. కళాసాంకేతిక గ్రంథములు, పత్రికలు, స్లైడులు అనేకము సేకరించి ఒక గ్రంథాలయమును ఏర్పరచింది. సుప్రసిద్ధ కళాకారుల కళాఖండములమర్చిన "ఆర్టు గ్యాలరీ" సంసద్‌కు గల అమూల్య సంపదలలో ఒకటి. ఇవన్నీ కళావేత్తలకు, కళాధ్యాపకులకు, ఔత్సాహిక కళాకారులకు ఎంతో ప్రయోజనకరమైనవి.

ఈ కార్యక్రమములన్నీ సక్రమంగా సంవత్సరం పొడవునా జరగటానికి సంస్థకు ఒక స్వంతహాలు ఉంటే, మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆ ఆశయంతో సంసద్ తన ఆర్ట్ గ్యాలరీకి, లైబ్రరీకి, చిత్రకళా ప్రదర్శనకు స్కూలుకు కార్యాలయానికి కూడ ఉపయుక్తమయ్యే రీతిని భవన సముదాయం నిర్మించాలని సంకల్పించింది. బందరు తాలూకా ఆఫీసు పరిసరములలో అందుకు తగిన స్థలం జిల్లా, మునిసిపల్ పాలకుల సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారినుండి సంపాదించి భవనం నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఆర్ట్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు స్థానిక భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ 50 వేల రూపాయిలు, మద్రాసులోని అమృతాంజన్ సంస్థ 5 లక్షల రూపాయిలు విరాళము వాగ్దానము చేసి, భారత్ ఎలక్ట్రానిక్స్ వారు 30 వేల రూపాయిలు, అమృతాంజన్ వారు 3లక్షల రూపాయిలు విడుదల చేసినారని చెప్పటకునూ, యీ ఆర్ట్ కాంప్లెక్స్‌కు అమృతాంజన్ సంస్థ వ్యవస్థాపకులు దేశోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ శ్రీకాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారి పేరు పెట్టుటకు నిశ్చయించినామని తెలియజేయుటకునూ సంతసించుచున్నాము. ఈ ప్రతిష్టాకరమైన ఆర్ట్‌కాంప్లెక్స్ నిర్మాణమునకు మొత్తం 25 లక్షల రూపాయిలు వ్యయము కాగలదని అంచనా వేసినారు. రాష్ట్రప్రభుత్వమును, కేంద్ర ప్రభుత్వమునూ సహాయ సహకారములకై అర్థిస్తున్నాము. వితరణశీలులైన వ్యక్తులనూ, సంస్థలనూ కూడ భూరి విరాళములు అందజేయవలసినదిగా కోరుచున్నాము. ఇంతేగాక యీ నిర్మాణ కార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేరుటకు మా సభ్యుల యొక్క, సహృదయులైన పురజనుల యొక్క, కళాసాంస్కృతిక సంస్థల యొక్క ప్రభుత్వ అధికారుల యొక్క సహాయ సహకారములు తప్పక లభ్యమగునని ఆశిస్తున్నాము.

చిత్రకళాసంసద్‌కు అందించే విరాళములపై సెక్షన్ 80జి క్రింద ఆదాయపు పన్ను రాయితీని ప్రకటిస్తూ ఇన్‌కంటాక్సు కమీషనర్‌గారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీబోటి కళాభిజ్ఞులు, కళాపోషకులు యితోధిక సహాయ సహకారములను అందిస్తూ, భవన నిర్మాణమునకే గాక కళాచైతన్యాన్ని జనబాహుళ్యంలో విస్తరింపజేసేందుకు చిత్రకళాసంసద్ నిర్వహించే వివిధ కార్యక్రమాలనూ జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

ఐ. కె. అయ్యవార్ కె.పి. మల్లికార్జునుదు, ఎం.ఎ, బి.ఎల్.,
కార్యదర్శి
అధ్యక్షుడు.

పోయిన సేవ వాళ్ళకు చేస్తూ కొంత తృప్తి పడుతోంది.

సాయి భజనలూ, గెట్‌టుగెదర్‌లూ అన్నింటికీ స్వస్తి చెప్పింది. ఎప్పుడూ కెనేడీయన్ వేషధారణలో వుండే వ్యక్తి ఇప్పుడు పూర్తిగా భారతీయదుస్తులనే ధరిస్తోంది. ఫ్యాషన్‌కోసం అలవాటు చేసుకున్న మాంసాహారం కూడా మానేసింది. ఆ ఆశ్రమంలో తన తల్లిలాంటి వారందరికీ ఘనంగా పుట్టినరోజులు జరిపి, తల్లి పేరుతో బట్టలు బహూకరించి, వారి ఆశీస్సులు పొందుతుంటుంది.

ఇంత చేస్తున్న ఇంకా ఏదో వెల్తిగా బాధ పడుతూనే వుంది గాయిత్రి. అది గ్రహించిన సుధాకర్ 'మీ అమ్మగారి పేరుతో భారతీయ వృద్ధాశ్రమం ప్రారంభిద్దామా?' అడిగాడు. ఆమెకు నచ్చిందా ఆలోచన.

'సరే త్వరలో ప్రయత్నాలు చేద్దాం' అభయం ఇచ్చాడు, సుధాకరుడుకనుక చల్లగా నవ్వాడు.

గత కొన్ని నెలలుగా తను 'అమ్మ' మీద వ్రాశిన కవితలన్నీ సంకలనంగా రూపొందించి, ' మాతృదేవోభవ' అని నామకరణం చేసి, 'అమ్మ సుమతీ దేవికి అంకితం' అని వ్రాసింది. అచ్చు వేయడానికి విజయవాడ పంపాలని నిశ్చయించుకుంది. తల్లి దూరమయ్యాక తిరిగి ఆ రాత్రే ఆమె కంటినిండా నిద్రపోయింది.

పంజరంలో మిగిలిన వంటరి చిలక 'కాము' 'అమ్మ అమ్మ' అంటూ అవకాశం వస్తే తనూ పారిపోయేందుకు ప్రయత్నిస్తోంది.

## MY DEAR

by Bulusu Lakshman

My dear, you are very near as I love you
My love cannot cease to be nor deceive you
Cherished smiles ride your lips
As sunlight on rustling tips.

White as snow your beauty foams
In my mind an idle star roams
There's no match with the silvery shoon so white
Nor the sunlit day in all its might.

Time cannot fade those tender lips
Befitting ever to caress my lips
My heart beats were never so dear
Now they are that you are near.

A tickle with a touch gentle and soft
To ride your lips with a smile serene and soft
And then a stare laden wink
Shall melt abreast a star haloed ablink.

Thence the wink aloft and a blink so soft
White as the frost limpid and doft
Shall descend on your eye
To ascend its brow and make you ashy.


Once there was no place for this happiness
Lo! now a poem in all its fullness
My poem is you ! Our love its meaning
Bring down heaven to earth,
it still retains this meaning.

It is this game of love
No matter if it's a fanciful how
Which makes our lives roses, roses
In all its ways and poses.

No river or rivulet stands the test
To prove our love time is the best
Love in magnanimity so high
And a coloured content high as sky.

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.




NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.




US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.




State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

# COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ______________ Fax: ______________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

# Do Not Deny Federal Assistance To Legal Aliens

By PETER S. KOLLORY

Under the proposed and projected bills in Congress, only citizens can claim welfare benefits. Green card holders and refugees/asylees are denied these benefits and non-immigrant visa holders were excluded since a long time. However, if the alien is 75 years or older, then that alien is eligible for assistance. Now the question is how and why are lawful aliens and teenage unwed mothers under 18 years of age the target of these cuts. At least that is the current thinking in Washington and in all probability that may be the law. Let us briefly examine why.

The major condensed arguments presented behind the socio-economics of these cuts are: immigration is not necessary. Japan is cited as an example where immigration is not an issue and their economic growth is enviable which is a result of its homogeneous culture. Or, immigration has elusive costs and benefits to the American society and one washes out the other. Secondly, multiculturalism/bilingualism is seemingly tied to welfare/quota systems and that immigration is contributing to the expansion of welfare. In 1990 welfare participation rate of all immigrants was 9.1 percent while the Americans as a whole was 8.0. Alternatively, better jobs seem to go to the "model or token" minorities. Thirdly, the threatening quilt-work by the ethnics leading to possible balkanization. Traditional values are breaking down due to increased allegiances to non-American cultures or subcultures. World Trade Center bombing, L.A. riots, Crown Heights disturbances, Mexican protestors opposing proposition 187 in California, deranged killings on the Long Island railroad are a few glaring examples under this argument. Fourthly, decreased migration from Europe and increased immigration from the rest of the world is eroding the protestant-work ethic and moral fabric that once made the "American life-style" most coveted in the world. In addition, the subsequent "browning" of America would sharpen the systemic skin-color tensions down the road Lastly and most significantly, the need to tackle the deficit which is in trillions of dollar spurs the overwhelming need and priority to balance the budget so that we do not leave a legacy of debt for the future generations. These arguments in combination or in a substantial way is part of the policy of leadership in Washington in connection with these proposed federal assistance cuts.

To rectify the situation, the proposal under discussion is to give to the states bloc-grants where the states with scores of welfare programs have to draw from that fund which will be phased out in a span of two to five years. There has to be some cuts somewhere and the question then becomes who will receive aid and who will not and under what basis. Enter legal arena.

Whenever a law classifies groups and treats the same groups differently, there are certain constitutional hurdles. In 1971, the U.S. Supreme Court decided Graham v. Richardson, involving denial of welfare benefits to aliens. The court held that the aliens as a group constitute a "discrete and insular minority" deserving heightened judicial solicitude or protection, and that alienage is "suspect classification" prompting strict scrutiny of state discrimination against aliens under the constitutional guarantees of Equal Protection Clause of the U.S. Constitution. Even though a state retains broad discretion to classify groups as long as its classification has a reasonable basis, especially in the area of economics and welfare, the Court also stated that state's cannot interfere in the regulation of immigrants where only Congress has such an exclusive power. The aliens are afforded equal protection under the Fifth Amendment (applicable to the federal government) and under the Fourteenth Amendment (relating to the state government). This is the key decision that the current proposal has to overrule.

If such a law is passed, states have to comply under the Congress' preemptive power. Meaning, Congress can regulate immigration and states cannot interfere with such plenary congressional powers. Assuming it is the law to cut federal assistance benefits to legal aliens, what about the repercussions? Let us look at some developing cases in point.

In New Jersey, C.R. v. Shalala, lawsuit was filed to challenge it's new welfare-reform law which caps payments to welfare mothers who have more children. The constitutional argument attack is that the right to procreate by a woman is a fundamental right and state cannot interfere with such a fundamental right. Decision on this case will be rendered sometime this year.

Two decisions are pending before the U.S. Supreme Court for this term. Both of them are from California. The first, Anderson v. Green, where California law restricted welfare benefits to newcomers for one year equal to that of their home state rather than the generous California benefits. The other case, Anderson v, Edwards, 'family unit" definition is in question. At issue is the proper payment to the caretaker of two unrelated children living in the same household. In challenging the current law, the plaintiff claims that the children should be counted separately to draw more benefits rather than as a whole family unit which reduces the welfare payments.

In a decision from Alabama, King v. Smith, the U.S. Supreme Court decided that the protection of children is the paramount goal.

If an alien is seeking reentry permits, that alien is required to obtain a Certificate of Compliance from the IRS stating that taxes owed are paid to date or an adequate bond has been posted to cover the taxes owed. An alien who has a social security number for that matter, pays social security taxes for work performed in the U.S. Gift taxes are essentially the same as for citizens, excepting non-residents. Lastly, federal estate taxes are also applied to aliens and citizens on a similar basis with a separate rate table for non-residents. State taxes differ, but they are ordinarily the same for citizens and aliens.

Now, the same Congress that regulates immigration also controls taxes. Both fall under its exclusive powers. It is one thing that there is taxation without representation and another when one hand unfairly or unreasonably chops the other hand off. New blood rejuvenates the body, especially when there are recurring blood shortages, to help keep the body in a better shape. More fundamentally, an alien pays the same amount of taxes as a citizen but yet it is a sound policy to deprive benefits to an alien but but not to a citizen? I don't think so.

(REPRINTED FROM "NEWS INDIA" BY THE PERMISSION OF THE AUTHOR.

COMMUNISM: You have two cows. The government takes both of them and gives you part of the milk.

SOCIALISM: You have two cows. The government takes one and gives it to your neighbor.

FASCISM: You have two cows. The government takes both cows and sells you the milk.


NAZISM: You have two cows. The government takes both your cows, then shoots you.

BUREAUCRACY: You have two cows. The government takes both of them, shoots one, milks the other, then pours the milk down the drain.

CAPITALISM: You have two cows. You sell one of them and buy a bull.

Abby, what happens in a democracy? – Mrs. J. Mc C.

*Dear Mrs. Mc C.: In a democracy, everyone has two cows, then a vote is taken, and whatever the majority decides to do, you do, and that's no bull!*



## మంచుపూలు(కథలసంపుటి) రచన: కె.సరోజ

శ్రీసరోజిని పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ వారిచే 1991లో ప్రచురించబడింది.

"నేను విన్నవి, కన్నవి సంఘటనలు నాలో కలిగించిన స్పందనలే ఈ కథలు" అని ముందుమాటలో వ్రాసుకున్నారు సరోజ గారు. "ఈ కథల్లో సెంటిమెంట్లు, మానవతా విలువలు కనిపిస్తాయి..అమెరికాలో ఉంటున్న రచయిత్రి కథల్ని ప్రచురించటం మాకు ఆనంద దాయకం" -అంటూ సమర్పించారు ఈ సంపుటిని ప్రచురణ కర్తలు. మొత్తం పదహారు కథలు. వీటిలో చాలమట్టుకు టోరాంటోలో నివసిస్తున్న తెలుగువారి జీవితాల్లో సంఘటనలు ఇతివృత్తంగా తీసుకుని వ్రాయబడినవి. మొట్టమొదటికథ ఆత్మహత్యతో అంతమయినా చివరిపేజీకి చేరేసరికి రకరకాల రసానుభూతులు కలుగుతాయి పాఠకులకి. నాలుగు కథలు వ్యంగ్యరచనా పద్ధతిలో నడిచాయి కొంత హాస్యాన్నికూడా ఇరికించుకుంటూ.

స్త్రీ పాత్రల ప్రాధాన్యత కనిపిస్తుంది ఈ రచనలల్లో.
'నదిర' తన భర్త ప్రసాద్‌ని అర్థంచేసుకోకుండా ప్రవర్తించడంవల్ల అతని ఆత్మహత్యకి కారణంఅయింది. 'గాయత్రి' పాశ్చాత్యనాగరికతా వ్యామోహంతో తల్లిని పోగొట్టుకుంది. ఇంకో రెండురాళ్ళు గణిస్తే జీవితం బాగుంటుందేమోనని చిన్న ఉద్యోగంలో నలిగిపోయిన గృహిణి కాంచన. కూచిపూడి, భరతనాట్యం నేర్చుకుని చక్కని ఆర్టిస్ట్ అనిపేరు తెచ్చుకున్న 'ధర్మరాణిం తన భర్త అరవింద్‌ని తన ఆశయాలకి, పద్ధతులకి అనుగుణంగా మార్చుకోవటానికి మార్గం కనిపెట్టింది చివరకి. ఈ 'ఫ్రీసొసైటీ'లో స్వేచ్ఛాస్వాతంత్రాలకి హద్దులు లేవనుకుని విచ్చల విడిగా తిరుగుతూ తన సంసారం చెడగొట్టుకొని, ఆరోగ్యం పాడు చేసుకుని, కేన్సరు వచ్చి ఆఖరి క్షణంలో పశ్చాత్తాపపడింది 'నీల' - ఏంలాభం? భర్త కేన్సరు వచ్చి పోయింతర్వాత తనకి ఆదుగా వచ్చిన సుబ్బారావు కృత్రిమస్వరూపం అదృష్టవశాత్తు జరిగిన ఒక చిన్న సంఘటన వల్ల తెలుసుకొని 'రాధ' తనను కాపాడుకుంది. తల్లి తండ్రుల ప్లానులు వేరయినా 'పూజ' తనకి నచ్చిన కెనడియన్‌ని పెళ్లి చేసుకుని సుఖపడింది-అది ఆమె అదృష్టం. 'డాక్టర్ గౌరి' ఒక యాక్సిడెంట్‌లో పొందిన అనుభూతి చివరికి ఆమెకి పవిత్ర అనే అతనుతో పెళ్ళి జరగటానికి మార్గగామి అయింది; అతను రెండుకాళ్ళు లేనివాడయితేనేమి?

1985 విశ్వసాహితి పోటీలలో బహుమతిపొందిన 'ఉష్ణం, ఉష్ణేన శీతలః' అనే కథ కూడా ఈ సంపుటిలో ఉంది. వలసి వచ్చి కెనడాలో స్థిరపడ్డ మనవాళ్ళ జీవితాలలో కొన్ని మార్పులు మనకి కళ్ళకి కట్టినట్టుగా చిత్రించడానికి ప్రయత్నించారీ రచయిత. వివిధ మనస్తత్వాలతో మనలో మసులుతున్న మామూలు వ్యక్తులే ఈవిడ తలపెట్టిన పాత్రలు. ప్రవాసాంధ్రుల జీవితాలలో సమస్యలు, అనుభవాలు, పరిస్థితులు రచయితలు శ్రద్ధతో తమరచనలలో ఈవిధంగా ఇమిడ్చినపుడే భవిష్యత్తులో వీటిగురించి తెలుసుకుందా మనుకున్నవారికి వీలవుతుంది.

దీని ప్రతులు రచయితకి రాసి తెప్పించుకోవచ్చును. వారి చిరునామా: 106 Bushmills Square, Scarborough, Ontario M1V14, CANADA

## శరన్నిక్వాణం రచన: శొంఠి శారదాపూర్ణ

శొంఠి పబ్లికేషన్లు (1994)

ఉపోద్ఘాతం, పరిచయవాక్యాలు, అనుబంధాలు లేకుండా అన్ని పేజీలనూ రచనలతో నింపి ప్రచురింపబడ్డ సంకలనం. 1967 నుంచి మొదలుపెట్టి అప్పుడప్పుడు రసభావంతో మనస్సు పరిమళించినప్పుడల్లా వ్రాసిన వచన కవితలు (పాటలు) ఉన్నాయి. చాల ఇదివరకు పత్రికలలో ప్రచురించబడినవే. కొన్ని ఆకాశవాణి రేడియో కేంద్రంనుంచి ప్రసారంకూడా ఆయ్యాయి. ఏడు కవితలు కొత్తవి, ఇదివరకు పత్రికలలో రానివి. చాలవరకు ఆత్మాశ్రయమైనవీ కవితలు. భక్తి భావపరంపరలకి ఆహార్యంతొడిగి కూర్చబడిన గీతికల నవచ్చును.
"నా ఎద సాక్షిగ నారొద సాక్షిగ, పంచేంద్రియములు పరమ సాక్షిగ గగనమ్మున వేలుపులచ్చెరువడ,గట్టు తెగపారె నాలోని భావము" అని వ్రాసిన నాలుగు పంక్తులలో కననపించే వేదాంత, సాంఖ్య, పౌరాణిక తత్వజ్ఞానం ఈమె పద్యాలన్నిటిలోనూ కనిపిస్తుంది.
అనిర్వచనీయమైన దైవత్వాన్ని "భక్తి గలదోయి నీ యందె ప్రేమగలదు, వలపు గలదోయి నీపైన తలపుగలదు" అంటూ మధుభక్తి సాంప్రదాయంలో పలకరించింది ఈమె కవిత.
"నా రాగాంచల వలపుసోనలో, ఈశుడవై ఈరువాణిదవో నీనామాంకిత భవ్య గీతముల, నేనెట్లు పాడుదును రాగేశా!" అని 'ఉత్కంఠ' తో సంభోదిస్తూ తన అద్వైత దైవాన్ని "పారితిని నీదరికి జాలిగా బేలగా! ఏలవో!" అని ప్రాధేయపడుతుంది.

శృంగారకవులందరూ రాధ కృష్ణునిగురించి నిరంతరం తలుచుకునే విప్రలంభశృంగార నాయికగా వర్ణిస్తే ఈమె కవితలో శ్రీకృష్ణుడే రాధకు తన ప్రేమను తెలుపుకోవటానికి పద్యం కడతాడు. కృష్ణచరిత్రం ఈమె ఆలోచనలకి చక్కని కవితాస్రవంతిని జోడించింది.
"మృదుమంజీర ధ్వనులొలికించు కాలి యందియ నేను" అని వ్రాసుకున్నదిమె ఒక కవిత చివర. మృదు మంజీర ధ్వనులు ఈమె కవితలు అంటాను నేను.
విరసమానస మగ్నయగు "ఊర్మిళ" పై వ్రాసిన కవితలో వైరాగ్యం కనిపించినా"పతికి దూరమై విలపించు నాదౌర్భాగ్యము నీదికాదే!" అని లక్ష్మణుని మందలించిన ఊర్మిళ లో 'సాహసి' యగు స్త్రీ కనిపిస్తోంది.
"నవవధువు పోలె ఏతెంచెవసంతం" అంటూ వసంతానికి స్త్రీ త్వం యిచ్చి కొత్త ఉపమానం తొడిగింది ఈమె.
ఇంకా చాలా ఉన్నాయి మంచి కవితలు - భక్తి శృంగారములేకాదు, దేశభక్తి ప్రబోధం, మానవత్వం, వెల్లువై పారు కరుణరసాలు కూడా ఈమె కవిత్వానికి జీవంపోశాయి.
కవితలకంటె పుస్తకంలో చాల భాగం వ్యాసాలే. సాహిత్యం, సంగీతం, నాట్యం -కళలపై పరిశోధనా వ్యాసాలివి. ఈ పుస్తకం చేతిలోకి రాగానే చదవవలసిన రెండు వ్యాసాలు - "స్త్రీ త్వం", " నవరస చర్చ - అన్నమయ్య పదసాహిత్యము" .
దీని ప్రతులు కావలసిన వారు ఈ క్రింది యడ్రసుకి వ్రాయవచ్చును:
Sonti Foundation, 3042 Carmel Dr
Flassmor, Illinois 60422

**F95036902:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

**F95037002:** Sister invites correspondence for her beautiful, intelligent, dynamic, speech therapist sister, 25yrs/5'5" at present in Bombay, from Telugu Brahmin Graduate Students, professionals, 32 years or less. Please call (716) 461-0768.

**M95015203:** Telugu Velanati rahmin Koundinyasa Gotram, Eectrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5'10", seeks fair brahmin girl graduate, USA/Doctor from India. Please write to Dr. SVK Sarma/Ms. Santa, 457 Jennifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**M95035303:** Telugu Brahmin parents invite correspondence with photograph for their 24 years old son, Doctor doing House Surgeon in India. Tall, Gold Medalist, Please Contact: Chandrasekhar, 11-70, S.V. Nagar, Tirupati 517 502,

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

## నిహోరిక *Dew Drop*

అలరించి, మురిపించి
గంగవై పయనించి
గిరీషుడు జలములన్ బంధింప
భువిపై అరుదెంచినావు.

భావమై ప్రాణమై
ఆనందభాష్పమై
పంకజనయనములన్ విడనాడి
నునుచెక్కిలి స్పృశించినావు.

భూగర్భమున్ శయనించి
వైదేహి సహోదరివై
హిమబిందువై నిహోరికవై
గులాబీలను అలంకరించినావు

భరతుని సంతతి
పాపముల్ ప్రక్షాళించి
స్తంభించి రోధించి
విలవిలా విలపించినావు

అదృశ్యమై మేఘమై
నీలిగగనంబు విహరించి
ఇంద్రుని వజ్రాయుధ గర్జనతో
నెమలి నాట్యంబు చూపించినావు

హిమవంత జనయిత్రి
ఆత్మ నిహోరిక వీవు

—వడ్లమాని విశ్వనాథ్
*Smyrna, GA*

## అమ్మ

అమ్మనురా! నే నమ్మనురా!
అనురాగానికి అమ్మనురా!
అనుబంధానికి అమ్మనురా!
ఆత్మీయతకూ అమ్మనురా!

ఆకాశమే నా పుట్టిల్లు
భూదేవే నా మెట్టిల్లు
ఆవేశానికి అమ్మనురా!
ఆలోచనలకు బొమ్మనురా!

పుట్టెడు దుఃఖంలో పుట్టా
పట్టెడు మెతుకులతో మెట్టా
జానెడు గుడ్డకు చెయి పట్టా
జానెడు గుడ్డను భువి నెట్టా

అణువణువున అందం చూశా
అబలల ఆక్రందన చూశా
పడుచు గుండెలో స్పందన చూశా
పాపపు దుర్గంధం చూశా!

పడక గదిలో పరువును కాచా
కామానికి రక్తాశ్రులు కార్చా
ఫలితంగా పదినెలలు మోశా
పాపను భువిపైకి దించా

పిల్లలనుకను యంత్రంలా మారా
వరకట్న కుతంత్రంలో కూడా
పసుపుతాడు ఉరిత్రాడైతే!
సుఖపెట్టే మరనై కమిలా!

— కొదుమగుళ్ళ
జగన్మోహనాచార్య
*Sarapaka, AP*

## ఓ అమ్మా!

నీవు నాలో అనుక్షణం ఉన్నావని గుర్తించాను
నా ప్రతి శ్వాసలో నీవు నన్ను అనునయంగా
లాలిస్తున్నావని తెలుసుకున్నాను
నా బాధలన్నీ నీ వేదనలుగా అనుభవించి పంచుకుని
ఆనందాన్ని అందియ్యాలన్న తాపత్రయంలో
ఎల్లవేళలా నా శ్రేయస్సు
కోరుచున్నావని కనుగొన్నాను
నా చర్యలలో నీకు నచ్చినవి మెచ్చి
నా తప్పులను మౌనంగా మన్నించి
నీ ఒడిలో సదా నాకు నీ అపార ప్రేమనందించి
నా జీవితమంతా శక్తి స్వరూపముగా
కల్మషములేని ఆత్మమా
సదా భక్తి శ్రద్ధ ఆరాధన భగవంతునియందు
ఎల్లవేళలా ఉండెడి విధముగా
భగవత్ ధ్యానంలో నామస్మరణలో
అన్ని కళలకు తోడై
నీవు నా హృదయంలోనే నివసిస్తున్నావని
ఇక నాకు నిర్భయంగా మిగిలిన జీవితం
ఆనందదాయకమని
నీ అపార ప్రేమలో నీ జ్ఞాపకాలలో
ఈ పవిత్రమైన రోజున తెలిపి కనుల పండువ
చేశావు అమ్మా!
నిన్ను ఏ విధంగా పూజించి నా కృతజ్ఞత ఆనందం
తెలుపాలో తెలియని అశక్తురాలుగా ఈ కొన్ని
భావాలలో విన్నవించాను
నీవు జన్మజన్మలకీ నా తల్లివి
ఆ అపార ప్రేమ రూపిణిగా మాతృ దేవతగా
నిలిచిపోవాలనే నా ప్రార్థన
సదా అమ్మా! అని నోరారా పిలిచే
భాగ్యం కలిగించు తల్లీ!
నీ దివ్య రూపానిని నా నిజమైన నేస్త్రాలలో
పసిపాపల కనులలో దేవమందిరంలో
మధుర గానంలో చూసుకొని
సంతోషిస్తాను అమ్మా!
నన్ను సదా ఆదరించి లాలించు!

— టి. ఎస్. లక్ష్మీ మోహన్
*Bombay, India*

(originally published by 'Andhra Bhoomi', 1987)

# అమెరికాలో నాకు సర్జరీలు! అనుభవాలు!

శ్రీనివాస్, రాక్‌లండ్

నేను గత ప్రపంచ మహాసభల తదనంతరంనుండి మన తెలుగుజ్యోతిలో నా అభిప్రాయాలను వెలిబుచ్చడం మనేశాను. కారణం కొందరి మనసులు నొప్పించడం ఎందుకని? కానీఈ మధ్య జరిగిన చాలా విషయాలు మీతో చెప్పుకోవాలనిపించింది మళ్ళీ! జనవరిలో మీ అందరిలాగే ఇండియా వెళ్ళటం, రోగాలతో తిరిగి రావడం జరిగాయి (మొదటిసారి డయేరియా, రెండోసారి హార్ట్ ఎటాక్, మూడోసారి మలేరియా, ఈ సారి UTI బ్లేడర్ ఇన్ఫెక్షన్). దానికి పర్యవసానం, మొదట Heart Surgery, పది రోజుల తరువాత Prostrate Surgery ను. వీటన్నిటినుంచీ బయట పడి, ఓ గట్టుచేరడాన్కి కొంతకాలం పట్టింది. అప్పటి నుంచి, మనసులో మాత్రం ఈ అనుభవాలను, వింతలను వ్రాయాలని కుతూహలం, అభిలాష పెరిగి, మీకు వినిపించాలని – మా ఆవిడ ఎంత వద్దంటున్నా మరీ వ్రాస్తున్నాను.

ఇందులో 'నిజా నిజాలు' కొన్ని వింతలు, మనల్ని చాలా ఆశ్చర్య పరచి, చాలా ప్రశ్నలకు దారితీస్తాయి. నేను Urinary problem తో Urologist నుsuggest చెయ్యమని మా Internistను కోరితే, అతను నా 'హార్టు' క్షుణ్ణంగా పరీక్షించి (అతని speciality, 800 dollars) గాస్ట్రో ఎన్టరాలజిస్ట్ దగ్గరకు వెళ్ళమన్నాడు. అతను నేను నిన్న మొన్ననే ఇండియా నుంచి తిరిగి వచ్చానని – వెంటనే Hepatitis testలు చేసి, Colon Cancer specialist కనుక టెస్ట్‌లు చేసి (500 డా.), Urologist ను చూడమని (అదీ Internist ద్వారా) చెప్పాడు. మా ఇంటర్నిస్టు ముందు MRI Testలు కావాలి. అదీ కాక యురాలజిస్టులు చాలా బిజీ! ఎమర్జన్సీలు వారం తరువాత, సెమీలు–నెల, రొటీనులు ఆరునెలలు అని చెప్పాడు. అందుకని నేనే సిప్రో(Antibiotic) ఇస్తాను – నీవు టీక్ అయిపోతావని చెప్పి ( డా.250) ఇంటికి పంపాడు. కళ్యాణం వచ్చినా, కక్కువచ్చినా ఆగదని చెప్పారేగానీ, ఈ యూరిన్ కూడా ఆ కోవకు చెందిందే అని చెప్పలేదు. పోలీ కాథెటర్ పెట్టేదాకా ఆగదు. ఎలాగో కష్టపడి ఆస్పత్రిలో చేరినా అక్కడ ఆ కాథెటర్ పెట్టే టెక్నీషియన్ కానీ, యురాలజిస్ట్‌కానీ కనపడలేదు. ఇక్కడ హాస్పటల్సులో ఎవరిపనులు వారు చేసుకపోతారుకానీ మన మాట ఎవ్వరూ వినరు. నా పోరుపడలేక మా కార్డియోథొరాసిక్ డివిజన్‌వాళ్లు ఓ నర్సును పంపగా ఆవిడ ఆ పోలీ కాథెటర్ పెట్టడంతో మళ్లీ దేవలోకంలోనికి వచ్చిపడ్డట్టయింది. ఆ రాత్రి ఒక యురాలజిస్ట్, పాత గాస్ట్రో ఎంటరాలజిస్టు, మరో నలుగురు రెసిడెంట్స్ వచ్చి, నేను మాట్లాడకముందే, నీ బ్లాడర్ షాట్. జన్మంతా ఓ పోచ్‌ను మోసుకుంటూ ఇంటా బయటా నడవాలని చెప్పి, దీనికంతా కారణం ఓ రెండు రిసెప్టర్స్ బ్లాకేడని రెసిడెంట్స్‌కు ఓ పెద్ద లెక్చరిచ్చి మరీ వెళ్లాడు. యదార్థానికి ఆతన్ని చూడడం మొదటిసారి, మరి ఈ వివరాలన్నీ నా రికార్డ్‌చూసి ఎలా పసిగట్టేడో తెలీదు. మరునాడు స్పెషల్ టెస్టులు (యూరో డైనమిక్స్) చేసి, నీ బ్లాడరు బాగానేవుంది, నీ ప్రోస్టేట్ మాత్రం పీకెయ్యాలి, నేనో గంటలో ఆ పనిచెయ్యగలనని మర్రోజు అప్పాయింట్‌మెంట్ యిచ్చాడు. నిన్న బ్లాడరు, ఈవేళ ప్రోస్టేట్ పీకేస్తానని చెప్తున్న ఈ పెద్దమనిషి మాటలు ఎలా నమ్మాలో తెలీక తికమకపడుతూంటే, అది గ్రహించి మరో ఒపీనియన్ తెచ్చుకో నాకేం అభ్యంతరంలేదు అన్నాడు. ఇదంతా విని మా డివిజన్ డాక్టరు – హార్ట్ సర్జన్ – ముందు నీ హార్ట్ టెస్ట్‌చెయ్యందే ఏ ప్రోస్టేట్ సర్జరీలేదు – బ్లీడింగ్ ఆపలేక, నీ హార్ట్ తట్టుకోలేక – మేం చేయగలిగిందేమీలేదు కనుకు ముందు కార్డియాక్ కాథ్ టెస్టు చేయాలన్నారు. ఈ ప్రోసీజరు అందరికీ సులువయినా మనకుమాత్రం కాదు. (చేపలు తినని వెజిటేరియన్స్‌కి). వాళ్ళిచ్చే కాంట్రాస్టు డైకీ ఎలర్జిక్ అయిపోయి ఒక్కనిముషంలో రక్తపుపోటు తగ్గి, స్పృహతప్పిపోయడం అవుతుంది. (నాకు తెలిసిన ఒకాయనకు – నిజంగానే టేబిల్‌మీద హార్ట్ ఆగిపోవడం, రెండు మూడు సార్లు కార్డియోవర్టు (డీఫిబ్రిల్లేషన్) చేస్తేగాని తిరిగి రావడం జరిగింది.) అందుకని నేను వాళ్ళతో ఈ సారి ఎలెర్జీరాని, నాన్ అయానిక్ వాడమని, యమ్ ఆర్ ఐ టెస్ట్ ప్రయత్నం నుంచి బయటపడ్డాను. కానీ ఈ టెస్టులు (అందులో 60 దాటి, హార్టఅటాక్ వచ్చిన నాకు) సర్జరీని చూపించాయి. ఇంకో గతీ మార్గం కనపడక – గుండెనొప్పి లేకపోయినా – వెంటనే ఈ బైపాస్ చేసుకుని బయటపడ్డాను. ఇది భయపడాల్సిన సర్జరీ కాదు. అయిదురోజుల తరువాత ఇంటికి పంపేస్తారు – ఎందుకంటే ఇన్స్యూరెన్సు డబ్బులివ్వరు కనుక ( ఒక్క ఎమెర్జన్సీ, లేదా ఇండియానుండి వచ్చిన మినిష్టర్లను మినహాయించి). కానీ, ఈ సర్జరీలో ఒక్క రెండు విషయాలు మాత్రం ధృఢంగా నిల్చిపోతాయి. సర్జరీకి వెళ్ళేముందు, మనస్సు ఎంత నిశ్చింతగావున్నా యమభటుల్లా స్ట్రెచర్ను తీసుకవెళ్ళే ఆ హెల్పర్స్ చూపులూ! మీ నియర్ అండ్ డియర్ కళ్ళల్లో కనిపించే ఆవేదనా, భయంతో కూడిన ఆంధోళనా, తిరిగి స్పృహ వచ్చినతరువాత మొదట కన్పడే వాళ్ళు నిజంగా చిత్రగుప్తుడూ, యమధర్మరాజులలాగే కనపడుతారు, అనస్తీషియాలజిష్టులు. సర్జరీ సక్సెస్ అన్నమాట అని చిరునవ్వు – ఆ వెంటనే ఆప్తులను చూడగానే ఎక్కడా లేని ఆనందం, ఏదో మాట్లాడాలనే ఆవేశం ఒక్కసారి ముంచుకవస్తాయి. హార్టుసర్జరీనుంచి బయటపడ్డానికి ఒక్కరోజు (నిజానికి ఒక్కరాత్రి) చాలు. రెండోరోజునుండి వింతేమిటంటే గ్రిల్డ్‌చీజ్ సాండ్విచ్, హోల్‌మిల్క్ – అంతా ఫాటీ ఫుడ్స్ పెట్టేస్తారు. గట్టిగా నడిపించేస్తారు. వూపిరిపట్టనంత లంగ్స్‌నిండా గాలి నింపేసి, పిండేస్తారు. ఇవన్నీ మనం వూహించం. అయిదోరోజు ఇంటికి పంపించేస్తారు – ఒక్క కాంప్లికేషన్సు, ఇన్ఫెక్షన్స్ వున్నవాళ్లను మినహాయించి.

నా విషయంలో ఈ బైపాస్, ప్రోస్టేట్ సర్జరీకి నాందిగా జరగడం వల్ల – కొద్దిగా దీన్ని గురించి వ్రాయనీయండి. ప్రెసిడెంట్ రేగన్ ఒక్కపూటలో ఈ సర్జరీ చేయించుకుని బయటపడ్డాడని, రేడియోలో, టీవీలో– దుకాణాలలో– మా హాస్పిటల్లో క్షణంలో లేజర్ లేదా రేడియో పెల్లెట్ ఇన్సర్షన్ థెరపీతో క్యూర్ చేసేస్తాం అన్న ప్రకటనలు చాలానే చూస్తున్నాం. ఇవన్నీ నిజానికి – నిజంగా చాలా దూరం! ఈ రోగం వచ్చిన తరువాత బాధపడకతప్పదు. పర్మనెంట్ క్యూర్ యిప్పటికి లేదు. కాన్సరస్ అవుతే మొత్తం పీకేస్తారు (రాడికల్ ప్రోస్టెక్టమీ). లేదంటే ప్రోస్టేట్‌ని స్క్రేప్ (టర్ప్) చేస్తారు – మనం కొబ్బరికోరినట్లు, అడ్డుపడిన భాగం తీసెయ్యడానికి. ఈ రెండు సర్జరీలవల్ల ఇంపొటెన్సీ తప్పదు. డాక్టర్లు ముఖ్యంగా టర్ప్ అవుతే అడిగితేగానీ చెప్పరు. మళ్ళీ పూర్వపుమనిషిలా అవడం కష్టం. ఈ సర్జరీ కష్టం. సర్జరీ అయిన 24 గంటలు కంటిన్యుయష్‌గా ఆ భాగాన్ని సలైన్ వగైరా డ్రిప్‌తో ఇర్రిగేట్ చెయ్యాలి. లేదంటే బ్లడ్ క్లాట్ అయిపోతుంది. ఏ నర్స్ ఈ పని శ్రద్ధగా చెయ్యలేదు. ఎందుకంటే అరగంటకోసారి ఆ డ్రిప్‌లైన్ మార్చాలి. అంటే ఓ స్పెషలిస్ట్ నర్స్ అయివుండాలి. ఆ సంగతి ముందే ఏ డాక్టరూ, నర్సూ చెప్పరు. అంతా సులువు. డోంట్ వర్రీ అంటారు. ఆ లైన్ 80అయి బాధపడుతూంటే అప్పుడు చెప్తారు ల200 ఓ స్పెషలిస్ట్ నర్సు వస్తుందని. నాలా బ్లడ్‌క్లాట్ అయినవాళ్ళకు నాలుగురోజులు పడుతుంది. ఈ అవస్థలన్నీ డాక్టరుకు చెప్పుకున్నా ఫలితం తక్కువ. సైకియాట్రిస్ట్‌ను చూడమంటాడు. ఈ యూరిన్ బాధ మునుపటికన్నా మెరుగైనా యావజ్జీవం భరించాల్సిందే. కొద్దో, గొప్పో యోగా, లేదా వ్యాయామం, దేవతార్చనలాంటిది చేస్తూంటే కొంచెం మెరుగనిపించవచ్చు. ముఖ్యంగా మనశ్శాంతి అవసరం. కానీ వచ్చే ఫ్రెండ్స్, చుట్టాలూ అందరూ మీ ఆరోగ్యం ఎలాగుందని పదేపదే పరామర్శించి, మళ్ళీ అన్నీ జ్ఞాపకం చేసి, నిజంగా డిప్రెస్ చేసేస్తారు. మన

క్కావల్సింది ప్రోత్సాహం, కొత్త జీవితపథకంగాని, పాతరోజుల పరామర్శలు కాదు.

ఇంతవరకూ నా అనుభవాలు కొద్దిగా వ్రాశాను. ఇవన్నీ తెలుసుకుని ముందు జెనరేషన్ వాళ్ళు ప్రివెంటేటివ్ మేషర్స్ తీసుకుంటారనే ఆశతో మాత్రమే. ఇప్పుడు మూడు సలహాలు:

మొదటిది ఈ రోగాలు మాకు రావనే భ్రమ. మేమంతా ఓ స్పెషల్ క్యాటగరీ – పక్కా వెజిటేరియన్స్‌ము – పైగా మా ఇంటా వంటా లేవు అని భ్రమపడడం మానేసి, 50 ఏండ్లు పైబడ్డవారందరూ కొన్ని నియమాలు ఆచరించడం, మాలాంటివారి అనుభవాలు విని తగుజాగ్రత్తలు తీసుకోవడం ఎంతయినా అవసరం.

మొదటిభ్రమ– పూర్వంలా ఇండియా వెళ్ళి వూపిరిసలపనంతగా కనిపించిన చుట్టాలందర్నీ దర్శించడం, శ్రమపడ్డం, ఎక్కే ప్లేనూ, దిగేగడపా – ఉక్కిరిబిక్కిర అవడం మానుకోవాలి. ఆ సానిటరీ కండిషన్సునుండి మన శరీరం తట్టుకునేరోజులు పోయాయి. రెండోభ్రమ – ప్రివెంటేటివ్ మెషర్స్ తీసుకోవడం – ఇవి చాలా ముఖ్యం. డాక్టర్లు చెప్పరు. మనమే చూసుకోవాలి. కాన్సర్స్, సడెన్ హృద్రోగాలకు క్యూర్ లేదు. కానీ కొన్ని లక్షణాలు ఒక ఏడాది, రెండేళ్ళనుండి కనపడుతాయి. ఉదయం బరువులెత్తితే, ఓ ఫర్లాంగు నడుస్తే, మేడమెట్లు ఎక్కితే, రాత్రి ఆయాసం వస్తే, హార్ట్ కండిషన్ బాగులేదన్న సూచన. డాక్టరును సంప్రదించి ఓ నైట్రో టాబ్లెట్ దగ్గర పెట్టుకుని ఆయాసం వచ్చినప్పుడు వేసుకుని డాక్టర్లను సంప్రదించవచ్చు. ఈ దేశంలో 55 దాటిన వాళ్లు హార్టుస్పెషలిస్టను చూసి కార్డియాక్ కాథ్ చేయించుకుంటే 90రెకమెండ్ చేస్తారు – ప్రివెన్షన్‌గా.

రెండోది – ఎప్పుడైనా, ఏ మాత్రం వెంటవెంటనే మూత్రవిసర్జన జరిగినా, వెంటనే యూరాలజిస్టను చూడడం మంచిది. ఇక్కడి డాక్టర్లు ప్రివెంటేటివ్ మెషర్స్ అనిచెప్తారే గానీ, పీకలదాకా వస్తేనేగాని చూడరు. కనుక మీరే ఆపని చెయ్యాలి. మూడో భ్రమ – సర్జరీ అందులో హార్ట్‌సర్జరీ అనగానే అమెరికా వెళ్లి 50 వేల డాలర్లు ఖర్చుపెట్టి గొప్పగా ఆపరేషన్లు చేయించుకుని వస్తారు. నిజానికి ఈ సర్జరీలు ఇండియాలోనూ బాగానే చేస్తున్నారు. – ఇక్కడికి కంపేర్ చేస్తే చవకకూడా. అక్కడ పర్సనల్ అటెన్షన్ ఇక్కడకన్నా హెచ్చు. నేను హార్ట్‌అటాక్ తో అక్కడా, హార్ట్ సర్జరీ ఇక్కడా – అనుభవంమీద చెబుతున్నాను. ఒక్క ఇన్ఫెక్షన్ లేదా కాంప్లికేషన్స్ లేకపోతే ఇండియానే మేలు! ముఖ్యంగా మనల్ని ఆదుకోవడానికి చుట్టపక్కాలు, మనతో అహోరాత్రాలూ గడపడానికి పిల్లలంతా ఉంటారు. ఈ దేశంలో అవుతే స్నేహితులు ఓ సారి వచ్చిచూచి పూలు పంపడం, సానుభూతి చూపించడంతప్ప చెయ్యగల్గిందేమీలేదు. పిల్లలు మాత్రం రాత్రి ఓ గంట కనిపించి హై చెప్పి వెళ్ళిపోతారు. కనుక రిటైర్ అయిపోయి ఇండియావెళ్ళి సెటిల్ అవుదామనుకుంటున్న ఇమ్మైంగ్రెట్స్ ఈ వాస్తవాలు తెలుసుకోవడం మంచిది.

ఇందులో నా స్వానుభవాలు, వాటిమీద తీసుకోవాల్సిన తగు చర్యలు వ్రాశానే తప్ప, డాక్టర్ల తప్పులెంచి, వారిని నిందించాలని కాదు. ఫస్టు జెనరేషన్ ఇమ్మైంగ్రెంట్స్ ఆలోచించవలసిన విషయాలను గురించి వ్రాశానే తప్ప, మరో ఉద్దేశ్యంతో మాత్రం కాదు. నమస్తే.........*.

(ఈ వ్యాసంలోని విషయాలు, అభిప్రాయాలు రచయితవి మాత్రమే. కేవలం సూచనప్రాయంగా ప్రచురంచాం. మీ ఆరోగ్యవిషయాలు, మీ మీ డాక్టరు (ర్లు) ను సంప్రదించి తగుచర్యలు తీసుకోండి....కి.ర.)


Full Color • High Quality • Budget Based

Arangetram

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





ACCU-PRINTS, Inc.

(609) 627-2228



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS


Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.



Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum



**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# మెఱపులు: శాపము

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

నేను ఇంగ్లండులో సుమారు నలుబది ఏండ్లక్రితం ఒక క్రిస్టియన్ హోస్ట లులో కొన్ని నెలలు ఉన్నాను. అక్కడి మిత్రులు చాలామంది క్రిస్టియనులే కాని, అందఱు కాదు. ఒక క్రిస్టియన్ మిత్రుడు ఒకనాడు నన్ను అడిగాడు, 'దేవుడనగా ప్రేమ. మీ మతవిశ్వాసాలలో దేవుడి కోపంవచ్చి దుఃఖం దుస్థితి శపించటం ఉంటుంది. నాకిది అర్థం కావటం లేదు. నీకు తెలుసా?' అని.

'నాకూ తెలియదు' అని ఆరోజు సమాధానం చెప్పాను. అతని ఊహను తిరిగి తిరిగి మననం చేసుకుంటూ ఉన్న నాకు, కరుణకు ప్రేమకు మారుపదమయిన భగవంతునికి కోపం రావటం ఏమిటి, ఆయన శపించటం ఏమిటి అన్నప్రశ్నలు ఊహకు అందని స్థాయిలో నిల్చి ఉన్నాయి. ఎన్నాళ్ళగానో. మన పురాణ కథలను బట్టి చూసినా ' కౄరాత్ముడజ్ఞామిళుడు నారాయణ' అనగానే భగవంతుడు దయార్ద్రహృదయుడైనాడని గదా. కాని ఎన్నో కథలలో ఆయనకు కోపం కలిగినట్లు మనం నేర్చుకున్నాము.

శివుడు మన్మథునిపై కోపంతో వానిని భస్మంచేస్తాడు. నిజానికి మన్మథుడు చేసిన నేరం క్రిందకు దిగివచ్చిన శివునికి, ఆయనకోసం నిష్ఠలో ఉన్న పార్వతికి, మధ్య ప్రేమ సమకూర్చటం. వారిద్దఱు కైలాసంనుండి దిగివస్తున్నప్పుడే తిరిగి భూమిపైన దంపతులు అవుదామన్న నిశ్చయం వారిలో ఉన్నది గదా!

మఱొక ఉదాహరణ, అందఱకు తెలిసిన సత్యనారాయణ వ్రతకథ నుండి. వర్తకుడు వ్రతం మ్రొక్కుకుంటాడు, కాని కూతురు కళావతి పుట్టినప్పుడు వ్రతం చేయక, ఆమె పెండ్లి సమయంలో చేస్తానని వాయిదావేస్తాడు. అప్పుడు చేయడు. ఇంతవఱకు ఓపిక పట్టిన సత్యనారాయణ దేవుడికి కోపంవచ్చింది. అతనికి, అల్లునికి కారాగారం సంభవిస్తుంది, వారి పడవలో వర్తకవస్తువులు బదులు ఆకులు, అలములు తేలుతాయి. అటు ఇంటి దగ్గఱ వర్తకునిభార్యకు కూతురుకు దారిద్ర్యం తటస్థిస్తుంది. ఇలా 'పంచమాధ్యాయం' దాకా జరిగి జరిగి వాడు భగవంతుడిని వాగ్దానలతో మోసగించటం ఆపిన తరువాత వారికి తిరిగి అన్ని ఐశ్వర్య సుఖాలు కలుగుతాయి.

భగవంతుడు కోపగించి శపించుతాడు అన్న కల్పనను ఈ క్రింది విధంగా సమర్థించవచ్చుననుకుంటాను.

ఒకటి: అపరాధానికి శిక్ష తప్పదు అన్న మానవ ప్రవర్తన సూత్రం 'శాపం' అన్న విధానంలో మానవాతీతమైనస్థాయిలో నిరూపిస్తుంది. ఒక్క యమధర్మరాజే కాదు, ప్రాణాలుపోయిన పిమ్మట శిక్షవిధించేది. అంతకన్నా ఒక ఎత్తు పైగా 'భగవంతుడే శపిస్తాడు' అన్ననుడి సర్వవిదితం చేశారు పూర్వీకులు.

రెండు: ఒక సంఘటన జరిగినప్పుడు, దానికి గల హేతువును సరిగా నిర్ణయించ లేనప్పుడు, అది ఒక శాపకారణంగా జరిగింది అని సమర్థన చేయటం కూడ ఒక విశేషమే. దశరథుడు కుమారులు దగ్గఱలేనివేళ చనిపోవటం, వెనుక ఒక ఋషీశ్వరుడు ఆయనకు ఇచ్చిన శాపకారణంగా అని మనం చదివాము. అలాగే పాండుమహారాజు మృత్యువు కూడ శాపకారణంగానే, ఎన్నో ఏళ్ళు నిగ్రహం చూపిన పాండు ఒక నిముషంలో కామపుపోటుకు ఓర్చుకోలేక 'శాపకారణంగాట' హఠాత్తుగా చనిపోతాడు.

మూడు: మన ప్రవర్తనకు అనుసరణీయంగానే భగవంతుని స్థితి ప్రమాణాలను కూడ మనం నిర్ధరిస్తాము. ఉదాహరణకు, ఆయనకు పవళింపు సేవ చేస్తాం, ఆయనకు 'సుప్రభాతం' చదివి మేలుకొల్పుతాము. నేను 'సన్నుతి' లో వ్రాసిన ఒక పద్యంగుర్తు చేస్తాను.

'అది కల కాని,సత్కవి మహర్షుల కల్పన కాని, మంగళ
ప్రదము నిన్ను తమ్మువలె భావనతేయు ప్రజోహ కాని, యా
పదియును నాల్గులోకముల భావిభావమ్ములు దిద్దు నీ యెడన్
నిదురయు జాగృతి స్థితియు నెట్లగు భిన్నదశన్ మహాప్రభూ!'

మనతో సామ్యం కలిగించాము, రూపము,గుణము లేని భగవంతుడిని. ఆ వరుసలో, ఆయనకు కోపం వస్తుంది, శపిస్తాడు...

నాలుగు: మన విశ్వాసం, గీతలో చెప్పబడ్డట్లు, భగవంతుడు 'సంభవామి యుగే యుగే' శిష్టులను రక్షించటానికి, దుష్టులను శిక్షించటానికి. ఇలా మధ్య మధ్య అవతారందాల్చి తన ధర్మకార్యం నిర్వహించే భగవంతుడు ప్రతినిత్యం వరాలు, శాపాలు ఇస్తూనే ఉంటాడు, శిష్టులకు దుష్టులకు. ఇలాంటి క్రియలు ఆయన అనంత కార్యక్రమంలో అతికే చిన్నచిన్న విషయాలు.

ఇది ముగించే ముందు ఒక విశిష్టమైన అంశం పేర్కొంటాను. శాపం ఇచ్చేది ఒక్క భగవంతుడేకాదు. ఆ శక్తి ఆయన ఒక్కడికేకాదు ఉన్నది. ఋషులకు ఉన్నది, భక్తులకు ఉన్నది, పతివ్రతలకు ఉన్నది. భృగుమహర్షి శపించాడు గాదా బ్రహ్మను, భువిలో ఆయన పేర ఒక్క దేవాలయం కూడ ఉండనట్లు. పరశురాముడు శపించ లేదా కర్ణుడిని. గాంధారి అవతారపురుషుడైన శ్రీ కృష్ణుడినే శపించిందే చివఱకు. కొద్దిసంవత్సరాలలో అతడు అంతం అందేట్లు 'బోయవాడి బాణంతో' యాదవులందఱూ పరస్పరకలహాలతో అంతరించేట్లు! శ్రీకృష్ణుడికి అది భయం కల్గించే శాపంకాదు. ఎందుకంటే ఆయన వచ్చినపని అయిపోయింది. 'యుగే యుగే' ఆయనకు గల కార్యక్రమంలో ఆ శాపం ఒక నిమిత్తమాత్రం, అంతే.

ఇలా శాపాధికారం ఎందఱో వ్యక్తులకు ఉన్నట్లు మన పూర్వ గాథాల హరి తెలియ చేస్తుంది. దీని అంతరార్థం – నాకు తోచినంత వఱకు – ఇది: ఈ శక్తి గల వారు సామాన్యులు కారు. ఏ ఉత్తమత్వం భగవంతునిలో మనం ఆరోపించుతున్నామో, అందులో ఎంతోభాగం వారుకూడ సంపాదించుకున్నారు. సంపూర్ణంగా కాదు, అందుకే వారు భగవంతునికన్న భిన్నంగా ఉన్నారు. ఉదాహరణకు భృగు మహర్షికి అన్ని గొప్పతనాలు ఉన్నాయి కాని అహంకారం వదలలేదు. గాంధారి స్తవనీయురాలైన పతివ్రత, అయితే కొడుకుల దురాశకు మాతృప్రేమలో ఒడి పట్టింది. మొత్తంమీద నీతి ఏమంటే, దివ్యత్వం ఆర్జించిన వారికి శాపశక్తికూడ చేకూరుతుంది అని. అది ఒక్క భగవంతుని సొమ్మేకాదు.

నిజానికి భగవంతుడే ఇతరుల శాపక్రోధానికి గురి అయినాడు అప్పుడప్పుడు.

ఇంతకు ఎవరికీ ఇదమిత్థమని తెలియని ప్రశ్న ఒకటి రేకెత్తుతుంది. శాపం గాని,వరం గాని యిస్తూ రూపం ధరించిన భగవంతుడు కైలాసంలో గాని, వైకుంఠంలో గాని కూర్చునిఉన్నాడా? అని. తర్కబలంతోను, విశ్వాసపుష్టితోను మాత్రమే దీనికి సమాధానం ఎవరికి వారు ఏర్పరచుకోవాలి. సమాధానం ఏదైనా, ప్రధానాంశం ఒకటే. పరమౌన్నత్యమే భగవంతుడు. అది వివిధ శాఖలలో వివిధంగా మనం భావించుకుంటాం. అది దరిచేరటం మన విధి – మతదృష్టి ఉన్నవారికీ, అది లేనివారికీ కూడ, 'శాపం' అన్నది ఆ ఔన్నత్య మార్గం తప్పినప్పుడు కలిగే మనో కల్మషానికి మఱొక పేరు. నిజానికి ఇది అనుభవించటం పురాణాలలోని శాపం అనుభవించటమంత – లేక అంతకన్న ఎక్కువగా కష్టదాయకం.

ముగింపులో నన్ను వేధిస్తున్న ఒక పురాణగాథను మీముందు పెడతాను. అహల్యను మోహించిన ఇంద్రుడికి గౌతముడు శాపం ఇస్తాడు సరే. ఆమెను 'రాయికమ్మని' శపిస్తాడు. పాపం, ఆమె ఆ శాపానికి ఎందుకు నోచుకొన్నది? ఇంద్రుడుని పుల్కరింప చేసిన అందం ఉన్నదనా? లేక వెనుకటి గాథ నేదైనా పురస్కరించుకొనియా? కారణం ఈ రెండవదైతే, ఇక మనం వాదించే అవకాశం లేదు.

# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**

**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

# తెలుగు కళాసమితి
(న్యూజెర్సీ)

## రాజాలక్ష్మి ఫౌండేషన్

సంయుక్త ఆధ్వర్యంలో

# రూ. 25,000/-ల నగదు బహుమతుల మొత్తంతో కథలు, కార్టూన్లపోటీ

ఆనవాయితీగా పై మూడు సంస్థల ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా కథలూ, కార్టూన్లపోటీ నిర్వహిస్తున్నాము. ఈసారి బహుమతుల మొత్తాన్ని పెంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన కథలకు వరుసగా రూ.5,000, రూ.3000, రూ.1500 ల నగదు బహుమతులను అందజేయాలని నిర్ణయించాం. అలాగే, ఉత్తమమైనవిగా ఎంపికైన 12 కథలకు ఒక్కో కథకు రూ. 1,000ల చొప్పున బహుమతి అందజేస్తాము.

కాగా, ఉత్తమ కార్టూన్లుగా ఎంపికైన 20 కార్టూన్లకు ఒక్కో కార్టూన్‌కు రూ. 125 ల బహుమతి వుంటుంది. వీలైతే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందుకున్న రచయితలతో సమావేశం ఏర్పాటుచేసి బహుమతి సమర్పణ చేయాలన్నది మా సంకల్పం.

### నిబంధనలు

ఆఖరిగడువు మార్చి 15

నాలుగు ఆరతావులకు మించకుండా వుండాలి.

* కథలతోపాటు స్టాంపులంటించిన కవర్లు పంప నవసరంలేదు. బహుమతులకూ, సాధారణ ప్రచురణలకూ ఎంపికకాని కథలను తిప్పి పంపలేము.

* బహుమతి పొందిన కథలూ, సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలూ మొదట 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రికలో ప్రచురితమై, తర్వాత తెలుగు కళాసమితి వారి 'తెలుగుజ్యోతి'లో ప్రచురణ అవుతాయి.

* బహుమతుల నిర్ణయంపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ అవకాశం వుండదు.

* కథలనూ, కార్టూన్లనూ....'తెలుగు కళాసమితి' (న్యూజెర్సీ)వారి కథల పోటీ, 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక, పోస్టుబాక్స్ నెం.712, విజయవాడ -520 010 చిరునామాకు పంపించాలి.


**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.


గత పన్నెండు సంవత్సరాలుగా పెపోటీలను మనం నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరమూ బహుమతుల మొత్తం పెరుగుతోంది. ఈ సారి 25,000 రూపాయలు అనగా సుమారు 800 డాలర్లు. మనందరం పూనుకుంటే సాధించగలం. మీ మీ విరాళాలను అందజేయండి. మన సంస్కృతిని కాపాడండి.

## సమైక్యతా వేదం

రండి! లెండి! రండి! రమ్మని పిలవండి!
సమైక్యతావేదానికి స్వరకల్పనచెయ్యండి.
।రండి।

షడ్జమం సవరించి పంచమం పలికించి
సరిగాపదమని జాతిని నడిపించండి
విశ్వశాంతి వీణలపై సుస్వరాలు మేళవించి
మానవతా రాగసుధలు చిలికించండి.
।రండి।

మతసహనం మన ఋక్కు ఏకత్వం జన్మహక్కు
మనమంతా ఎప్పటికీ ఒకటేనని వేదవాక్కు
సహకారం శ్రుతిచేసి సమభావం లయవేసి
సామ్యవాద రసానంద గీతాలను పాడండి.
।రండి।

అనైక్యతాశక్తులపై సమరం ప్రకటించి
సమైక్యతా పాంచజన్య శంఖం పూరించి
కులమత ప్రాంతీయవాదరహితమైన లోకంలో
సమానతా మమతామయ స్వర్గం సృష్టించండి.
।రండి।

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

## నేను

కవితల్లగమాన, కాగితములేదని
కైత చెప్పదు మనోభావవీధి.

ధ్యానంబు నేమాన, చిత్తరువులేదని
ధ్యానమొనరింతు ఏకాంత చిత్తమందు.

పూజచేయుటమాన, పుష్పంబులేదని
వాక్పూజ చేసెద విమలమతినై

గళముండియును కూడ గానంబుజేయ,నే
జతులు తెలియ మనోగతులెగాని

భాషరాదని నే మాటలాడుటమాన,
మౌనమే భాషగా వ్యక్తపరతు,
భాగ్యముండియుకూడ నిర్భాగ్యురాలనే
భవబంధముల బారికోర్వజాల,
నేను నాదను తలపు అంతమొందిననాడె
తెలియునాకు అపుడె, 'నేను' ఎవరో.

—రాధికా శాస్త్రి
*Randolph, NJ*

"అవునూ ఆ ఇంట్లో పెళ్ళికాని అందమైన అమ్మాయి వుందని మీరెలా ఊహించారు?"

"ఆ ఏమీ లేదు. అటు వైపు వెళ్తున్న ప్రతి కాలేజీ కుర్రాడి సైకిల్ 'చైన్' ఆ ఇంటి ముందే పడుతుంటేనూ..."

"ఏమయ్యా! సాంబారులో ఈ బీడీ ఏంటీ?" అంటూ సర్వర్ మీద విరుచుకు పడ్డాడు పరమేశం.

"ఇందాక నుండి దీన్ని వెతకలేక చస్తున్నాను" అంటూ ఆ బీడీ తీసి చెవిలో పెట్టుకొని చక్కాపోయాడు సర్వర్.

# నమ్మశక్యం కాని నిజాలు

### వేమూరి వేంకటేశ్వరరావు

వింతలన్నిటిలోకీ మన శరీరమే పెద్ద వింత.

• మన శరీరంలో దరిదాపుగా పది ట్రిలియన్లు, అంటే పది లక్షల కోట్లు, పైబడి జీవకణాలు ఉన్నాయి.

• మన తెలివికీ, మన మెదడులో ఉన్న జీవకణాలకీ మధ్య చిన్న బాదరాయణ సంబంధం ఉంది. ఒక చిన్న కీటకం మెదడులో 25 కణాలు, చీమ బుర్రలో 250, తేనెటీగ మస్తిష్కంలో 1000 జీవకణాలుంటే, మన మెదడులో దరిదాపుగా 10 బిలియన్లు, అంటే, 10, 000, 000, 000 జీవకణాలున్నాయి.

• మెదడులో ఉన్న కణాల సంఖ్య పెరిగిన కొద్దీ, ఆ జీవికి తెలివితేటలు ఎక్కువ ఉండే ఆస్కారం ఉంది. కానీ, మన మెదడులో ఉన్న కణాలు రోజుకి 50,000 చొప్పున చచ్చి పోతాయి. అంటే 70 ఏళ్ల జీవితంలో 1.3 బిలియను కణాలు తగ్గి పోతాయి. కనుక వయస్సు పెరుగుతూన్న కొద్దీ తెలివి తేటలు తగ్గాలి. అయినా పెద్ద వాళ్లని తెలివయిన వాళ్లలా పరిగణిస్తాం. ఎందుకో తెలుసా? పుట్టినప్పటితో పోల్చి చూస్తే మెదడు సైజు పదో వంతు తగ్గినా, 70 ఏళ్ల అనుభవం ఎక్కడికి పోతుంది? అందుకని పెద్దవాళ్లని గౌరవిస్తాం. తెలివయిన వాళ్లని కాదు, అనుభవజ్ఞులని. పెద్దవాణ్ణి చెబుతున్నాను, వినండి.

• మన జ్ఞానేంద్రియాలు అందించే వార్తలలో మన మెదడు ఒక శాతం మాత్రమే జీర్ణించుకుంటుంది. మిగిలినవి గోడ మీద పోసిన నీళ్లలా జారి పోతాయి.

• మన తల మీద దరిదాపుగా 120, 000 వెంట్రుకలు ఉంటాయి. పెద్ద సంఖ్యలని చెప్ప వలసి వచ్చి నప్పుడు, "నా నెత్తిమీద వెంట్రుకలు ఎన్ని ఉన్నాయో, అన్ని" అని అంటాం. కాని నిజానికి మన నెత్తి మీద ఎన్నో వెంట్రుకలు లేనే లేవు.

• మన శరీరం మీద ఉన్న చర్మాన్నంతటినీ ఒలిచేసి తూకం వెయ్యగలిగితే, మూడు కిలోలు తూగుతుందిట. ఇందులో ఏడాదికి ఒక కిలో చొప్పున రాలిపోతూ ఉంటే, మళ్లా కొత్త చర్మం పుట్టుకొస్తూ ఉంటుంది.

• మన పొట్ట పొడవు నిజంగా జానెడే. అంటే 10 అంగుళాలు. ఈ పదంగుళాల పొడు పొట్టని నింపుకుందుకి పడరాని పాట్లు పడుతున్నాం.

• మన పొట్టలో జీర్ణక్రియకి ఉపయోగ పడే జఠర రసాలలో ఉదహరింకామ్లం ఒకటి. దీనిని గొట్టంతో బయటకి జాగ్రత్తగా తోడి కర్ర మీద వేస్తే, ఆ కర్ర కాలిపోతుంది. జఠరాగ్ని అన్న పేరు ఇందుకేనేమో.

• మన అదృష్టం బాగుండి మన చెవులకి అన్ని శబ్దాలూ వినిపించవు. లేక పోతే గాలిలో తేలియాడే బణువులు ఒకదానికొకటి కొట్టుకున్నప్పుడల్లా, ఆ చప్పుడు వినిపించి ఉంటే మనకి పిచ్చెక్కి పోయేది.

• నొప్పి మూడు రకాలు. పగిలి పోతూన్నట్లు, సూదులతో పొడిచినట్లు, మండుతూన్నట్లు ఉండడం.

• శరీరంలోని కండరాలన్నిటిలోకి గుండె చాల దిట్ట మయినది. విశ్రాంతి లేకుండా నూరేండ్లు నిండా పని చేస్తుంది. మనకి డెబ్భయి ఏండ్లు నిండే సరికి మన గుండె 5 బిలియను సార్లు కొట్టు కుంటుంది.

• మన రక్తంలోని ఎర్రకణాలు నాలుగు నెలలపాటు బతుకుతాయి. ఈ నాలుగు నెలలో అవి 1500 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తాయి.

• మనం ఒక జీవితకాలంలో 40 టన్నుల ఆహారం తింటాం. 500, 000 ఘనపు మీటర్ల గాలి పీలుస్తాం. నోటిలో 10,000 గేలన్ల లాలాజలం ఊరుతుంది.

Answers:

1. Panama Canal. About 12,000 ships per year.
2. During Theodore Roosevelt's time.
3. 10 year, 1904 - 1914.
4. August 15, 1914.
5. Panama Canal treaty gives US full control over 10 mile wide and 15 mile area of the canal.
6. It exires at noon on December 31, 1999
7. Lock System.
8. Gateway to the world.
9. Mules.
10. Colombians
11. The French
12. 16000 workers died and ran out of money.
13. Sydney Willions.
14. He invented the crane.
15. It depends on the weight of the ship. Highest was $106,782.33 paid by Queen Elizabeth II in 1988 and the lowes is 36¢ by a swimmer in 1928.
16. It is 50 miles long and takes 8 hrs. to go through.
17. Suez canal
18. Gatun lake, 164 sq.miles.
19. Yellow fever.
20. The people who lived and worked in the Canal Zone.

## దివాకర్ల పాండిత్యం

సీ. ఒకనాడు యుద్యానవమందు
"ఆంధ్రవాఙ్మయు"డుగా అవధరించె!
ఒకనాడు పట్టాకు ఉజ్వలరూపుడై
"ప్రాజ్ఞన్నయుండు"గా పరిఢవిల్లె!
ఒకనాడు కవికి నవ్యోత్సాహమందివ్వ
"సాహిత్యసోపాన" సరళిజూపె!
ఒకనాడు విద్యార్థి లోకాన విహరించి
"వ్యాసావళి" నొసంగి వాసిగాంచె!

తే.గీ. సాహితీనందనోద్యాన సదనమందు
మరచిపోలేని కావ్యాల మధురిమలను
ధారవోసిన ఘనశీవి! ధన్యజీవి!
యతడు వెలుగునింపిన వేంకటావధాని

— శేషం సుప్రసన్నాచార్య
*Husnabad, AP*

---

సినిమా షూటింగ్ జరుగుతోంది. ఎక్స్ట్రావేషాలు వేసే అప్పారావ్‌ని,
"మీరు ఇప్పుడు చిన్న చిన్న వేషాలు వేస్తున్నారుకదా - అదృష్టం కలిసొచ్చి, ఒక పెద్ద సూపర్ స్టార్ అయితే మీరేం చేస్తారప్పుడు ?" అని ప్రశ్నించాడు ఒక సినీ జర్నలిస్ట్.
'ఆ - ఏముంది, వెరీ సింపుల్. ఎక్స్ట్రావేషాలు మానేసి, హీరో వేషాలు వేస్తాను.'


# Dr. Nirmala Akkapeddi
## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________
________________________

ADDRESS: ________________________
No. Street

________________________
City State/Zip Code

PHONE: ________________________
Home Office

OCCUPATION: ________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**


Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**************************************************

Change in Address:
Name:________________________
Address:________________________

City/State/Zip Code________________________
________________________



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents